**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** మహా శివరాత్రి పవిత్ర పర్వదినం సం దర్భంగా రాష్ట్రప్రజలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శివభక్తులకు మహా శివరాత్రి అత్యంత పవిత్రమైన,ముఖ్యమైన ఆధ్యాత్మిక పండుగగా ఈ వేడుకను ఎంతో ఉత్సహంగా,భక్తితో జరుపుకుంటారన్నారు. శివరాత్రి రోజు శివుడిని పూజించడం అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారన్నారు.ఈ శుభసందర్భంలో మనందరిలో ప్రేమ,ఆప్యాయ, సౌభ్రాతృత్వం యొక్క ఉదాత్తమైన ఆలోచనలను ప్రేరేపిస్తుందని హరిచందన్ తెలిపారు.

### సిఎం జగన్ శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు శివరాత్రి పర్వదినం సందర్భంగా సిఎం జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికి ప్రీతి పాత్రుడైన బోళాశంకరునికి శివరాత్రి సందర్భంగా భక్తి శ్రద్దలతో పూజలు చేసే వారందరికి శుభంజరగాలని ఆకాంక్షించారు.ఈ పర్వదినం అందరికి ఆధ్మాతిక,అలౌకికానందాన్ని పంచి ఇవ్వాలన్నారు.



బహుళ ప్రయోజనాల సంచారవాహనాన్ని ప్రారంభిస్తున్న ఎపి గవర్నర్ బిశ్వభూషణ్

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోనే దిశలో రెడ్ క్రాస్ సొసైటీ బలోపేతం: గవర్నర్

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోనే దిశలో రెడ్‌క్రాస్ సొసైటీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం మరింతగా ఉందని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.వైద్య ఆరోగ్య సేవలకు రెడ్ క్రాస్ సొసైటీ చిరునామా కావాల్సి ఉందన్నారు.ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ శాఖ ఆధ్వర్యంలో కెనడియన్ రెడ్‌క్రాస్ సహకారంతో బహుళ ప్రయోజనాలకు ఉపయోగపడేలా రూపొందించిన ప్రత్యేకవాహనాన్ని విజయవాడ రాజ్‌భవన్ వేదికగా గవర్నర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతృత్వాన్ని సద్వినియోగం అవుతుందన్న నమ్మకం కలిగించగలిగితే సమాజంలో వ్యధ్యానులకు కొదవలేదన్నారు. రెడ్‌క్రాస్ ఆ దిశలో అనుసంధానకర్తగా వ్యవహరించాలన్నారు. జిల్లా కలెక్టరు ఢిల్లీరావు మాట్లాడుతూ నిత్య ఈవాహనం ద్వారా 10 యూనిట్లు రక్తాన్ని సమీకరించడం జరుగుతుందన్నారు. రక్తదానం, వ్యాక్సినేషన్,అత్యవసర వైద్యసేవలు సందర్భంలో ఈ వాహనం ఉపయోగపడుతుందన్నారు.గవర్నర్ ముఖ్య కార్యదర్శి అనిల్‌కుమార్‌సింఘాల్. రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాశ్, ఉప కార్యదర్శి నారాయణస్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## హంస, శుకవాహనాలపై సోమస్కందమూర్తి, దేవేరి

**శ్రీకాళహస్తి ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం స్వామి అమ్మవార్లను పురవీధులలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. రోమాంచితమయ్యే వాయిద్యాల మోతతో ఉత్సవాలు సాగాయి. ఉదయం ఆలయంలోని అలంకార మండపం నుంచి స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబుచేసి ఊరేగింపుకు పంపారు. ముందు నందీశ్వరుడు సాగుతుండగా వెనుక ఎలుకవాహనంపై వినాయకుడు, నెమలి వాహనంపై వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి రాగా, హంసవాహనంపై సోమస్కంద మూర్తి, చిలుక వాహనంపై దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, నగరివీధి, బజారువీధిల గుండా ఊరేగించారు. ఈ ఉత్సవాలతో పాటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు, ఉభయదారులు, ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌బాబు, టెంపుల్ ఇన్సెపెక్టర్స్ హరియాదవ్, సుదర్శనం దఫేదార్లు రాజ హాజరయ్యారు. ఉత్సవం పట్టణంలో సుమారు రెండు గంటల పాటు సాగింది. స్వామి అమ్మవార్లను చూడడానికి భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



## శివయ్య ఆశీస్సులు జగన్‌కు ఎల్ల వేళలా ఉండాలి!

### భోళాశంకరునికి పట్టు వస్త్రాలు అందించిన మంత్రి: పెద్దిరెడ్డి

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** పరిపాలనాదక్షుడు,భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉన్న నాయకుడు జగన్మోహన్‌రెడ్డికి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులు ఎల్ల వేళలో ఉండాలని కోరుకున్నానని రాష్ట్ర విద్యుత్, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.శుక్రవారం స్వామి అమ్మవార్లకు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాల్ని సమర్పించిన ఆయన ఎంతో ప్రశాంతంగా మాట్లాడారు. అనంతరం శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాల్ని మూడవ సంవత్సరం కూడా అందించిన భగవంతునికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలనను అందిస్తున్నారని వారికి రాష్ట్రానికి ఇంకా అభివృద్ధి చేయటానికి అవసరమైన బలాన్ని ప్రసాదించాలని వేడుకున్నట్లు వివరించారు.

## మరింత విస్తృతంగా ధార్మిక కార్యక్రమాలు

**తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి:**హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సనాతన హిందూ ధర్మవ్యాప్తికి మరింత విస్తృతంగా ధార్మికకార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇందుకు ధార్మిక కార్యక్రమాలతో వార్షిక క్యాలండర్ రూపొందించే విషయంపై ధార్మిక ప్రాజెక్టుల ఇన్‌ఛార్జిలకు సూచించారు.



మనగుడి, కల్యాణమస్తు, గుడికో గోమాత, అష్టాదశ పురాణాలు, అన్నమాచార్య సంకీర్తనలు, దాసపదాలు, ఆళ్వార్ల సాహిత్యం, చతుర్వేద హవనాలు అంశాలపై ఈసందర్భంగా ఇఒ సమీక్షించారు. శుక్రవారం టిటిడి పరిపాలన భవనంలో ధార్మికప్రాజెక్టుల కార్యకలాపాలపై ఇఒ ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవితోకలసి ఆయా ప్రాజెక్టుల అధికారులతో సమావేశమయ్యారు. ఆయా ప్రాజెక్టుల ఆధ్వర్యంలో జరుగుతున్న పలుకార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజం టేషన్ ద్వారా వివరించారు. పలు ప్రాజెక్టుల్లో ఫెండింగ్ అంశాలు, నియా మకాలు, చెల్లింపులు, కళాకారుల సమస్యలపై వేర్వేరుగా సమీక్షించారు. ఈసమావేశంలో ధార్మిక ప్రాజెక్టుల అధికారి విజయలక్ష్మి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణశర్మ, హెచ్‌డిపిపి ఎఇఒ శ్రీరాములు, ప్రోగ్రామ్ అధికారిణి విజయలక్ష్మి పాల్గొన్నారు.

# హరహర మహాదేవ.. శంభోశంకరా!

### నేడేశివరాత్రి

## భక్తుల కైవల్యానికి మార్గం

**శ్రీకాళహస్తి ప్రభాతవార్త:** భారతదేశంలోని శైవారామాలు భక్తితో శివ..శివా అంటూ ముక్తిని, మోక్షాన్ని, కైవల్యాన్ని కోరుకొనే శివరాత్రి. దక్షిణభారతదేశంలోని పంచ భూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. కైలాసనాథుడు వీభూధీశుడు అంటారు. అయితే శ్రీకాళహస్తిలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుడు కోటీశ్వరుడు. ఆది దేవుని రాజసాన్ని నంది వాహనంపై తిలకించి భక్త కోటి పులకించిపోయే పర్వదినం. నాగాలను తలపాగాలుగా చుట్టిశరీరం నుండి నాగాలను ఆభరణాలుగా అలంకరించుకొని కైలాసనాథుడు శ్రీకాళహస్తీశ్వరాలయంలో కన్నుజిగేలు మనే తిరుఆభరణాల్ని ధరించి భక్తులకు దర్శనమిచ్చే పర్వదినం. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు ఆలయంలో మహాశివరాత్రి జన జాగరణకు సర్వం సిద్ధం చేశారు. భక్తజనవల్లభుడు శివుడు నంది వాహనంపై దేవేరి జ్ఞానప్రసూనాంబ దేవి సింహవాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చే పర్వదినం కోసం ఎదురు చూశారు. శనివారం మహాశివరాత్రి పర్వదినం శివయ్య దర్శనానికి విచ్చేసే భక్తులకు శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయాధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. గతం కన్నా ఈ ఏడాది భక్తుల సంఖ్య పెరగవచుననే అంచనాలతో అధికారులు ఏర్పాట్లు చేశారు.



కన్నప్ప కొండపై ఏర్పాటు చేసిన స్వామి అమ్మవార్ల దర్శనం

సామాన్య భక్తులకు సైతం సుదర్శన భాగ్యం కల్పించేందుకు మహాలఘుదర్శనాన్ని ఖరారు చేశారు. సాధారణంగా ఈ ఆలయంలో విఐపిలకు అర్థమండప దర్శనం అనుమతించేవారు.కానీ రద్దీ దృష్ట్యాఆ దర్శనాలు కూడా రద్దు చేశారు. చక్కటి క్యూలైన్లు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకొనేందుకు వీలు కల్పించారు. ఎక్కడా అడ్డదారి దర్శనాలు లేకుండా క్యూ లైనను ఇంజనీరింగ్ అధికారులు రూపకల్పన చేశారు. వేకువ జామున నుంచే భక్తులకు దర్శనం కల్పిం చేందుకు చర్యలు తీసుకున్నారు. దూర ప్రాంతాల నుండి స్థానికంగా వున్న భక్తులు వచ్చినప్పుడు ఒక్కసారిగా లోపలికి అనుమతించకుండా అక్కడక్కడా కంపార్ట్‌మెంట్ల లాగా ఏర్పాటు చేసుకొని తొక్కిసలాట, తోపులాట లేకుండా అనుమతించాలని అధికారులు నిర్ణ యించారు. సాధారణ క్యూలైన్లతో పాటు విఐపి భక్తులకు మరో క్యూ లైన్‌ను ఏర్పాటు చేశారు. ప్రోటోకాల్ ప్రకారం విఐపిల దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది విఐపిల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్‌ను అలాగే అర్చకులు సిబ్బంది వాహనాలకు మరో చోట పార్కింగ్ సదుపాయం కల్పించారు. సన్నిధివీది, దిగువ సన్నిధి వీధుల్లో అవకాశం కల్పించారు. సుమారు రెండులక్షల మంది భక్తులు హాజరుకావచ్చునని అంచనాలతో అన్నపూర్ణా నిలయంలో భోజన వసతి ఏర్పాటు చేశారు. అలాగే భక్తులందరికీ ప్రసాదాలను అందుబాటులో వుంచారు.

**ఏకాదశ రుద్రాభిషేకాలు:** స్వయంభువుగా వెలసిన వాయులింగేశ్వరునికి మహాశివరాత్రిని పురస్కరించుకొని ఏకాదశ రుద్రాభిషేకాలు చేయడం ఇక్కడి ఆలయ సంప్రదాయం. మహాశివరాత్రి పర్వదినాన ఉదయం నుండి రాత్రి వరకు పదికాలాల్లో అభిషేకాలను నిర్వహిస్తారు. 11వ కాలాన్ని లింగోద్భవ అభిషేకంగాను, దీన్నే బ్రహ్మా అభిషేకమని కూడా పిలుస్తారు.

**వీభూధీశునికి వజ్రాల అలంకరణ:** సర్వేశ్వరుడు, విభూధీశుడు పాములనే ఆభరణాలుగా ధరించాడని చెబుతారు. పులిచర్మాన్ని వస్త్రాలుగా ధరించే శివయ్యకు శ్రీకాళహస్తీశ్వరాలయంలో వజ్రవైఢూర్యాలు, రత్నాలు, మణిమాణిక్యాలు పొదిగిన ఆభరణాలను అలంకరించడం ప్రత్యేకత. స్వామి అమ్మవార్లకు నాడు రాజులు తయారు చేయించిన వెల కట్టలేని ఏడు వారాల నగల్ని అలంకరించనున్నారు. 29 రకాల నగల్ని అలంకరిస్తారని తెలిసింది. ఉత్సవాలు రెండవ రోజు నుంచే రావణాసుర వాహనం పై దివ్య దర్శనమిచ్చిన కైలాసనాథునికి కొన్ని ఆభరణాల్ని అలంకరించటంతో కొత్త అందాల్ని పుణికిపుచ్చుకున్నారన్నట్లు మారింది. మహాశివరాత్రి పర్వదినాన నంది వాహనంపై దర్శనమిచ్చే సర్వేశ్వరునికి రాజులు బహూకరించిన తిరువాభరణాలతో సర్వాంగసుందరంగా అలంకరించి భక్తకోటికి దర్శన భాగ్యం కల్పించడం ఆనవాయితీ. వజ్రాలు పొదిగిన సూర్యచంద్రులతో చూడామనిని స్వర్ణబిల్వ పత్ర హారాన్ని పగడపు సర్వర్ణాభరణాన్ని అలంకరించడం గమనించదగ్గ విషయం. ఇంతటి విశేషమైన దివ్యక్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన ముక్కంటిని నంది వాహనంపై దర్శనం చేసుకొని ముక్తిని పొందడం ఎంతైనా ముదావహం.

వార్త

ఖర్చు పెట్టాక బాధపడే బదులు,
ఖర్చుపెట్టడానికి ముందు పడే బాధను
బడ్జెట్ అంటారు.
–వాల్

# యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి!

'యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే జాతి అభివృద్ధికి బాటలంటూ' ఉపన్యాసాలిస్తూ లక్షలాది కోట్లరూపాయలు దేశవ్యాప్తంగా యువజనసంక్షేమం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా వెచ్చించినా, ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి యువజన సంక్షేమం కోసం పురోభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లే చెబుతున్నారు. పథకాల మీద పథకాలు పెడుతున్నారు. ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులేకాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. నగరాల్లో, పట్టణాల్లో ఉన్న యువజనుల పరిస్థితిఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. ముఖ్యంగాకొవిడ్ మహమ్మారి బీభత్సం సృష్టించిన తర్వాత పరిస్థితులు మరింత దారుణంగా తయారయ్యాయి. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ లాంటి ఉన్నత చదువులు పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీలకు వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటు లేని కష్టం చేయలేక కోట్లాది మంది యువకులు పడుతున్నఇబ్బందులు అన్నీఇన్నీకావు. పనిచేసే శక్తిఉంది, ఉన్నంతలో కొద్దోగొప్పో మేధశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒకస్థానం కల్పించుకోవాలనే తపనఉంది. అయినా ఏ ఆధారంలేక నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసి మెరికల్లాంటి యువతీయువకులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో తాము ఇక్కడ చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంతప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకువెళ్లి తమ విజ్ఞానాన్ని మరింతగా పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో మనదేశమే అగ్రస్థానంలో ఉంది. ఇలా వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరంతా ఇక్కడే సేవలు అందించాలనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. యువజనుల అభ్యున్నతికోసం ఇటు రాష్ట్రప్రభుత్వాలు, అటు కేంద్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాల ద్వారా, సంస్థల ద్వారా లెక్కకు మించిన నిధులు వెచ్చిస్తున్నారు. తమ ప్రభుత్వాలు యువజనుల సంక్షేమంకోసం ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నది, రంగురంగుల పుస్తకాలతో ఆకర్షణీయంగా ముద్రించి పంపిణీ చేస్తున్నారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయాల్సిన పవిత్ర బాధ్యతయువజనుల భుజస్కంధాలపై ఉన్నదని, సమాజాన్ని ముందుకు నడిపేది, కొత్త మార్పులకు, జాతివికాసానికి చేతులు కలిపి దోహదంచేసేది యువజనులనే వాస్తవాన్ని పెద్దలు విస్మరిస్తున్నారేమోననిపిస్తున్నది. ఇంత పెద్దఎత్తున పథకాలు ప్రకటించి ఇన్ని కోట్లు ఖర్చుపెడుతూ యువజనుల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా యువకుల్లో ఇంత నిరుత్సాహం, నిరాశనిస్పృహలు ఎందుకు కలుగుతున్నాయనే అనుమానాలు రాకతప్పదు. అటు గ్రామాల్లోని యువత, ఇటునగరాల్లోని యువత కుల, మత, వర్గ, బేధాలు అన్నదిలేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి. కాగితాల్లోకాక వాస్తవాల్లోకి వెళ్లితే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి. మనదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా కూడా యువత నిరాశానిస్పృహల్లోనే మునిగితేలుతున్నది. ప్రపంచ జనాభా గత యేడాది నవంబరు 15నాటికి ఎనిమిదివందల కోట్లకు చేరుకున్నది. అందులో 120 కోట్లు15-24యేళ్ల వయోవర్గానికి చెందినవారే. 2020-22 యువజనాభా అత్యధికంగా ఉన్నదేశాల్లో 66శాతంతో భారత్ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో చైనా, ఇండోనేషియా, అమెరికా, పాకిస్థాన్, తదితర దేశాలు నిలుస్తున్నాయి. భారత్ జనాభాలో 80 కోట్ల మందికిపైగా 35యేళ్లలోపు వారే. భారత్ త్వరలో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా రికార్డు కెక్కబోతున్నది. అంతేకాదు 2030 నాటికి ప్రపంచంలో అత్యధిక యువ జనాభాకలిగిన దేశంగా భారత్ నిలువబోతున్నది. ప్రపంచ యువజన నివేదిక (డబ్ల్యువైఆర్) విశ్వవ్యాప్తంగా యువజనాభా అభ్యుదయానికి చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించికొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేసింది. ప్రపంచంలోని వంద దేశాల్లో 2022లో నిరుద్యోగిత రేటు 7.11శాతం, దక్షిణాఫ్రికాలో అత్యధికంగా 34.63 శాతం నిరుద్యోగిత నమోదు అయింది. ప్రపంచంలోనే అతి తక్కువగా థాయిలాండ్‌లో కేవలం ఒకశాతమేనిరుద్యోగిత ఉంది. ఉపాధి, ఉద్యోగ భద్రత లేకపోవడం, సాంకేతికపర మైన అంతరాలు, నైపుణ్యాలేమి, మహిళా, పురుష అసమానతలు వంటి ఎన్నో సమస్యలు యువజనాన్ని అడుగడుగున పట్టిపీడిస్తున్నది. భారత్‌లో నిరాశానిస్పృహలకులోనైన యువజనులు ఆత్మహత్యలకు కూడా వెనుకా డడంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసంపెంచాలి. స్వశక్తితో రాణించేలా ప్రోత్సహించాలి. యువజన సంక్షేమ కార్యక్రమాల్లో త్రికరణశుద్ధిగా వ్యవహరిస్తే ఆశించిన లక్ష్యం కొంతమేరకైనా సాధించే అవకాశాలుంటాయి.

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టిమనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



మహాత్మాగాంధీ

నిజమైన మేధావిని గుర్తించడానికి ఒకేఒక సూత్రం ఉంది. ప్రపంచంలో పనికిమాలిన వాళ్లంతా సంఘటితంగా ఎవరినైతే వ్యతిరేకిస్తారో అతనే నిజమైన మేధావి.



జోనథన్ స్విఫ్ట్

## ప్రజావాక్కు



### రాష్ట్ర గవర్నర్ కట్టడి చేయాలి!

ప్రభుత్వ పాలనలో, విధానాలలో రాజకీయ సలహాదారు సజ్జల గారు నేరుగా జోక్యం చేసుకోవడమే కాకుండా ముఖ్యమంత్రి, మంత్రుల ప్రకటనలకు భిన్నంగా పత్రికా సమావేశాలు పెట్టి మరీ ప్రకటనలు చేస్తున్నారు. రాష్ట్ర రాజధాని విషయంలో ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో అసలు రాజ్యాంగబద్ధ పాలనసాగడం లేదని స్పష్టమవుతుంది. న్యాయస్థానం తీర్పులుకూడా బేఖాతరుచేస్తున్నారు. పాలకుల్లో జవాబుదారీతనం లేకుండాపోయింది. ఈ నేపథ్యంలో గవర్నర్ తగు దిద్దుబాటుచర్యలు తీసుకోవాలి. లేకుంటే వ్యవస్థల ఉనికి ప్రశ్నార్థకం అవుతుంది. పరిధిదాటిమాట్లాడుతున్న సలహాదారు సజ్జల రాజ్యాంగేతర శక్తిగా మారారు. గవర్నర్ తక్షణం వారిని ప్రభుత్వ సలహాదారు పదవి నుంచి తొలగించాలి.

–జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎందుకీ సమావేశాలు!

దేశంలో జరుగుతున్న స్కాంలు, పేదరికం, నిరుద్యోగం, ధరల పెరుగుదల ఇంకా మరికొన్ని సమస్యల గురించి ప్రతిపక్షాల వారు ప్రశ్నిస్తుంటే వారికి సమాధానం చెప్పలేక అనవసర విషయాలు, ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడనివి ఏనాడో గతంలో పాలకులు వారు చేసిన తప్పిదాలను సభ ముందుకు తెస్తూ లోక్‌సభ సమావేశాలను పక్కదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్నవారు లోక్‌సభ ఎందుకో, అది ఎవరి కోసం పనిచేస్తుందో అందులో కూర్చునే ఎమ్మెల్యేలతోపాటు ప్రధానమంత్రికి కూడాతెలియనట్టుగా జరుగుతున్నాయి లోక్‌సభ సమావేశాలు.

–మిథునం, హైదరాబాద్

### ఎవరిని మభ్యపెడుతున్నారు?

రాజధాని కాకపోతే విశాఖను రాష్ట్రంగా ప్రకటించాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు అంటున్నారు. మరి మూడు రాజధానులతీర్మానాన్నిఎందుకు ఉపసంహరించుకున్నారు? అందుకు మంత్రిగా ధర్మాన కూడా బాధ్యులే కదా? అభివృద్ధి చేసిన హైదరాబాద్ వదులుకున్నాం అన్ని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. అది మీనిర్వాకం కాదా? సుదీర్ఘ కాలం మంత్రిగా ఉండి మీరు శ్రీకాకుళం జిల్లాకు ఒక పరిశ్రమనైనా ఎందుకు తీసుకు రాలేకపోతున్నారు? విశాఖ రాజధానిఅయితే నరసన్నపేటకుఒరిగేదేముంది? కర్నూలు న్యాయరాజధాని అనికర్నూలు ప్రజలను రెచ్చగొట్టి అభాసుపాలయ్యారు! ఇలాంటి దివాలాకోరు ఆలోచనలతో ప్రజలను మభ్యపెట్టాలనుకుంటే భంగపాటు తప్పదు.

–జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### రాళ్ల సీమగా మారుతున్న రాయలసీమ

రాయలసీమ రాళ్ల సీమగా మారిందని, గుక్కెడు నీటి కోసం తపిస్తుంటారని, ఉపాధిలేక గ్రామాలకుగ్రామాలు వలసపోతున్నాయని గతఇరవై సంవత్సరాలుగా కథనాలువస్తున్నా దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం విషాదం. తత్ఫలితంగా రాయలసీమలో అభివృద్ధి అనేది నేతిబీరకాయ చందంగా మారింది. గత వర్షాకాలంలో కృష్ణానదివరద నీటితోపాటు పెన్నావరద నీరు కూడా సముద్రంపాలు అవుతోందన్న సత్యం కలిచివేస్తోంది. వాతావరణ పరిస్థితులు అంతగా అనుకూలించని నేటి కాలంలో వర్షపు నీటిని వృధా కానివ్వకుండా ఒడిసిపట్టుకొని డ్యాముల ద్వారా నిల్వ చేసుకోవడమే అత్యున్నత విధానమని మన శాస్త్రవేత్తలు పదేపదే చెబుతున్నా ప్రభుత్వాల తీవ్ర నిర్లక్ష్య వైఖరితో ప్రవర్తించడమే విషాదం. వేలాది టియంసిల నీరు సముద్రంపాలు కాకుండా వాటిని ఒడిసిపట్టి నిల్వ చేసుకొనే మినీ జలాశయాలు విరివిగా నిర్మించాలని మూడు దశాబ్దాల క్రితమే మన శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. అయితే ఇవి ఇప్పటివరకు కార్యాచరణకు నోచుకోలేదు. సకాలంలో చర్యలు తీసుకొని ఉంటే రెండేళ్లకొక సారైనా క్షామపీడిత ప్రాంత ప్రజలు కొద్దిపాటి పంటలు పండించుకొనే అవకాశం లభించేది.

–సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### అమెరికాలో కాల్పులు సరికావు

ఇటీవలకాలంలో అమెరికా దేశంలో గన్ కల్చర్ ఎక్కువైపోయింది. విచ్చలవిడిగా కాల్పులు జరిపి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. వారిలో భారతీయులు కూడా ఉంటున్నారు. ఎంతో మంది భారతీయులు ఎన్ఆర్ఐలుగా అమెరికాలో స్థిరపడ్డారు. ఉద్యోగ రీత్యా, వ్యాపార రీత్యా మన దేశీయులు అమెరికా వెళ్లి వస్తుంటారు. వారికి అమెరికా రక్షణ కల్పించాలి. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకొనే అమెరికా తమ దేశంలో శాంతిభద్రతల మాటేమిటి. ఇకనైనా అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పాలనలో లొసుగులు సవరించుకొని వారి దేశ ప్రజలకే కాక మన భారతీయులకు రక్షణ కల్పించాలి.

–సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### గెజిటెడ్ సంతకాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన అభ్యర్థుల ఎంపిక కోసం దరఖాస్తులు చేసుకునే ప్రజలు గెజిటెడ్ అధికారుల సంతకాల కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారిపోతున్నారు. గెజిటెడ్ నిబంధనలను సవరించాలి.

–ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సంస్కరణలతో సంక్షోభమా! సంక్షేమమా?

ఉత్పత్తిదారుడికి, వినియోగదారుడికి మధ్య ఉన్న వ్యత్యాసంలో నిత్యావసర వస్తువుల్లో దేన్ని తీసుకున్నా యేడాదిగా పరిశీలిస్తే దేశవ్యాప్తంగా కొన్ని కోట్ల రూపాయలు తేడా వస్తున్నది. ఇదంతా ఎటుపోతున్నది? ఎవరు భోంచేస్తున్నారు? తదితర అంశాలన్నీ పాలకులకు తెలియందికాదు. అయినా కట్టడి చేయరు. నియంత్రించరు. నల్లబజారు వ్యాపారస్తులను ఉక్కుపాదంతో అణచివేస్తామని ప్రకటనల మీద ప్రకటనలు ఇస్తుంటారు. ఒర్లిఒర్లి వారుపోతారు వండకతిని మనం పోతాం అన్నట్టుగా ఉంది. పాలకులు ఎలాంటి చట్టాలు తెచ్చినా, సంస్కరణలు చేపట్టినా అవి ప్రజలకు ప్రయోజనకరంగా ఉండాలి తప్ప మరిన్ని ఇక్కట్లపాలు చేసేవిధంగా ఉండకూడదు.

దామెర్ల సాయిబాబ

'కొండుగు గుణం పెళ్లి తర్వాత, భర్త గుణం భార్య అనారోగ్యం తర్వాత, భార్య గుణం భర్త పేదరికంలో, పిల్లల గుణం వృద్ధాప్యంలో, అలాగే నాయకుల గుణం అధికారంలో ఉన్నప్పుడు తెలుస్తుందంటారు. సమాజమైనా, వ్యవస్థయినా, దేశమైనా ప్రజారంజకంగా పురోగమించాలంటే సమర్థమైన నాయకత్వం అవసరమనేది నిర్వివాదం. ఎన్ని వనరులున్నా, మరెంత సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా వాటిని ప్రజావసరాలకు త్రికరణ శుద్ధిగా రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దేసామర్థ్యం ఉన్న నాయకత్వం లభిస్తేనే అభ్యున్నతికి బాటలుపడతాయి. బిజెపినేత, ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీపై దేశవ్యాప్తంగా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అందుకే ఆయనకు, ఆయన పార్టీకి వరుసగా రెండుసార్లు పట్టంకట్టారు. ఇక భారత్‌లో తిరుగులేని నాయకుడిగా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా స్థానం సంపాదించుకుంటారని అందరూ ఊహించారు. కానీ ఎందుకోఏమో రానురాను పరిస్థితులు అందుకు విరుద్ధంగా పయనిస్తున్నాయేమోననిపిస్తున్నది. ఆయన ప్రభుత్వ నిర్ణయాలు ఒక్కొక్కటి వికటిస్తున్నాయి. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పెద్దనోట్ల రద్దు, మరోకపక్క జిఎస్టీ, పెరిగిన డీజిల్, పెట్రోల్ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. అసలు ఆ పెద్దనోట్ల రద్దు ఎవరికి ఏమేరకు మేలు చేశాయేమోకానీ సన్న, మధ్యతరగతి ప్రజలు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఆ ప్రభావంతో సామాన్యులు పడిన ఇక్కట్లు వర్ణనాతీతంగా ఉన్నాయని చెప్పొచ్చు. బ్యాంకుల్లో డబ్బులు దాచుకోవడం తగ్గిపోయిందనే చెప్పొచ్చు. బ్యాంకుల్లో దాచుకుంటే అవసరానికి అందుతాయనే నమ్మకం సన్నగిల్లిపోతున్నది. అందుకే బ్యాంకుల్లో నుంచి డ్రా అవుతున్న డబ్బు తిరిగి బ్యాంకులకు చేరుకోవడం లేదు. పాలకులు ఏ కార్యక్రమం, పథకాలు, సంస్కరణలు చేపట్టినా అవి ఏమేరకు ఎంతమంది ప్రజలకు ఉపయోగపడతాయి? అమలులో ఉన్న సాధకబాధకాలు ముందుగా అధ్యయనం చేసి అడుగు ముందుకు వేయాలి. కానీ అలాకాకుండా ఎసి రూమ్‌ల్లో కూర్చుని కొందరి ఆలోచనలకు అనుగుణంగా ముందు, వెనుక పరిస్థితులు క్షేత్రస్థాయిలోని వాస్తవాలు అంచనావేయకుండా చేపడితే ఫలితాలు దారుణంగా ఉంటాయి. వ్యవసాయాన్ని ఐదేళ్లలో రెట్టింపు ఆదాయం వచ్చేలా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఐదేళ్లు దాటిపోయాయి. రెట్టింపు ఆదాయం సంగతి దేవుడెరుగు. నష్టాలు రెట్టింపు అయ్యాయి. వ్యవసాయానికి సంబంధించి ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఒకటేమిటి కూలీల రేట్లతోసహా అన్ని పెరిగిపోయాయి. అందుకు అనుగుణంగా ఉత్పత్తులకు ధరలు పెరగలేదు. పెట్రోల్, డీజిల్ ప్రభావం ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా మోడీ ప్రభుత్వంపై చూపక తప్పదు. ఇదేదో ఏసివాహనాల్లో తిరిగేవారికి సంబంధించింది అనుకుంటే పొరపాటే. అసలు వాస్తవంగా ఈ ధరలు ఎంత పెరిగినా, డబ్బును ఎలా ఖర్చు పెట్టాలనే ఆలోచించే నల్లధనస్వాములకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. బీదాబిక్కి, మధ్యతరగతి ప్రజలే ఇబ్బందిపడుతున్నారనేది పాలకులకు తెలియందికాదు. ధరల పెంపుతో నిత్యావసర వస్తువులు అదుపు లేకుండా పెరిగిపోయాయి. మరోకపక్క ప్రజారవాణా సంస్థల పరిస్థితి అయోమయంగా తయారవుతున్నది. ఇప్పటికే వందలాది కోట్ల రూపాయలు నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థ, తెలంగాణ రోడ్డురవాణాసంస్థల పరిస్థితి దారుణంగా తయారైంది. ఆ లోటును పూడ్చుకునేందుకు కొంతమేరకు చార్జీలు పెంచారు. త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా మళ్లీ ఇప్పట్లో పెంచేందుకు ఏ ప్రభుత్వాలు ధైర్యం చేయలేవు. దీంతో నష్టాలు మరింత పెంచుకోవడం తప్ప మరోమార్గం కన్పించడం లేదు. నష్టాలను తగ్గించుకునేందుకు రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. ప్రైవేట్ రవాణావ్యవస్థపై కూడా తీవ్రంగాపడింది. ప్రైవేట్ సంస్థలు రేట్లను ఇష్టానుసారంగా పెంచుకున్నారు. డిమాండ్‌ను బట్టి ప్రయాణికులరద్దీని బట్టి ఒకటికి రెండురెట్లు పెంచుతున్నారు. ఇప్పటికే బెంగళూరు, షిర్డి, ముంబాయి తదితర దూరప్రాంతాలకు వెళ్లే ప్రైవేట్ బస్సు చార్జీలు విపరీతంగా పెరిగాయి. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి. వ్యవసాయరంగంపై కూడా తీవ్రప్రభావం చూపుతున్నది. ఒకపక్క యాంత్రీకరణకు ప్రోత్సాహం ఇస్తూ మరోకపక్క రేట్లు

ఒక్క మాట

పెంచడం ఈ ప్రభావం రైతులపైపడుతున్నది. గతంలో ట్రాక్టర్‌తో దుక్కిదున్నేందుకు గంటకు ఆరేడువందల రూపాయలు తీసుకుంటుండగా ఇప్పుడది ఒక్కసారిగా వెయ్యి, పన్నెండువందలకు పెరిగింది. అయినా గిట్టుబాటు కావడంలేదని ట్రాక్టర్ల యజమానులు వాపోతున్నారు. అంత చెల్లించి సాగు చేస్తే పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. చాలా ప్రాంతాల్లో అటు రైతులు, ట్రాక్టర్ల ఓనర్ల మధ్య వివాదాలు జరుగుతున్నాయి. ఇక కూరగాయల రైతులపరిస్థితి ఇందుకు విరుద్ధంగాలేదు. ముఖ్యంగా రవాణా విషయంలో ఖర్చులు పెరిగిపోయాయి. రవాణా ఖర్చులు కూడావెళ్లడంలేదని ప్రస్తుతం టమోటా రైతులు వాపోతున్నారు. మొన్నటివరకు కిలో అరవై, డెబ్బై రూపాయలు ఉన్న టామోటాలు నేడు ఇరవై రూపాయలకు పడిపోయాయి. మరోకపక్క నిత్యావసర వస్తువుల ధరలు అందుకోలేనంతగా పెరగడంతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. పెట్రోలు, డీజిల్ ధరల పెంపు ఇలా అన్ని రంగాలపై ప్రభావం చూపుతూ బీదాబిక్కి జీవితాలనే కాదు సామాన్యులను సైతం మరింత దుర్భరానికి గురి చేస్తున్నాయి. ఇతర సమస్యల మాట ఎలాఉన్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాన్ని నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలు అదుపులోపెట్టే ప్రయత్నం చేయకపోవడం దురదృష్టకరం. డీజిల్, పెట్రోల్‌ధరల పెంపునకు అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడిసరుకు (క్రూడాయిల్) ధరలే కారణమని చెప్తున్నా అంతర్జాతీయంగా తగ్గుతున్నా ఇక్కడ తగ్గకపోవడం ఏమిటనేది సామాన్యులకు అర్థంకాని విషయం. పాలకులు చేపడుతున్న పథకాలు ఆచరణలో లక్ష్యానికి అంత చేరువకాలేక పోతున్నాయి. కొవిడ్ వల్ల కష్టాలపాలైన పేదలను ఆదుకోవడానికి కేంద్రప్రభుత్వం 2020 ఏప్రిల్‌లో 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్' పథకాన్ని ప్రవేశపెట్టింది. జాతీయ ఆహార భద్రతాచట్టం కింద లబ్ధిదారులకు ప్రతినెలా సబ్సిడీధరపై అందించే ఆహారధాన్యాలకు అదనంగా ఐదుకిలోల ఉచిత బియ్యం కానీ గోధుమలు కానీ అందిస్తున్నారు. మొత్తం ఎనభై కోట్ల మంది లబ్ధిదారులతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆహారభద్రత పథకంగా ప్రశంసలు పొందింది. గడువును పొడిగించుకుంటూ వస్తున్నారు. ఈ పథకం అర్థాకలితో అల్లాడుతున్నవారికి ఎంతోఉపయోగపడాలి. కానీ ఈ పథకంకింద సరఫరా అవుతున్న బియ్యం వాడుకునేందుకు అధికశాతం ప్రజలు అంతగా ఇష్టపడడం లేదు. దాంతో చాలాచోట్ల ఎంతోకొంతకు తెగనమ్ముకుంటున్నారు. దళారులు కిలో ఐదారు రూపాయలకుకొని తిరిగి ప్రభుత్వానికే ఏదో ఒక రూపంలో అంటగడుతున్నారు. పాలకపెద్దలు ఏ ఏజెన్సీతోనైనా దర్యాప్తు చేయిస్తే విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. ఇక పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర కూడా సామాన్యులను సైతం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. 1980లో గ్యాస్ ధర రూ.56 ఉంటే, 1986 నాటికి ఆరేళ్లలో ఆరురూపాయలు మాత్రమే పెరిగింది. కానీ ఆ తర్వాత పెంపునకు అదుపులేకుండా పోయింది. ప్రస్తుతం రూ.1150లకు చేరుకుంది. ఇక కిరోసిన్ పరిస్థితి చెప్పాల్సిన పరిస్థితి లేదు. గ్రామీణప్రాంతాల్లో సామాన్యులు అందుకోలేనంతగా పెంచేశారు. రాష్ట్రాలకు వస్తున్న కిరోసిన్‌లో అధికశాతం నల్లబజారులకే తరలిపోతున్నది. మరోకపక్క గ్రామాల్లో సైతం కట్టెల పొయ్యిని మరిచిపోతున్నారు. రానురాను కట్టెలు దొరకడం కష్టమైపోతున్నది. మరోకపక్క కిరోసిన్, గ్యాస్ అందుబాటులో లేక మహిళలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. వాస్తవంగా చూస్తే చాలావరకు బియ్యంతోసహా అన్ని పంటలు సమృద్ధిగానే పండుతున్నాయి. దిగుబడులు ఆశించిన మేరకు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ధరలు కనీసం తగ్గకపోయినా పెరగకూడదు. ఇప్పటికే బియ్యం కిలో యాభైరూపాయలకు చేరుకొన్నది. మరింత పెరిగే అవకాశాలున్నాయి. వ్యాపారులు కూడా రకరకాల ఇబ్బందులుపడుతున్నారు. ఉత్పత్తిదారుడికి, వినియోగదారుడికి మధ్య ఉన్న వ్యత్యాసంలో నిత్యావసర వస్తువుల్లో దేన్ని తీసుకున్నా యేడాదిగా పరిశీలిస్తే దేశవ్యాప్తంగా కొన్ని కోట్ల రూపాయలు తేడా వస్తున్నది. ఇదంతా ఎటుపోతున్నది? ఎవరు భోంచేస్తున్నారు? తదితర అంశాలన్నీ పాలకులకు తెలియందికాదు. అయినా కట్టడి చేయరు. నియంత్రించరు. నల్లబజారు వ్యాపారస్తులను ఉక్కుపాదంతో అణచివేస్తామని ప్రకటనల మీద ప్రకటనలు ఇస్తుంటారు. ఒర్లిఒర్లి వారుపోతారు వండకతిని మనం పోతాం అన్నట్టుగా ఉంది. పాలకులు ఎలాంటి చట్టాలు తెచ్చినా, సంస్కరణలు చేపట్టినా అవి ప్రజలకు ప్రయోజనకరంగా ఉండాలి తప్ప మరిన్ని ఇక్కట్లపాలు చేసేవిధంగా ఉండకూడదు. ●

# చట్టసభల్లో పెరుగుతున్న నేరచరితులు

సి.హెచ్.ప్రతాప్

దేశ రాజకీయాలలో నేర చరితులది ముఖ్యస్థానంగా మారిపోతుండడం మన ప్రజాస్వామ్యస్ఫూర్తికే విఘాతం. ప్రజాస్వామ్య సంస్కరణ సంఘం తాజా అధ్యయన నివేదిక ప్రకారం ప్రస్తుత లోక్‌సభలో 46 శాతం మందిపై క్రిమినల్ కేసులుంటే, కేంద్రమంత్రుల్లో 42శాతం మంది నేరగాళ్లు ఉన్నారు. వీరిపై దేశంలో ఏదో ఒక కోర్టులో కేసులు నమోదు కాబడి ఉన్నాయి. హత్య, హత్యాయత్నం, లైంగికదాడులు, అపహరణలు, బలవంతపు వసూళ్లు, దోపిడీ, మహిళలపై బలత్కారం, తదితర తీవ్ర కేసులు ఉన్నవారు సింహభాగం ఉండడం గమనార్హం. నేర రాజకీయాల కబంధహస్తాల్లో భారత ప్రజాస్వామ్యం విలవిల్లాడుతోందన్నది వాస్తవం. ఇలాంటి నేపథ్యంలో నేరస్తులు చట్టసభలలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడంలో చేతులెత్తేసిన ఈసి చివరికి సుప్రీంకోర్టు తలుపు తట్టింది. దీనిపై 2018 సెప్టెంబర్‌లోనే బలమైన చట్టం చేయాలని పార్లమెంటును న్యాయస్థానం ఆదేశించింది. అయినా కేంద్రం ఆ ఆదేశాలను బేఖాతరు చేస్తూనే ఉంది. నేరాలు రుజువుకాకుండా ఒక వ్యక్తిని చట్టసభలలోకి రానీయకుండా తాము ఆపలేమని దానిపై నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు స్పష్టం చేయడంతో తిరిగి నిర్ణయాధికారం పార్లమెంటు చేతుల్లోకి వెళ్లిపోయింది. ఒకరికొకరు కూడబలుక్కున్నట్టు, ఒకరితో ఒకరు కుమ్మక్కు అయినట్టు పార్టీలన్నీ కలిసి నేరచరితులను ఎన్నికల బరిలో దింపేందుకే ప్రయత్నిస్తున్నాయి. నేరచరితుల్ని రాజకీయాల నుంచి దూరం చేయాలన్న డిమాండ్ చాలా కాలంగా వినిపిస్తోంది. గతంలో రెండేళ్ల శిక్ష పడినవారు ఆరేళ్లపాటు



ఎన్నికల్లో పోటీ చేయకుండా చట్టం తీసుకువచ్చారు. అయితే భారతీయ న్యాయవ్యవస్థలో కేసుల విచారణలు చాలా నెమ్మదిగా సాగుతున్నాయి. చట్టాల్లో లొసుగులను ఆధారంగా చేసుకుని నేతలు, కేసులు విచారణకు రాకుండా చేసుకుంటున్నారు. ఈ కేసులు ఎప్పటికీ తేలకపోతూండటంతో చట్టసభలలో నేరచరితులను ప్రవేశించనియ్యకుండా సర్వోన్నత న్యాయస్థానమే కల్పించుకోవాలని అశేష ప్రజానీకం భావిస్తోంది. అటువంటి నేరచరిత్ర ఉన్న నేతలను ఎన్నికలలో చిత్తుగా ఓడించేందుకుప్రజలు సైతం ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించుకోవాలి. రాజకీయ సంబంధమైన అనేక చీకటిఘటనలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న తరుణంలో జనం నేరరాజకీయాలను నియంత్రించలేమా? నిజాయితీతో కూడిన రాజకీయాలను చూడలేమా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వ్యవస్థలో మార్పు రావాలంటే రాజకీయాల నుంచి నేర చరితులను దూరం పెట్టాలి. దోషులుగా తేలిన వారిని రాజకీయాలనుంచి శాశ్వతంగా వెలివేయాలి. చట్టాలను కఠినతరం చేసి సత్వర న్యాయాన్ని అందించినప్పుడే రాజకీయాల్లో మార్పు చూడగలం అని విస్పష్టం. ఆర్థిక లైంగిక అరాచకాలకు పాల్పడినప్పుడు అలాంటి వారిని శాశ్వతంగా రాజకీయాల నుంచి వెలివేసే చట్టం తీసుకురావలసి ఉంది. రాజకీయాల్లో ఉండి నేరాలు మోపబడినప్పుడు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా సత్వర న్యాయం జరిగేలా న్యాయవ్యవస్థను సమీక్షించుకోవలసిన అవసరం ఉంది. సమాజంలో మారుతున్న, మారిన పరిస్థితులకు అనుగుణంగా న్యాయవ్యవస్థను మార్చుకోవలసిన అవసరం తక్షణం ఏర్పడింది. ఒక్క నేరానికి సంబంధించి సంవత్సరాల తరబడి విచారణ కొనసాగితే బాధితులకు న్యాయం జరగడం కలగానే మిగిలిపోతుంది. ●

# గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కరవు

దండంరాజు రాంచందర్‌రావు

వర్షాకాలం వచ్చిందంటే గిరిజన తండాలు అల్లాడిపోతుంటాయి. అంటువ్యాధులు మొదలవుతుంటాయి. ఎన్ని ప్రభుత్వాలు వస్తున్నా, పోతున్నా ఎందరు పాలకులు మారుతున్నా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడడం లేదు. వర్షాకాలం వస్తే చాలు. ఇంటెదుట బురద, దోమలు, ఎక్కడ కూడా కనిపించని మురుగునీటి పారుదల వ్యవస్థ. రోడ్డు మార్గం కొన్ని ప్రాంతాలకే పరిమితం. ఎక్కడకు వెళ్లినా కాలినడకే శరణ్యం. వేషధారణలోనూ ఇంకా మార్పురాలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే వారంతా కనీస మౌలిక వసతులకు జీవితకాల దూరంలో నివసిస్తున్నారు, జీవిస్తున్నారు. గిరిజనులు వైరల్ జ్వరాలకు నాటు వైద్యానికి ప్రాధాన్యం ఇస్తుంటారు. దీనితో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. రాజకీయ నాయకులు, అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం లేదు. తద్వారా వారి దీనస్థితి ఎప్పుడు వారితోనే ఉంటున్నది. తెలంగాణలో ఒకసామెత ఉన్నది. దప్పి అయినప్పుడే చెలిమె తోడుకొని నీళ్లు తాగుడు. అంటే ఏదైనా విపత్కర పరిస్థితిలో అనారోగ్యం పాలైనప్పుడే వారినిఆదుకోవడం తప్ప ఆ తరువాత అది, ఇది చేస్తామని రాజకీయ నాయకులు అధికారులు అంటారు. కానీ జరిగిన సంఘటనలు వెంటనే మర్చిపోయి శాశ్వత ఏర్పాటు చేయకపోవడంతో సమస్యలు ఎప్పటికీ పునరావృతం అవుతూనే ఉన్నాయి. వీరి బాగోగులు చూడటానికి ఐటిడిఏ ఏర్పాటు చేసినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ దరి చేరడం లేదు. సరైన వసతుల్లేక గిరిజన ప్రజలు ప్రత్యేకించి గర్భిణులు పలు ఇబ్బందుల పాలవుతున్నారు. గిరిజన పల్లెల్లో చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఇదే పరిస్థితి. ఇదే క్రమంలో గర్భిణుల పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. గిరిజన తండాల్లో వీరు కాలినడకనే వెళ్లాల్సి వస్తున్నది. నొప్పులు వస్తే కూడా తెల్లారే వరకు ఉండాల్సి వస్తున్నదని పలువురు గర్భిణులు అంటున్నారు. వైద్యపరీక్షల నిమిత్తం నడుచుకుంటూ వెళ్తామని వారు వాపోతుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో నడుచుకుంటూ వెళ్తామని, వైద్యులు ఎవరూ రారని, కనీసం మందులు కూడా ఇవ్వరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడ్లు, పాలు మాత్రం ఇస్తారని గర్భిణీలు తెలుపుతున్నారు. సమీప వైద్య సౌకర్యం కలిగిన గ్రామాలకు పట్టణాలకు వెళ్లాలంటే వాగులు వంకలు ఒర్రెలు పర్రెలు దాటుకుంటూ వెళ్లవలసి వస్తుందని తెలుపుతున్నారు. ప్రత్యేకించి వర్షాకాలంలో వాగు దాటడం కష్టంగా ఉంటుందని, నొప్పులు వస్తే చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సంఘటనలు మనం పత్రికలలో టీవీఛానల్‌లో కూడా చూస్తూనే ఉంటున్నాం. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో జ్వరం, దగ్గు, కడుపు నొప్పి తదితర అనారోగ్య కారణాలతో కిలోమీటర్ల దూరం నడ



వాల్సి వస్తోందని అనేక గ్రామాలకు చెందిన వారు తరచుగా తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటోలు రావు, దారిలేదు. దరిదాపుల్లో అత్యవసర సేవలు ఉండవు. కొన్ని గంటలు దూరం నడిస్తేనే వైద్యసేవలు లభ్యం అవుతాయని వారు అంటున్నారు. పసిపిల్లలకు టీకాలు వేయించడానికి కూడా నడుచుకుంటూ కిలోమీటర్ల కొద్దీ దూరం పోతుంటారు. మన్యంలో చాలా పాఠశాలల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు మధ్యాహ్నానికే ఇంటిబాట పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరైతే వారానికోసారి, నెలకోసారి వస్తున్నారని, వంతులు వేసుకుంటున్నారని చెబుతున్నారు. వచ్చినా గంట, అరగంట ఉండి వెళ్లిపోతుండడంతో పిల్లలకు అరకొర చదువులే దిక్కువుతున్నాయి. ఐదోతరగతి విద్యార్థులకు కూడా పూర్తిస్థాయిలో అ, ఆ, ఇ, ఈలు కూడా రావడం లేదు. కావాలంటే పరీక్షించుకోవచ్చని చెబుతున్నారు. చదువులు ఇలా ఉండడంతో చాలా మంది పిల్లలు చదువుకోవడం మానేస్తున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువు విషయంలో ఆసక్తి చూపడం లేదు. తమ ఇద్దరు పిల్లల్లో ఒకరిని బడికి పంపిస్తున్నామని మరొకరిని పశువులు మేపడానికి పంపిస్తున్నామని తెలుపుతున్నారు. ఇంటింటికి వెళ్లి పిల్లలను బడికి పంపించాలని చెబుతున్నామని పొలం పనులు, పశువులు మేపడానికి ఎవరూలేరని తల్లిదండ్రులు చెబుతున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఎంత ప్రయత్నించినా ఫలితం ఉండటం లేదన్నారు. బట్టలు, పుస్తకాలు, మధ్యాహ్నభోజన వసతి కల్పిస్తున్నామన్నారు. కేవలం మధ్యాహ్నభోజనం ఏర్పాట్లు చేయడం మాత్రానా గిరిజన పిల్లలు బడికి రారు. ఉపాధ్యాయులచే పిల్లలకు, వారి తల్లిదండ్రులకు చదువు నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియచేయాలి. మన్యంలో చాలా గ్రామాల్లో నేటికీ సింగిల్ ఫేజ్ కరెంట్ సరఫరాఅవుతుంది. కొన్ని తండాలు, గ్రామాల్లో ఆసౌకర్యం కూడా లేదు. డాబాతో కూడిన ఇళ్లు వేళ్లమీద లెక్కించవచ్చు. నిజం చెప్పాలంటే పక్కా భవనాలు చాలాతక్కువ. ఇంటి పైకప్పు బెంగ ళూరుగూనతో కప్పేస్తారు. ఇంటి ప్రహరీ నిర్మాణం కట్టెలతోనే ఉంటుంది. ఇళ్ల వాకిళ్ల ముందు వంటావార్పు పూర్తి చేస్తారు. ప్రతి ఇంటిలోనూ ఇంకా ఇప్పసారా కాస్తున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా ఇప్పసారా తాగుతామని చెబుతున్నారు. రాష్ట్రాల రాజధానుల సమీపానే ఉన్న గిరిజన తండావాసులకు కూడా సరైన వైద్య సౌకర్యం అందడం లేదని తెలుస్తున్నది. నాటు పద్ధతులను ఉపయోగించి వారికి వారే వైద్యం చేసుకుంటున్నారు. నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వం అందు బాటులోకి తీసుకురావాలి. గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్పత్రులు నిర్మించి వారికి వైద్యాన్ని అందుబాటులో ఉంచాలి. ఏదో ఆస్పత్రులు నిర్మించాం కదా అని చేతులు దులుపుకుంటే చాలదు. అలాగే ఆస్పత్రుల్లో డాక్టర్లు, మందులు సమయానికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. గిరిజన ప్రాంతాల్లో నివసించేవారికి సరైన మౌలిక వసతులు కల్పిస్తూ ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలి. 75ఏళ్ల ఆజాదిక అమృతోత్సవం జరుపు కుంటున్న తరుణంలో గిరిజన తండాలో నేటివరకు కూడా మౌలిక వసతులకు నోచుకోకపోవడం దిగ్భ్రాంతికరమైన విషయం. ●

# ఇరాన్ విదేశాంగమంత్రి భారత పర్యటన రద్దు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** భారత్‌లో జరిగే రైసినా డైలాగ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు రానున్న ఇరాన్ విదేశాంగమంత్రి హోస్సేన్ ఆమిర్ అబ్దులాహియన్ తన భారత పర్యటనను రద్దుచేసుకున్నట్లు ఇరాన్‌ప్రభుత్వం ప్రకటించింది. రైసినా డైలాగ్ కార్యక్రమానికి సంబంధించి నిర్వాహక సంస్థ అబ్జర్వర్ రీసెర్చి ఫౌండేషన్ విదేశాంగశాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ వేదిక ప్రమోషన్ కోసం రూపొందించిన విడియోలో ఇరాన్ మహిళలు ఆదేశ అధ్యక్షుడు చిత్రపటం ముందు నిలుచుని కేశాలను కత్తిరించుకుంటున్న విడియోను కూడా పొందుపరచడంపై ఇరాన్ తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. ప్రమోషనల్ విడియో పైనే ఇరాన్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తంచేసింది. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీమ్ రైసీ చిత్రం ముందు ఇరాన్ మహిళలు తమ కేశాలను కత్తిరించుకుంటున్న విడియోను ప్రదర్శించడం ఇరాన్ ప్రతిష్టను దిగజార్చడమేనని ప్రక టించింది. నెలరోజులక్రితమే ఈ విడియోను విడు దల చేసారు. ఈ నిరసనలను విడియోలో పొందుపరిచినవైనంపై ఇరాన్ విదేశాంగశాఖ తన నిరసనను భారత్‌కు తెలియజేసింది. అంతేకాకుండా నిర్వాహకులు ఈ విడియోను వెంటనే తొలగించాలని పదేపదే డిమాండ్‌చేసారని అంచనా. అయితే ఇరాన్‌లో మహిళలపట్ల అనుసరిస్తున్న ప్రభుత్వ వైఖ రిపై ఐక్యరాజ్యసమితిలోని మానవహక్కుల కమిటీ నిజనిర్ధారణ కమిటీ వేసేందుకు ప్రతి పాదించిన తీర్మానంపై ఓటు వేసేందుకు భారత్ వెనక్కి తగ్గింది.

## 16 గంటల ప్రయాణం తర్వాత టేకాఫ్ అయిన చోటే ల్యాండ్ అయిన విమానం!

**వెల్లింగ్టన్, ఫిబ్రవరి 17:** న్యూజిలాండ్, అమెరికా విమాన ప్రయాణికులకు వింత అనుభవం ఎదురైంది. అక్లాండ్ నుంచి న్యూయార్క్‌కు బయల్దేరిన విమానం ఒకటి సుదీర్ఘ ప్రయాణం తరువాత మళ్లీ బయల్దేరిన చోటుకే వచ్చింది. దిగాల్సి న విమానాశ్రయంలో చిన్నపాటి ప్రమాదం చోటు చేసుకోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఎయిర్ న్యూజిలాండ్‌కు చెందిన విమానం అక్లాండ్ నుంచి బయల్దేరింది. దాదాపు 8 గంటల పాటు ప్రయాణించిన అనంతరం మళ్లీ తిరుగు ప్రయాణమైంది. విమానం దిగాల్సి న న్యూయార్క్‌లోని జాన్ ఎఫ్ కెనడీ విమానాశ్రయంలో విద్యుదాఘాతం జరగడంతో ల్యాండ్ అవడానికి అనుమతి లభించలేదు. దీంతో తిరుగు ప్రయాణమై, విమానం బయలుదేరిన అక్లాండ్ విమానాశ్రయంలోనే ప్రయాణికులను దించింది. పాసింజర్స్‌కు ఈ విషయాన్ని ముందుగానే విమాన సిబ్బంది తెలియజేశారు. ఈ ఒక్క విమానమే కాదు సియోల్, రోమ్, మిలాన్ నుంచి కొన్ని విమానాలు సైతం తిరుగు ప్రయాణమయ్యాయి. మరికొన్ని విమానాలు అమెరికాలోని ఇతర విమానాశ్రయాల్లో ల్యాండ్ అయ్యాయి. న్యూజిలాండ్ విమాన ఘటనపై కొందరు ప్రయాణికులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. నవ్వాలో, ఏడవాలో అర్థం కావడం లేదు అని ఓ ప్రయాణికురాలు పేర్కొన్నారు. ఏముంది రోజంతా విమానంలో ప్రయాణించి ఇంటికొచ్చేశానంటూ మరో వ్యక్తి తన అనుభవాన్ని పంచుకున్నారు. గత నెల దుబాయ్, న్యూజిలాండ్ విమానంలోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. దాదాపు 13 గంటలు ప్రయాణించిన విమానం మళ్లీ బయల్దేరిన చోటుకే వచ్చింది.

## ఢిల్లీ మేయర్ ఎన్నిక సుప్రీంలో ఆప్‌కు భారీ విజయం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ఎన్నికల్లో గెలిచి కూడా మేయర్ ఎన్నికకు ఆటంకాలు ఎదుర్కొంటున్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ విజయం దక్కింది. నామినేటెడ్ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనడానికి వీల్లేదని సుప్రీంకోర్టు తీర్పు




వెలువరించింది. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నామినేట్ చేసిన పది మంది కౌన్సిలర్లను మేయర్ కోసం జరిగే ఓటింగ్‌కు ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్యశర్మ అనుమతించారు. ఈ తరుణంలో వాళ్లంతా బిజెపికే ఓటేస్తారని, సత్యశర్మ బిజెపి గనుక సొంత పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆప్ మొదటి నుంచి వాదిస్తోంది. పైగా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌యాక్ట్ 1957 ప్రకారం నామినేటెడ్ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనేందుకు అర్హతలేదని గుర్తు చేసింది. ఈ తరుణంలో మూడుసార్లు మేయర్ ఎన్నిక వాయిదా పడగా ఆప్ సుప్రీంను ఆశ్రయించింది. ఆప్ వాదనలతో ఏకీభవించిన సుప్రీంకోర్టు నామినేటెడ్ సభ్యులకు ఓటింగ్‌లో పాల్గొనే అర్హత లేదని స్పష్టం చేసింది. అంతేకాదు 24 గంటల్లో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికపై నోటిఫికేషన్ ఇవ్వాలని ఎన్నిక నిర్వహణ తేదీని కూడా స్పష్టంగా ప్రకటించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో ఢిల్లీ మేయర్ ఎన్నికపై ప్రతిష్టంభన తొలిగిపోయే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు సుప్రీం తీర్పుపై ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా జనవరి 6, జనవరి 24 తేదీల్లో, ఫిబ్రవరి 6 తేదీల్లో సభ్యుల ఆందోళన వల్ల నెలకొన్న గందరగోళం నేపథ్యంలో మూడుసార్లు మేయర్ ఎన్నిక వాయిదా పడింది.

ఢిల్లీ చరిత్రలోనే మేయర్ ఎన్నికల ఆలస్యం కావడం ఇదే తొలిసారి. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ఫలితాలు వెలువడిన నెలలోపే అదీ తొలి సెషన్‌లోనే జరిగిపోవాలి. అది జరుగుతూ వస్తోంది కూడా. కానీ, ఈ సారి ఆ ఆనవాయితీకి బ్రేక్ పడినట్లయింది. ఫలితాలు వెలువడి రెండు నెలలు గడుస్తున్నా ఇంకా మేయర్ ఎన్నికపై సస్పెన్షన్ కొనసాగుతోంది. ఢిల్లీ మేయర్‌ను ఎన్నికల్లో నెగ్గిన మున్సిపల్ కౌన్సిలర్లు, ఢిల్లీ పరిధిలోని ఏడుగురు లోక్‌సభ ఎంపిలు, ముగ్గురు రాజ్యసభ ఎంపిలు, వీళ్లతో పాటు ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేసే 14 మంది ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారు.

# బడ్జెట్ సమావేశాల్లో చెవిలో పువ్వులు

## చూడడానికి బాగుందని చెప్పిన సిఎం



**బెంగళూరు, ఫిబ్రవరి 17:** కర్ణా టకలో అధి కారంలో ఉన్న ముఖ్య మంత్రి బసవ రాజ్ బోమ్మయ్ 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను శుక్రవారం విధాన సౌధాలో ప్రవేశపెట్టారు. ఉదయం బెంగళూరులో ఓ ఆలయానికి వెళ్లిన బసవరాజ్ బోమ్మయ్ ప్రత్యేక పూజలు చేసి బడ్జెట్ పత్రాలు ఉన్న సూట్‌కేసు తీసుకుని నేరుగా విధాన సౌధకు వెళ్లారు. విధాన సౌధలో సిఎం బసవరాజ్ బోమ్మయ్ బడ్జెట్ ప్రవేశపెట్టడానికి సిద్ధం అయిన సమయంలో ఆ రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సిఎం సిద్ధరామయ్య చెవిలో ఆరంజ్ కలర్ పువ్వు పెట్టుకున్నారు. వెంటనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చెవిలో పూలు పెట్టుకున్నారు. ఈ సందర్భంలో సిద్ధరామయ్యను చూసిన కర్ణాటక సిఎం బసవరాజ్ బోమ్మయ్ చేసిన వ్యాఖ్యలతో ఓ పక్క నవ్వులు, మరో పక్క నిరసనలతో అసెంబ్లీ సమావేశంలో గందరగోళం నెలకొంది. సిఎం బసవరాజ్ బోమ్మయ్ ఎంట్రీతో అంత వరకు ఏదో చదువుకుంటూ కూర్చున్న సిద్ధరామయ్య వెంటనే పక్కన ఉన్న ఆరంజ్ కలర్ పువ్వు తీసుకుని చెవిలో పెట్టుకున్నారు. సిద్ధరామయ్యను షాలో అయిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ వారి చెవిలో పూలు పెట్టుకుని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్ సమావేశాలపై నిరసన వ్యక్తం చేసింది. సిద్ధరామయ్య తీరుతో సిఎం బసవరాజ్ బోమ్మయ్ నవ్వుకున్నారు. ఇంతకాలం కాంగ్రెస్ నాయకులు ప్రజలకు చెవిలో పువ్వుపెట్టారు. అందుకే ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ నాయకులకు చెవిలో పువ్వు పెట్టారు, త్వరలో జరగబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కు కన్నడిగులు కచ్చితంగా చెవిలో పువ్వు పెడుతారని, అందులో ఎలాంటి అనుమానం లేదని సిఎం బసవరాజ్ బొమ్మయ్ వ్యంగంగా అన్నారు.

కాంగ్రెస్ నాయకుల చెవిలో పూలు చూడముచ్చటగా ఉన్నాయని సిఎం బసవరాజ్ బోమ్మయ్ అన్నారు. సిఎం బసవరాజ్ బోమ్మయ్ వ్యాఖ్యలతో అంత వరకు సైలెంట్‌గా కూర్చున్న మాజీ సిఎం సిద్ధరామయ్య లేచి సిఎం మీద విరుచుకుపడ్డారు. మీరు 7 కోట్ల మంది కర్ణాటక ప్రజల చెవిలో పువ్వులు పెట్టారని, ఇంతకాలం ఇచ్చిన హామీలు ఇంత వరకు నెరవేర్చలేదని ఆరోపించారు. మీరు ప్రజల చెవిలో పువ్వుపెడితే మేము మా చెవిలో పువ్వులు పెట్టుకున్నామని సిద్ధరామయ్య అన్నారు. ఏమైనా కాంగ్రెస్ నాయకుల చెవిలో పువ్వులు భలే ఉన్నాయని బిజెపి ఎమ్మెల్యేలు కేకలు వెయ్యడంతో కొంతసేపు సభలో గందరగోళం నెలకొంది.



## చైనాకు క్షమాపణ చెప్పేదే లేదు

### అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** బెలూన్ కూల్చిన ఘటనలో చైనాకు క్షమాపణలు చెప్పే ఉద్దేశం లేదని, అలాగే తాను త్వరలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో మాట్లాడే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించారు. ఇటీవల అమెరికా గగనతలంపై ప్రయాణించిన ఓ చైనా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చివేసిన విషయం విదితమే. ఈ క్రమంలోనే బైడెన్ నోటి నుంచి ఈ కీలక వ్యాఖ్యలు వచ్చాయి. త్వరలో అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మాట్లాడతానని భావిస్తున్నాను. మేం సరికొత్త ప్రచ్ఛన్న యుద్ధాన్ని కోరుకోవడం లేదని, బెలూన్ కూల్చివేసిన విషయంలో క్షమాపణలు చెప్పే ఉద్దేశం లేదని, అమెరికా ప్రజల ప్రయోనాలు, భద్రతకే మా మొదటి ప్రాధాన్యం అని స్పష్టం చేశారు. అమెరికా గగనతలంపై ప్రయాణించిన ఓ చైనా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చివేయగా, అది వాతావరణ పరిశోధన కోసమే ప్రయోగించామని చైనా చెప్పింది. అది గూఢచర్య బెలూన్ అని విశ్వసించిన అమెరికా యుద్ధ విమానాన్ని పంపించి తమ దేశ తీరానికి సమీపంలోని అట్లాంటిక్ మహా సముద్రంలో కూల్చివేసింది. అది కూలిన ప్రదేశంలో సెన్సర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను గుర్తించినట్లు యుఎస్ వెల్లడించిన విషయం విదితమే.

## కలవరపెడుతున్న కొత్త కరోనా కేసులు ప్రపంచంలో 67.83 కోట్లకు పెరిగిన వైరస్‌బాధితులు

**జెనీవా, ఫిబ్రవరి 17:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ అక్కడక్కడా కనిపిస్తున్నాయి. కొత్తకేసులతోనే సర్వత్రా కలవరం వ్యక్తం అవుతోంది. ఇటీవలికాలంలో వెల్లువెత్తిన వేరియంట్లు, ఉపవేరియంట్లవల్లనే కొత్తకేసులు మళ్లీ పెరుగుతున్నట్లు సర్వేలు తెలువుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 67.83 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 67.88 లక్షలమంది చనిపోయారు. మరో 40,933 మంది పరిస్థితి ఆందో ళనగా ఉంది. రికవరీలు 65.09 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.56 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.12 లక్షలమంది చనిపోయారు. చమరో 6450 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.27 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.41 కోట్లకుపైగా కరోనా కేసులు వెలుగులోకి రాగా 16.06 లక్షలమంది చనిపోయారు. మరో 8066 మందిపరిస్థితి ఆందో ళనగా ఉంది. రికవరీలు 11.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.43 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో 21.38 కోట్లకు పైగా కరోనా బాధితులుంటే వారిలో 15.34 లక్షలమంది చనిపోయారు. మరో 15,580 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.83 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లకుపైగా ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు తేలింది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.78 కోట్లకుపైగా కరోనా బాధి తు ంలు ం టే వారిలో 13.49 లక్షల మంది చని పోయారు. మరో 10,218 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా 4,41,587 మందిపరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,562 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,60,734మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 25,936 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,30,856 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు ఈదేశాలునివేదికలు పంపించినట్లు తెలుస్తోంది.

**67.88 లక్షలకు చేరుకున్న మరణాలు**

# కాంగోలో మహిళలపై ఎం23 రెబెల్స్ లైంగిక దాడులు

## ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంచలన నివేదిక

**కిన్‌షాసా(కాంగో), ఫిబ్రవరి 17:** కాంగోలో ఎం23 తిరుగుబాటుదారులు తమ అదుపులోకి తీసుకున్న 60 మంది మహిళలు, బాలికలపై అత్యాచారాలుచేసినట్లు అమ్నెస్టీ ఇంటర్నేషనల్ శుక్రవారం ప్రకటించింది. మానవహక్కుల



సంస్థగాపనిచేస్తున్న అమ్నెస్టీ ఇందుకు సంబంధించి 35 మంది బాధితులనుంచి, ప్రత్యక్ష సాక్షులనుంచి ఈ వివరాలను సేకరించింది. అంతేకాకుండా వీటిని యుద్ధనేరాలుగా ప్రకటించింది. మానవత్వాన్ని విస్మరించి మరీ నేరాలకు పాల్పడినట్లు సంస్థ స్పష్టంచేసింది. కిషిసే నగరంలోనే ఎక్కువ ఇలా జరిగిందని, గోమా నగరానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో ఎం23 తిరుగుబాటు దారులు విచ్చలవిడిగా అకృత్యాలకు పాల్పడ్డారని అమ్నెస్టీ ప్రకటించింది. 2021 నుంచి కూడా ఎం23 రెబెల్స్ ఉత్తర కివు ప్రావిన్స్‌లోని ప్రాదేశిక లోయప్రాంతాలను స్వాధీనంచేసుకుని అరచాకాలకు పాల్పడుతుండటంతో వందలు వేలాదిమంది ఇళ్లనుంచి పరారయ్యారు. తుత్సి నేతృత్వంలోని గ్రూప్‌ను ఎం23గా పేర్కొంటున్నారు. ఎం23 అంటే మార్చి 23 ఉద్యమం అని షార్ట్‌కట్‌లో ఎం23 అని పిలుస్తున్నారు. 2021 నవంబరువరకూ నిస్తేజంగా ఉన్న ఈ సంస్థ మళ్లీ తెరపైకి వచ్చింది. తమ ఫైటర్లను ఆర్మీలోకి చేర్చుకోవడంలో కాంగో ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మఇరించిందని వారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వదళాలపై కొన్ని చోట్ల విజయాలను కూడా సొంతంచేసుకుంది. కాంగో ఈ దాడులు అరాచకాలపై స్పందిస్తూ పొరుగుననే ఉన్న చిన్నదేశం రువాండా ఈ గ్రూపునకు మద్దతిస్తోందని తెలిపారు. అంతేకాకుండా గతవారంలోనే ఈరెబెల్స్ 171 మంది పౌరులకు మరణశిక్ష విధించారని, 27 మంది మహిళలు, బాలికలపై అత్యాచారాలకు పాల్పడినట్లు ఐక్యరాజ్యసమితి కూడా ప్రకటించింది. తాజాగా మరో నివేదిక విడుదలచేసిన అమ్నెస్టీ ఇప్పటివరకూ ఈ రెబెల్స్ 66 మంది మహిళలు బాలికలపై లైంగిక దాడిక ఇపాల్పడినట్లు తెలిపారు. ఇంటింటికీ వెళ్లి రెబెల్స్ ప్రతి పురుషుడిని చంపివేసారని, మహిళలను తమ వెంట లాక్కెళ్లి నిర్బంధించి లైంగిక దాడులకు పాల్పడ్డారని కొన్నిసార్లు సామూహిక లైంగిక దాడులకు సైతం తెగబడినట్లు అమ్నెస్టీ వివరించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 156

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,84,658

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 156 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,84,658 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52, 039మంది కోలుకోగా 1862మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,757కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,346కి చేరగా,79,88,833 మంది వరకు కోలుకున్నారు. 1,48, 421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,268కి చేరింది.అందులో 67,57,431మంది కోలుకున్నారు.71,580మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,322చేరింది. అందులో 40,32,865మంది కోలుకున్నారు.40,310మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,750కి చేరింది.అందులో 35,56,659 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## జమ్మూ కాశ్మీర్ ఘజ్నవి ఫోర్స్ (జెకెజిఎఫ్)ను నిషేధించిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** లష్కరే తాయిబా, జైషే మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థల శ్రేణులతో రూపుదిద్దుకున్న జమ్మూ కాశ్మీర్ ఘజ్నవి ఫోర్స్ (జెకెజిఎఫ్)ను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం నిషేధించింది. ఈ మేరకు కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఉగ్ర సంస్థ.. జెకెజిఎఫ్ భద్రతా దళాలకు అదేపనిగా బెదిరింపులకు పాల్పడడమేకాకుండా జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్ర దాడులకు దిగుతున్నదని హోమ్‌మంత్రిత్వ శాఖ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నది. అలాగే నార్కోటిక్స్, ఆయుధాలను స్మగ్లింగ్ చేయడంతోపాటు చొరబాటుదారులకు ఊతం ఇస్తున్నట్లు తేలిందన్నారు. అంతేకాకుండా ఈ జెకెజిఎఫ్ ఉగ్రవాద సంస్థ వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేయడమే కాకుండా ఉగ్రవాద సంస్థల్లో చేరేలా జమ్మూ కాశ్మీర్ ప్రజలను రెచ్చ గొడుతున్నది. దాంతో జెకెజిఎఫ్‌ను చట్టవ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం ప్రకారం ఉగ్రవాద సంస్థను నిర్ధారిస్తూ నిషేధం విధిస్తున్నట్లు హోమ్‌మంత్రిత్వ శాఖ ఆ ప్రకటనలో పేర్కొన్నది.

## పదికోట్ల స్వయంసహాయక బృందాల ఏర్పాటు లక్ష్యం కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి గిరిరాజ్‌సింగ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** కేంద్ర ప్రభుత్వం 2024 నాటికి దేశవ్యాప్తంగా 10 కోట్ల స్వయం సహాయక బృందాలను ఏర్పాటుచేసే లక్ష్యంతో ఉందని కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ వెల్లడించారు. 2014 లో బిజెపి అధికారంలోకి వచ్చే నాటికి ఈ స్వయంసహాయక బృందాల మహిళలు కేవలం 2.35 కోట్లు మాత్రమే ఉన్నారని, ఆ తర్వాత ప్రస్తుతం తొమ్మిది కోట్లకు పెరిగిందని అన్నారు. ఎస్‌హెచ్‌జిలు రూపొందించిన ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెట్ కల్పించేందుకుగాను మీషో తో ఒప్పందం జరిగిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. దీన్‌దయాల్ అంత్యోదయ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌కింద ఈ ఒప్పందం జరిగింది. స్వయం సహాయకబృందాల్లో ఉన్న ప్రతి మహిళ కూడా సాలీనా లక్షరూపాయలు ఆదాయం సంపాదించుకునేవిధంగా టార్గెట్ విధించినట్లు తెలిపారు. ప్రస్తుతం తొమ్మిది



కోట్ల లబ్ధిదారుల్లో కేవలం 20శాతం మందికి మాత్రమే ఆదాయ వనరులు అందుతున్నాయి. ఈకామర్స్ సంస్థలతో ఒప్పందాలవల్ల ఎస్‌హెచ్‌జిలకు రాబడులు పెరుగుతాయని అందువల్లనే వీటితో టైఅప్ పెడుతున్నట్లు తెలిపారు. 2014 నాటికి స్వయం సహాయకబృందాలకు 80వేల కోట్ల రూపాయలు రుణాలు అందించామని, ప్రస్తుతం 6.25 లక్షల కోట్లకుపెరిగాయని అన్నారు. అయితే వీటిలో నిరర్థక ఆస్తులుగ ఆమారినవి కేవలం 2.08శాతం మాత్రమేనని ఎన్‌పిఎలను ఒకటిశాతంకంటే దిగువకు తగ్గించేందుకు కృషిచేస్తున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు.

# గుజరాత్‌లో 111 అడుగుల ఎత్తైన శివుని విగ్రహం

## నేడు ప్రారంభించనున్న సిఎం భూపేంద్ర పటేల్

**గాంధీనగర్, ఫిబ్రవరి 17:** గుజరాత్ రాష్ట్రంలోని వడోదరలోని ప్రసిద్ధ సుర్‌సాగర్ సరస్సు మధ్యలో 12 కోట్ల రూపాయల ఖరీదైన 17.5 కేజీల బంగారుపూతతో ఏర్పాటు చేసిన 111 అడుగుల ఎత్తైన శివుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. లోని మంజల్‌పూర్ ఎమ్మెల్యే యోగేష్ పటేల్ ఆధ్వర్యంలోని సత్యం శివం సుందరం సమితి అనే ట్రస్ట్ ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. 1996లో ప్రారంభమైన ఈ విగ్రహ పనులు 2002లో పూర్తయ్యాయి. అయితే ఈ విగ్రహాన్ని అప్పుడు బంగారుపూతతో ఏర్పాటు చేయలేదు. రాగితో ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం 2012లో ప్రజలకు అంకితం చేసిన 15 ఏళ్ల తరువాత ఈ విగ్రహానికి బంగారుపూత వేయాలని స్వర్ణసంకల్ప్ ఫౌండేషన్‌కి ఓ ఆలోచన వచ్చింది. అయితే ఇది అసాధ్యం అని అప్పుడు ఎమ్మెల్యే యోగేష్ పటేల్ అన్నారు. అయితే చివరికి దీనికి బంగారుపూతకి అంగీకరించారు. దీనికోసం ఈ ఫౌండేషన్‌కి ప్రజల నుంచి విరాళాలు కూడా వచ్చాయి. 17.5 కేజీల బంగారాన్ని విగ్రహానికి పూతకోసం వినియోగించిన విషయాన్ని ఎమ్మెల్యే పటేల్ తాజాగా బయటపెట్టారు. ఆ బంగారుపూతకి రూ.12కోట్లు ఖర్చు అయిందన్నారు. వడోదరలో ఏటా నిర్వహించే శివుడి ఊరేగింపు సుర్‌సాగర్ దగ్గర ముగుస్తుంది. అప్పుడు విగ్రహం దగ్గర హారతి ఇవ్వబడుతుంది. బంగారు పూతతో ఏర్పాటు చేసిన 111 అడుగుల శివుని విగ్రహాన్ని మహాశివరాత్రి సందర్భంగా అధికారికంగా వడోదరకి అంకితం చేయనున్నారు సిఎం భూపేంద్ర పటేల్.



## నా కూతురి పేరు మరెవరికీ ఉండొద్దు: కిమ్ హుకుం

**ప్యాంగాంగ్, ఫిబ్రవరి 17:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ అంటే ప్రపంచ దేశాలే కాదు సొంత ప్రజలు కూడా భయపడుతారు. ఆయన నిర్ణయాలు అలా ఉంటాయి. తాజాగా కిమ్ ప్రభుత్వం విధించిన కొత్త ఆంక్షలు ఉత్తరకొరియాలో కొంతమంది అమ్మాయిలు, మహిళలకు ఇబ్బందికరంగా మారాయి. కిమ్ కూతురు 'జు ఏ' పేరు దేశంలో మరెవరికీ ఉండొద్దని, అలాంటి పేరు ఎవరికి ఉన్నా..వారు వెంటనే మార్చుకుని వేరే పేరు పెట్టుకోవాలని కిమ్ ప్రజలకు హుకుం జారీ చేశారు.'జు ఏ' అనే పేరుతో ఉన్న మహిళతో పాటు, అదే పేరు పెట్టుకున్న 12యేళ్ల చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం నోటీసులు పంపింది. వెంటనే పేర్లు మార్చుకోవాలని సూచించింది. జనన ధ్రువీకరణ పత్రం కూడా మార్చుకోవాలని స్పష్టం చేసింది. దీంతో జు ఏ పేరు ఉన్న వారు మాకేంజీ బాధ..అనుకుంటున్నారు. గత్యంతరం లేక పేరు మార్చుకుంటున్నారు. కిమ్ కూతురు జు ఏ కొద్ది రోజులుగా తండ్రితో పాటు ముఖ్య కార్యక్రమాలకు హాజరవుతున్నారు. దీంతో కిమ్ తర్వాత ఉత్తరకొరియాను పాలించబోయేది ఆమే అని జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఉత్తరకొరియాలో ప్రజలు పేర్లు మార్చుకోవాలని అధినేతలు హుకుం జారీచేయడం ఇది తొలిసారేం కాదు. కిమ్11-సంగ్ పాలనలో కూడా ప్రజలు ఆయన పేరును పెట్టుకోకూడదనే రూల్ ఉండేది. కిమ్ జోంగ్ ఉన్ అధికారం చేపట్టాక కూడా తన పేరుతో పాటు, తన భార్య పేరు సోల్-జు పేరు ఎవరికీ ఉండొద్దని నిబంధన తీసుకొచ్చారు. అప్పటికే ఆ పేరు ఉన్నవారు మార్చుకోవాలని తేల్చి చెప్పారు.



## మహారాష్ట్ర ఎమ్మెల్యేల అనర్హత కేసు ఉద్ధవ్ థాక్రే వర్గానికి సుప్రీంలో షాక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** నబం రెబియా తీర్పును పునఃపరిశీలన కోసం ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి పంపాలన్న శివసేన థాక్రే వర్గం విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. మహారాష్ట్ర రాజకీయ సంక్షోభం నిజానిజాల గురించి తెలుసుకోకుండా పునఃపరీశీలనకు పంపలేమని చెప్పింది. శివసేన థాక్రే, ఏక్‌నాథ్ షిండే వర్గం మధ్య విభేదాల గురించి ఫిబ్రవరి 21న విచారణ చేపడతామని శుక్రవారం పేర్కొంది. ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు సంబంధించి అసెంబ్లీ స్పీకర్‌కున్న అధికారాలపై అరుణాచల్ ప్రదేశ్‌లోని నబం రెబియా కేసులో 2016లో సుప్రీం తీర్పు చెప్పింది. ఈ తీర్పు ప్రకారం శాసనసభ స్పీకర్‌ను తొలగించిన నిర్ణయం సభలో పెండింగ్‌లో ఉన్న సమయంలో ఎమ్మెల్యేలపై అనర్హత వేలు వేసే అధికారం సభాపతికి ఉండదు.



దీని ఆధారంగా తమపై స్పీకర్ వేసిన అనర్హత వేటు చెల్లదని ఉద్ధవ్ థాక్రేపై తిరుగుబాటు చేసిన షిండే వర్గం ఎమ్మెల్యేలు వాదించారు. దీంతో న్యాయస్థానం వారికి అనుకూలంగా తీర్పునిచ్చింది. అయితే దీన్ని థాక్రే వర్గం సవాల్ చేసింది. రెబియా కేసులో తీర్పును పునఃసమీక్షించాలని, విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని కోరింది. కానీ సుప్రీంకోర్టు ఇందుకు నిరాకరించింది. కేసు యోగ్యతలు తెలుసుకోకుండా అలాంటి సూచన చేయలేమని స్పష్టం చేసింది.



# అనపర్తిలో ఇదేం కర్మ కార్యక్రమానికి చంద్రబాబు



**అనపర్తి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :-**
బిక్కవోలు మండలం బలభద్రపురం నుండి అనపర్తి సభా వేదిక వరకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పోలీసులు అడ్డుకోవడంతో సుమారు 8 కిలో మీటర్లు అధిక సంఖ్యలో టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానుల మధ్య చేరుకున్నారు.అడుగడుగునా చంద్రబాబు, పార్టీ శ్రేణులను పోలీసులు అడ్డుకోవడంతో దారి పొడవున వ్యక్తిగత పరిస్థితి నెలకొంది. ఒక సందర్భంలో పోలీస్ వ్యాన పై రాళ్లు విసరడంతో అద్దం పగిలిపోయింది.అన్ని అడ్డంకులు దాటుకుని చంద్రబాబు అనపర్తి వేదికకు చేరుకోవడం జరిగింది. :శుక్రవారం స్థానిక దేవి చౌక్ సెంటర్లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ దేశంలో ఉన్న అందరి ముఖ్యమంత్రుల కంటే అధిక ధనవంతుడు జగన్ రెడ్డి అని కులాలు, మతాలు, ప్రాంతాలు మధ్య చిచ్చు పెట్టి చలి కాచుకోవడం వీరికి బాగా అలవాటైపోయిందని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మా ఇంటికి నమ్మకం నువ్వే జగన్ అంటూ వస్తున్నాడు అలా వస్తే మా దరిద్రం నువ్వే జగన్ అని ప్రతి ఒక్కరూ చెప్పాలని చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. 2019 ఎన్నికల్లోనే 370 కోట్లు ఆస్తులున్నట్లు జగన్మోహన్ రెడ్డి అఫిడవిట్ లో చూపించాడని అటువంటి జగన్ పేదల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని చంద్రబాబు అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుకు రూ. 5 వేలు నుండి10 వేల వరకు ఇచ్చేందుకు ఇప్పటినుండే ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధానిగా అమరావతికి మద్దతి ఇచ్చి ఇప్పుడు మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల నాటకం ఆడుతున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై చంద్రబాబు విరుచుకుపడ్డారు. జీవో నెంబర్ 1తో నన్ను కట్టడి చేయడానికి ప్రయత్నించి విఫలం అవడం జరిగిందని ఇటువంటి అరాచక పాలన కు ప్రజల చరమ గీతం పాడాలని మాజీ సీఎం పిలుపునిచ్చారు.

## సీఎస్ఆర్ నిధులతో గోడి గురుకులాల్లో
# సమస్యల పరిష్కారం..
### కలెక్టర్ హిమాన్షు శుక్లా



**అల్లవరం, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త:**
గోడి గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర, బాలికల గురుకుల పాఠశాలలను ఒక ప్రామాణికమైన నాణ్యమైన విద్యను అందించే గురుకుల పాఠశాలుగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శు క్లా పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గోడి గ్రామంలోని రెండు గురుకుల పాఠశాలను అధికారుల బృందంతో పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో లోపాలు ఉన్నాయని ఫిర్యాదులు రావడంతో పాఠశాలలను సందర్శించి ఆ యొక్క లోపాలను పరిశీలించడం జరిగిందన్నారు. కెయిర్న్ ఎనర్జీ వారు సమకూర్చిన సి ఎస్ ఆర్ నిధులతో బాలుర గురుకులానికి రూ.18 లక్షలతో బాలికల గురుకులంరూ 18 లక్షలతో, రూ 36 లక్షలతో క్లాస్ రూమ్ లో డార్మెటరీ, కిచెన్,గ్రౌండ్ వర్క్ ల రిపేర్లు జరుగుతున్నట్లు వెల్లడించారు. ఈ పాఠశాలలో 540 మంది బాలురు విద్యాభ్యాసం చేస్తున్నట్లు తెలిపారు. మనబడి నాడు నేడు మొదటి దశలో రూ 22 లక్షల రూపాయలు వీటికి కేటాయించడం జరిగిందని అయినా నిధులు సరిపోని కారణంగా మరో రూ 50 లక్షల నిధుల కొరకు మనబడి నాడు నేడు రెండో దశలో ప్రతిపాదించడం జరిగిందని ఈ నిధులు కూడా సరిపోవని మొత్తంగా రూ.కోటి రూపాయలు ఈ పాఠశాలలకు అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. మరుగుదొడ్లు డ్రైనేజీ వ్యవస్థ తదితర రిపేర్లు ఉన్నాయని పాఠశాల ఇంకా మెరుగ్గా ఉండేం దుకు స్టోరేజ్, డోర్లు మార్పిడి సిసి రోడ్లు డ్రైనేజీ వంటి అవసరాలు ఉన్నాయన్నారు. ఒక స్వచ్ఛంద సంస్థ సహకారంతో త్వరలో అదనపు డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ యొక్క పనులు ఏప్రిల్ లో ప్రారంభమవుతాయని రాబోయే రోజులలో ఈ గురుకుల పాఠశాల లను ఒక ప్రామాణిక నాణ్యమైన విద్యను అందించే గురుకుల పాఠశాలలుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ పాఠ శాలలో ఎంతో మంది వెనుకబడిన విద్యార్థులు అభ్యసించుచున్నారని వారి ఉజ్వల భవిష్యత్తు కొరకు అన్ని విధాలుగా ఈ గురుకులాలను తీర్చిదిద్దేం దుకు చర్యలు చేపడతామన్నారు .గతంలో సర్వ శిక్ష అభియాన్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా రిపేర్లు చేపట్టే వారని, ప్రస్తుతం పంచాయితీరాజ్ ఇంజనీర్ విభాగం ద్వారా ఈ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. బాల బాలికల ఆరోగ్య భద్రత ఆరోగ్య పరిరక్షణకై ఈ గురుకుల పాఠశాలలో వచ్చేవార%శీ% నుండి స్థానికంగా పాఠశాలలోనే 104 సంచార వైద్యశాల బృందం ద్వారా మొత్తం పిల్లలను స్క్రీనింగ్ చేసి అవసరమైన బాలబాలికలకు రిఫరల్ వైద్యం అందించి ఫాలోఅప్ వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. తొలుత ఆయన బాలికల గురుకుల పాఠశాలలో తరగతిస్థాయి తగిన కనీస విద్యా ప్రమాణాలు మరియు నేర్చుకున్న పాఠ్యాంశాల పట్ల ఏ మేరకు అవగాహన పెంపొందించుకున్నది బోర్డుపై ఫార్ములాలు రాసి పిల్లల ద్వారా సమాధానాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో వసంతరాయుడు డిఐఓ మురళీకృష్ణ తహసిల్దార్ ఎస్ ఎస్ ఎస్ ప్రసాద్ పంచాయతీరాజ్ ఈ ఈ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## కుల మత ప్రాంత విభేదాలు లేకుండా..
# సైనికుల్లా పనిచేయాలి



- జగన్ రౌడీరాజ్యం ప్రభుత్వానికి చరమగీతం పాడాలి
- సైకోకు భయభ్రాంతులు చెందుతున్న అధికారులు
- టిడిపి లో చేరిన మహాసేన రాజేష్
- మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**సామర్లకోట/గండేపల్లి ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):**
కుల,మత, ప్రాంత విభేదాలు లేకుండా టిడిపి నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల

తరువాయి 7లో..



# మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం

### ఇ-ఆలస్యంగా తెలుగులో వచ్చిన వైనం
### నిందితులను అరెస్టు చేసిన పోలీసులు



**కాట్రేనికోన ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:**
అభం శుభం తెలియని ఒక మైనర్ బాలికపై ఐదుగురు యువకులు మానభంగానికి తెగబడ్డారు ప్రాణాలతో బయటపడ్డ అభాగ్యురాలు విషయాన్ని తండ్రి దృష్టికి తీసుకెళ్లడంతో సదరు యువకులను నిలదీశాడు దీంతో కొంతమంది గ్రామ పెద్దలు ఈ విషయాన్ని ఇంతటితో మర్చిపో ఎందుకు నష్టపరిహారంగా లక్ష రూపాయలు ముట్టజెప్పుతారు ఎటువంటి కేసు పెట్టొద్దని ఆ నిర్భాగ్యురాలిని బెదిరించారు దీనికి సంబంధించి సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా జరగడంతో గురువారం అమలాపురం డిఎస్పి మాధవరెడ్డి ముమ్మిడివరం సిఐ జానకిరామ్ లు చిర్రయానం గ్రామానికి చేరుకుని జరిగిన సంఘటనపై విచారణ ప్రారంభించారు. ఈనెల ఆరో తేదీ మధ్యాహ్నం ఈ గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలిక బట్టలు ఉతకడానికి సముద్రం చెంతన ఉన్న బావి దగ్గరికి వెళ్ళింది అదే సమయంలో సమీపంలో సరుగుడు తోటలో మద్యం సేవిస్తున్న చిర్ర యానం సర్పంచ్ కుమారుడు మరో నలుగురు యువకులు కలిసి ఆమెను సరుగుడు తోటలోకి బలవంతంగా తీసుకెళ్లి అత్యాచారం చేశారు తన కూతురు ఎంతసేపటికి రాకపోవటంతో బాధితురాలు తండ్రి ఆ ప్రాంతానికి చేరుకోవడంతో నిందితులు పరారయ్యారు జరిగిన విషయాన్ని ఆమె తండ్రికి వివరించింది దీంతో గ్రామంలో తగువు పెట్టడంతో కొంతమంది పెద్దలు ఈ విషయాన్ని ఇంతటితో మర్చిపోవాలని ఎందుకు గాను లక్ష రూపాయలు ఇస్తారని బాధితురాలు తండ్రిని బెదిరించారు దీంతో డబ్బులు తీసుకోవడానికి అతడు నిరాకరించడంతోపాటు పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడానికి ప్రయత్నం చేయగా సదరు పెద్దలు ఆ కుటుంబాన్ని బయటకు రాకుండా నిర్బంధించినట్లు సోషల్ మీడియాలో వార్తలు రావడంతో పోలీసులు విచారణ ప్రారంభించారు. నిందితులపై కేసునమోదు:ఓలేటితేజ ,ఓలేటితులసీరావు ,మల్లాడి వంశీ ,ఓలేటి ధర్మరాజు,అర్థాని సత్తిపండులపై ఫోక్సో చట్ట ప్రకారం నిందితులపై కేసు నమోదు చేసినట్లు కాట్రేనికోన ఎస్సై టి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర మహిళా కమిషన్ సీరియస్: మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ స్పందించారు నిందితులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదలకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె జిల్లా ఎస్పీకు సూచించారు.

## వైభవంగా శ్రీ మద్విరాట్ పోతులూరి
# వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం

**రాజమహేంద్రవరం ఫిబ్రవరి 17, ప్రభాతవార్త బ్యూరో**
ఆలమూరు మండలం పెదపళ్ళ గ్రామంలో గురువారం రాత్రి అత్యంత వైభవంగా శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం జరిగింది.స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆలయ ఆవరణలో పెదపళ్ళ గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కే.రాంబాబు,ప్రధాన కార్యదర్శి వేల్పూరి రామాచారి,కమిటీ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామానికి చెందిన కే.వెంకన్నబాబు దంపతులు పూజాది కార్యక్రమంలో కూర్చుని పాల్గొన్నారు. అనంతరం పెదపళ్ల గ్రామానికి చెందిన అర్చకులు పుల్లేటికుర్తి శ్రీను మంత్రోచ్చారణల మధ్య జొన్నాడ గ్రామానికి చెందిన నెల్లూరి రాజేష్,(నవ జనార్ధన స్వామి వారి ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్) విజయలక్ష్మి దంపతులుచే ప్రత్యేక పూజలునడుమ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ పెద్దలు సిహెచ్.శ్రీను, ఎం.త్రిమూర్తులు, ఏ.శ్రీను, వి.రమణ,పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విశ్వబ్రాహ్మణ సంఘం భక్తులు విచ్చేసి ఈ కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.



## కబ్జాదారుల కోరల నుండి
# మా భూమిని రక్షించండి...




**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 17,(ప్రభాతవార్త):**
రూరల్ నియోజవర్గం గుడారిగుంట లో సర్వేనెంబర్ 220/ 3 నందు ఉన్న ఎకరం భూమిని కబ్జా కోరలు నుండి రక్షించాలని సర్పవరం పోలీస్ స్టేషన్ ను బాధితులు ఆశ్రయించారు. కబ్జాకు గురవుతున్న తమ భూమిని కాపాడాలని , తమ పూర్వీకులు సంపాదించిన భూమిలో తన కుటుంబ సభ్యులతో స్వేచ్ఛగా జీవించే అవకాశం, రక్షణ కల్పించాలని సూరంపూడి మారిశెట్టి కోరారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుడారి గుంట 70వ బ్లాకులో సర్వే నంబర్220/3 లో ఎకరం 85సెంట్లు తమకు చెందిన భూమి ఉందని, ఐతే సదరు భూమిని డానియల్ స్టాన్లీ అనే వ్యక్తి,అతని అనుచరులు ఆక్రమించేందుకు కుట్ర పన్నుతున్నారని వారిపై కూడా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు.అలాగే కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ వారు సదరు భూమి కార్పొరేషన్కు చెందినదని మాకు సంబంధం లేదని బెదిరించగా తాము ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశామన్నారు. కోర్టు వారు పరిశీలించి కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ వారిని సదరు స్థలం జోలికి వెళ్లొద్దని ఇండిషన్ ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. అయితే సర్పవరం సిఐ కి కోర్టు వారు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చిన పత్రాన్ని చూపించి తమ స్థలానికి రక్షణ కల్పించాలని కోరిన కూడా తాస్సారం చేస్తు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. సదరు విషయంపై సర్పవరం సిఐ మురళీకృష్ణ ను వివరణ కోరగా సదరు స్థలానికి కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ నుండి సర్వే రిపోర్ట్ తీసుకురమ్మని చెప్పడం జరిగిందని, ఆ రిపోర్ట్ ప్రకారం తాము చర్యలు తీసుకోవడం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఇళ్ళ నిర్మాణాలలో ఉగాది నాటికి
# నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి
### గృహనిర్మాణ, పంచాయితీరాజ్ అధికారుల సమీక్షా సమావేశం లో కలెక్టర్ శుక్లా ఆదేశం.




**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త.**
ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇళ్లు నిర్మాణాలను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతం చేసి ఉగాది నాటికి పూర్తి చేయాలని గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్ల ను కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో శుక్రవారం గృహ నిర్మాణ సంస్థ, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలెక్టర్ శుక్లా అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది నాటికి 8,600 గృహాలు పూర్తి చేయాల్సి ఉండగా కేవలం 56% మాత్రమే పూర్తయిందని మిగిలిన లక్ష్యాలను ఉగాది నాటి చేరుకోవాలని ఆదేశించారు. బిబిఎల్ స్థాయిలో ఉన్న గృహాలు బిఎల్ స్థాయికి, ఆర్ యల్ స్థాయిలో ఉన్న గృహాలు రూఫ్ లెవెల్ స్థాయికి, ఆర్సి స్థాయిలో ఉన్న గృహాల నిర్మాణాలు మార్చి 10 నాటికి పూర్తి చేయలన్నారు. గృహ నిర్మాణాలు కొరకు తాపీ మేస్త్రిలను మాత్రమే నియమించి పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. జగనన్న కాలనీలలో అనర్హులు ఉన్నట్లయితే పట్టా రద్దుచేసి ఆ స్థలాన్ని 90 రోజుల్లో ఇంటి స్థలం కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పంచాయితీరాజ్ విభాగం కాలనీలలో లేవిలి%శీ%గ్ పనులు, మౌలిక వసతుల కల్పన అంశాలలో అన్ని ప్రక్రియలు వేగవంతం చేస్తూ లబ్ధిదారులు త్వరిత గతిన గృహాలు నిర్మించుకునేందుకు సహకరించాలన్నారు. నాలుగు పురపాలక సంఘాల్లో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని పురపాలక సంఘ కమిషనర్లను కలెక్టర్ శుక్లా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ ఇ చంటిబాబు, గృహ నిర్మాణ సంస్థ పిడి ఎం బాబురావు, ఈ ఈ శ్రీనివాసు, మున్సిపల్ కమిషనర్లు విఐపి నాయుడు, కే శ్రీకాంత్ రెడ్డి, లోవరాజు, పంచాయితీరాజ్ గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలను
# పెంచుకోవాలి
### వీసీ ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు



**రాజానగరం ఫిబ్రవరి 17 (ప్రభాత వార్త)**
విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో రిసెంట్ ట్రెండ్స్ ఇన్ వైర్ లెస్ కమ్యూనికేషన్ అనే అంశంపై సెమినార్ మరియు ఈఐఈ విభాగం ఆధ్వర్యంలో డిజైన్ అండ్ కంట్రోల్ సిస్టమ్ యూజింగ్ లాబ్ వ్యూ అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు హాజరై ఉపన్యసించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ యువత ఎక్కువ కలిగిన దేశం భారతదేశమని, యువశక్తిని సమర్థవంతంగా ఉపయోగించుకుటూ నూతన ఆవిష్కరణలు చేపట్టాలని అన్నారు. సాంకేతికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన జర్మనీ యూనివర్సిటీలలో ఆంధ్రప్రదేశ్ నుండి వెళ్ళిన విద్యార్థులు అధికంగా ఉంటున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో ఇంజనీరింగ్ విద్యలో రాణిస్తూ వినూత్న ప్రయోగాలను చేయాలన్నారు.అనంతరం ఇంటర్న్ షిప్ లో ప్రతిభ కనపరచిన విద్యార్థులు మౌనిక, ఉమమహేశ్వరిలకు వీసీ సర్టిఫికెట్టులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.వి.పెర్సిస్, ఈసీ మెంబర్ డా.బి.జగన్మోనరెడ్డి, కన్వీనర్స్ బి.సుధకిరణ్, జె.హనుమంతు మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి విస్తృత ఏర్పాట్లు

## భారీగా భక్తులు వచ్చే అవకాశం

**పిఠాపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పిఠాపురం పాదగయ క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా విస్తృత ఏర్పాట్లు ఆలయ కమిటీసభ్యులు, అధికారులు చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చి పాదగయ పుష్కరిణిలో స్థానాలు ఆచరించి స్వామి అమ్మవారి దర్శించుకుంటారు. ఆలయ నిర్వహణ అధికారి వడ్డీ శ్రీనివాసరావు ,ఆలయ కమిటీ చైర్మన్ ఆగంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆలయంలో భక్తులు దర్శించుకునేందుకు క్యూలైన్లు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శని త్రయోదశి మాస శివరాత్రి మహాశివరాత్రి ఒకే రోజు రావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరిస్తారు. వృద్ధులకు వికలాంగులకు ప్రత్యేక క్యూ లైన్లు, చిన్నారులకు పాలు సరఫరా, భక్తులకు ప్రసాద వితరణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంద చేసేందుకు ఏర్పాట్లు చేశారు .శుక్రవారం ద్వాదశి స్వామివారికి అభిషేకము శ్రీ అమ్మవారికి కుంకుమార్చన సహస్ర చామంతి పూజ నిర్వహించారు. అనంతరం స్వామివారిని గ్రామోత్సవం చేపట్టారు రాత్రి ఆలయం వద్ద పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాదగయ పుష్కరిణి ఆలయ గోపురాలు చుట్టూ కళ్ళు మెలిమెట్లు కొలిపే విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు.



# శివరాత్రి ప్రాశస్త్యం విశిష్టత

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త.**

స్టానిక సి వి రామన్ స్కూల్ నందు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఓం శాంతి బ్రహ్మకుమారి శ్రీదేవి ఆధ్వర్యంలో కుమారి గాయత్రి ఆధ్యాత్మిక ప్రభోధనలలో భాగంగా మహా శివరాత్రి ప్రాశస్త్యం విశిష్టతను అంశంగా తీసుకుని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఆర్.వేణుగోపాల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ వైస్ ప్రిన్సిపాల్ పెద్దిరాజు సత్యకుమార్, ఈ కార్యక్రమంలో శివలింగం తయారు చేసిన శిల్పి బి.ఎన్ ఎస్ ప్రసాద్ కై అభినందనలు తెలిపారు.

# బాధితుడికి చెక్కు అందవేత

రాష్ట్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు ,ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ కొప్పికుంట గ్రామంలో ఇటీవలప్రమాదానికి గురైన మట్టపర్తి వెంకటరమణ క్రియాశీలక సభ్యత్వం ఉన్నందున 35 వేల రూపాయలు చెక్కును పితాని బాలకృష్ణ చేతుల మీదుగా అందజేశారు



# వైసీపీలోకి సత్తిబాబు

**అల్లవరం, పిబ్రవరి 17, ప్రభాత వార్త:**

అల్లవరం మండలం గోడితిప్ప గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు మేడిద సత్తిబాబు ఆ పార్టీని వీడి వైసీపీ లో చేరారు. శుక్రవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ సమక్షంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ సత్తిబాబు కు అభినందనలు తెలిపారు. ఆయన వెంట తుట్టెపు బాబీ, దేవరపల్లి నరేష్ లు ఉన్నారు.



# నైపుణ్యంతోనే రాణింపు...

## బయోటెక్ నిపుణులు డాక్టర్ వాడ్రేవు

**అమలాపురం, పిబ్రవరి 17,ప్రభాతవార్త**

విద్యతో పాటు నైపుణ్యాభి వృద్ధి కూడా అత్యంత కీలకమైన అంశమని ప్రముఖ బయోటెక్నిక్ నిపుణులు, భారత బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ డైరెక్టర్ డాక్టర్ వాడ్రేవు కృష్ణమోహన్ అన్నారు.ప్రత్యేక ఆహ్వానంపై స్థానిక ఎస్ కే బి ఆర్ కాలేజీని సందర్శించిన ఆయన విధ్యార్థుల తో మాట్లాడుతూ నైపుణ్యంతో రాణింపు సాధ్యం అన్నారు. బయోటెక్ డిగ్రీ మరియు పీజీ విద్యార్థులకు బయోటెక్ పరిశ్రమల ఆధునిక విధానాలపై అవగాహన కల్పించారు.భారతదేశంలోని ప్రజల్ని మరీ ముఖ్యంగా యువకుల ప్రతిభ, పాటవాలకు కొదవలేదని ఆ సామర్థ్యాన్ని గుర్తించి దానికి పదును పెట్టడం ద్వారా సాగే సానుకూల మార్పులకు బీజం వెయ్యవచ్చుని ఆయన సూచించారు. శిక్షణ పొందిన విద్యార్థుల భవిష్యత్తు తో సవాళ్లను ఎదుర్కోవాల్సి రావచ్చునని కఠిన శ్రమతోనే విజయం సాధించగలుగు తారన్నారు. ఆధునిక పద్ధతుల అభివృద్ధితో సాంప్రదాయ బయోటెక్ లైన్లోకి టెక్నాలజీ పరిశ్రమలు కూడా తమ ఉత్పత్తుల నాణ్యతను మెరుగు పరుచుకోవడానికి వాటి వ్యవస్థల ఉత్పాదకతలు పెంచడానికి వారు కల్పించే కొత్త పరిధిలోను పొందుతున్నాయని ఉద్బోధించారు. కోవిడ్ 19 టీకా కోవాక్సిన్ తయారు చేసేటప్పటికి ప్రపంచంలో అప్పటికే అభివృద్ధి చెందిన భారత్ బయోటెక్ సేవలను అందించిన భారత సంస్థ ద్వారా ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు కృష్ణమోహన్ అందించిన విశిష్ట సేవలను కాలేజీ యాజమాన్యం అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు, పూర్వ విద్యార్థి ప్రతినిధులు ఆయనను సత్కరించారు.

# సైనికుల్లా పనిచేయాలి



(మొదటి పేజీ నుంచి)

చినరాజప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ రౌడీ రాజ్యం ప్రభుత్వానికి చరమగీతం పాడే విధంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు.సైకో ముఖ్యమంత్రి జగన్ కు అధికారులు భయప్రాంతాలు చెందుతున్నారని అప్పటికప్పుడు చట్టాన్ని ఉల్లంఘించి మరీ పని చేయించడమే కాకుండా ఉద్యోగులకు మానసిక ప్రశాంతత లేకుండా చేస్తున్నారని సకాలంలో జీతాలు ఇవ్వక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే విధంగా ఉద్యోగం వదిలి పారిపోయే విధంగా చేస్తున్నారని విమర్శించారు. నాడు తన ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వంలోని ఓ ఎమ్మెల్సీ డ్రైవర్ ను హత్య చేసి మృత దేహాన్ని ఇంటికి పంపించిన ఘనుడు అన్నారు. అదేవిధంగా గిరిబాబు చనిపోయిన విషయమై ఇప్పటికీ పోలీసులు కేసు నమోదు చేయలేదని గిరిబాబు తల్లి చెప్పడంతో స్పందించిన చంద్రబాబు పార్టీ పరంగా రెండు లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవడమే కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే భాస్కర రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ రాజకీయాలలో ధ్రువతారగా నిలిచిన మహోన్నత వ్యక్తి రామారావు అని కొనియాడారు.

**-టిడిపిలో చేరిన మహాసేన రాజేష్**

మహాసేన రాజేష్ నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు పార్టీ కండువాను వేసి రాజేష్ ను పార్టీలోకి ఆహ్వానించారు. మహా సేన సైన్యం తో భారీ ర్యాలీతో వచ్చి టిడిపి పార్టీలో చేరిన మహాసేన రాజేష్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ఎస్సీలకు వ్యతిరేక శక్తిగా జగన్ నమ్మించాడు చంద్రబాబు ఆపార్థం చేసుకొని జగన్ గెలుపు కోసం కృషి చేసామని తెలిపారు.టిడిపి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను అమలుపరిచిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని జగన్ సీఎం అయ్యాక 27 సంక్షేమ పథకాలను రద్దు చేశాడని విమర్శించారు. ఎస్సీలకు నిజమైన ద్రోహి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహాసేన రాజేష్ దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల ఇన్చార్జి లు, జ్యోతుల నవీన్ కుమార్, బొడ్డు వెంకటరమణ, గుణ్ణం చంద్రమౌళి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.













# కోనసీమ ప్రాంతం మేధావులకు పురిటిగడ్డ..

## ఉమ్మడి తూర్పు జిల్లా జడ్పీ సీఈవో సత్యనారాయణ..

**అంబాజీపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త..**

కోనసీమ ప్రాంతం మేధావులకు పురిటి గడ్డని,ఎంతోమందిని వివిధ రంగాలలో ఉన్నత స్థాయిల్లోకి పంపిన కోనసీమ అంటే ఎంతో ఇష్టమని ఉమ్మడి తూర్పు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎస్.వి.వి.సత్యనారాయణ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం. కమలకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మూడు భాగములైనప్పటికీ జడ్పీ పరిధిలో ఒకే జిల్లాగా పనిచేస్తుందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో ఉపాధ్యాయుల పాత్ర మహోన్నతమైనన్నారు. ప్రపంచంలో ప్రతి వ్యక్తి గౌరవించేది ఉపాధ్యాయులనేనని, అటువంటి ఉపాధ్యాయులు తల్లిదండ్రుల తర్వాత స్థానంలో ఉన్నారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ లో పాల్గొన్న విద్యార్థులు అభినందనీయులని, గెలుపోటములకు అవకాశం లేకుండా ప్రదర్శనలో పాల్గొనటమే గొప్ప విషయమన్నారు. జిల్లాలోని 22 మండలాలలోని వివిధ ఉన్నత పాఠశాల నుండి వచ్చిన 110 ప్రాజెక్టులతో పాటు రోబోటిక్, సంస్కృతం భాష గొప్పతనాన్ని తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, ఆర్ట్, క్రాప్ ఎగ్జిబిషన్లో నుండి ఉన్నతంగా రూపుదిద్దుకున్న 10 ప్రదర్శనలను నిష్ణాతులైన పదిమంది జ్యూరీ మెంబర్స్ ఎంపిక చేశారు. జిల్లా విజ్ఞాన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఎంపిక చేసిన 10 ప్రాజెక్టులను ఈనెల 28న రాష్ట్రస్థాయిలో జరిగే ప్రదర్శనకు పంపిస్తామని జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా అంబాజీపేట జడ్పీ హైస్కూల్లో జరుగుతున్న సైన్స్ ఫేర్ కార్యక్రమానికి వివిధ రకాలుగా సహకరించిన ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.ముఖ్యంగా వ్యాయామోపాధ్యాయుల పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో రెండు రోజులపాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ ను సమకూర్చిన ఫ్రెంచ్ యానాంకు చెందిన ఎమ్మెస్సార్ మెరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన ముదునూరి చైతన్యకు డి.ఎస్.ఓ. సుబ్రమణ్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో పి.షాలెంరాజు, డి సి ఈ బి సెక్రటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీర హనుమంతరావు, ఎంఈఓ క్రిస్టోఫర్ కర్నోలియస్, ప్రధానోపాధ్యాయులు మోకా ప్రకాష్, పి.శ్రీనివాసరావు, ఏవిఎల్ .వరప్రసాద్, నూకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కుడిపూడికి ఎమ్మెల్సీ ఇస్తే వైకాపాకు దళితులు దూరం

## అంబేద్కర్ సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా



**ఉప్పలగుప్తం, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):**

జిల్లాకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం ఇష్టం లేదంటూ బాహాటంగా చెప్పిన కుడిపూడి సూర్యనారాయణరావుకు ఎమ్మెల్సీ పదవిస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దళితులు దూరమవ్వడం ఖాయమని అంబేద్కర్ జిల్లా సాధన సమితి ఉప్పలగుప్తం మండల కన్వీనర్ కుంచే బాబులు హెచ్చరించారు. కుడిపూడికి ఎమ్మెల్సీ ఇచ్చే ఆలోచనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉప్పలగుప్తం మండలం హెడ్ క్వాటర్లో ధర్నా చెప్పట్టారు. జిల్లా పేరు విషయంలో అంబేద్కర్ పేరు పెట్టడానికి అంగీకరించకపోవడమే కాకుండా మాలల పట్ల చులకన భావనతో వ్యవహరించిన సూర్యనారాయణరావుకు ఎమ్మెల్సీ పదవి ఇస్తే సహించే ప్రసక్తే లేదంటూ నినాదాలు చేశారు. దళితుల ఓట్లతోనే వైకాపా అధికారంలోకి వచ్చిందన్న విషయాన్ని మర్చిపోకూడదంటూ గర్జించారు. ఈ సందర్భంగా జిల్లా సాధన సమితి మండల కన్వీనర్ కుంచే బాబులు మాట్లాడుతూ జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టడాన్ని వ్యతిరేకించిన కుడుపూడి సూర్యనారాయణరావుకు ఎమ్మెల్సీ ఎలా ఇస్తారంటూ ప్రశ్నించారు. ఆయనకు ఎమ్మెల్సీ ఇచ్చే ఆలోచనను వైకాపా ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దళితులంతా దూర మవ్వడం ఖాయమని తేల్చి చెప్పారు. ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నాదంటే అందుకు దళితుల ఓట్లే కారణమన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఎమ్మెల్సీ పదవి కుడిపూడి సూర్యనారాయణరావుకు కాకుండా అదే శెట్టిబలిజ కులంలోని మరో వ్యక్తికి ఇస్తే తమకు ఏ విధమైన అభ్యంతరం లేదని స్పష్టం చేశారు కుడిపూడికి ఎమ్మెల్సీ ఇవ్వడాన్ని యావత్ మాల జాతి పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. అయినప్పటికీ సీఎం జగన్ తమ మాటలను పరిగణలోకి తీసుకోకుండా కుడిపూడికి ఎమ్మెల్సీ ఇస్తే రాబోయే ఎన్నికల్లో వైకాపా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బాబులు హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాహాశీల్దార్ కు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందిక శ్రీనివాస్, తాళ్ల రవికుమార్, కొంకి వెంకతబాబ్జి, అయితాబత్తుల సువర్ణ రాజు, వస్కా మల్లేశ్వరరావు, దోనిపాటి సత్యనారాయణ, గిడ్డి కుమార్, పందు చిరంజీవి, నూకపెయ్యి గంగాధర్, కొంకి నాగ మునీంద్ర, సుబ్బరాజు, ప్రవీణ్, శివాజీ, వినోద్ బాబు, మెందు విద్యాధర్, దోనిపాటి చంద్రశేఖర్, కొంకి విజయకుమార్, కుంచే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు

# మత్స్యకారులకి అందాలి : కలెక్టర్ శుక్లా



**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త.**

మత్స్యకారుల అభ్యున్నతికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాల అందేలా చర్యలు తీసుకుని ఆయా వర్గాల జీవన ప్రమాణాలు మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన వివిధ శాఖలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిష్ ఆంధ్ర, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన డొమెస్టిక్ మార్కెటింగ్ రిటైల్ అవుట్లెట్ అమ్మకాలకు సంబంధించి 245 మినియూనిట్లు, 70 పెద్ద తరహా యూనిట్లు ఇన్సులేటెడ్ వాహనాలు నాలుగు చక్రాలవి ఎనిమిది, మూడు చక్రాల వాహనాలు 16, మార్కెటింగ్ షాపులు కేటాయింపు రూ 20 లక్షల తో సూపర్ యూనిట్, రూ. 50 లక్షలతో లాంజ్ యూనిట్లు చేపల పరిశ్రమల స్థాపన మంజూరు కు ప్రతిపాదన తయారు చేయాలన్నారు. చేపల వినియోగాన్ని స్థానికంగా పెంపొందించే దిశగా అమలాపురం రామచంద్రపురం, మండపేట పురపాలక సంఘాలు, ముమ్మిడివరం నగర పంచాయితీలలో ఐదు చొప్పున చేపల మార్కెట్లు నెలకొల్పాలని కమిషనర్లను కలెక్టర్ శుక్లా ఆదేశించారు. జిల్లా పరిశ్రమల విభాగం, చిన్న సూక్ష్మ తరహా పరిశ్రమల స్థాపన విధానంలో చేపల మార్కెటింగ్ విలువ ఆధారిత పరిశ్రమల స్థాపన దిశగా దరఖాస్తులు ఆహ్వానించి, పెట్టుబడి, క్యాపిటల్ రియంబర్స్మెంట్, విద్యుత్, జీఎస్టీ రాయితీ తదితర రాయితీలతో ప్రోత్సాహాన్ని అందించాలని సూచించారు. ఈ పథకాలు మంజూరు కు ఆసక్తిగల ఔత్సాహిక పారిశ్రామి వేత్తలను ఆకర్షించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని మత్స్యశాఖ అధికారులను కలెక్టర్ శుక్లా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ షేక్ లాల్ మహమ్మద్, డిడి శ్రీనివాసరావు, ఎల్డిఎం లక్ష్మీపతిరావు డి ఆర్ డి ఎ పి డి వి శివశంకర్ ప్రసాద్ జిల్లా పరిశ్రమల శాఖ ఏడి శివరాం ప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు విఐపి నాయుడు కె శ్రీకాంత్ రెడ్డి లోవరాజు, మత్స్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షణ కాలంలో వరాన్ని ప్రసాదించే ముక్తీశ్వరుడుని దర్శిస్తే

# మీ కోరికలు నెరవేరుతాయి







**అయినవిల్లి, ఫిబ్రవరి 17 ( ప్రభాత వార్త ) :**

లోక కల్యాణం కొరకు ఆ పరమేశ్వరుడు అనేక ప్రదేశాల్లో ఆవిర్భవించాడు. అనేక లీలా విశేషాలను ప్రదర్శిస్తూ పూజలు, అభిషేకాలు అందుకుంటున్నాడు. అలా ఆ స్వామి కొలువైన ఉన్న పరమ పవిత్రమైన క్షేత్రాలలో 'ముక్తేశ్వరం' ఒకటి. ఎంతో ప్రాచీనమైన క్షేత్రంగా విలసిల్లుతోన్న 'అయినవిల్లి'కి ఒక కిలోమీటరు సమీపంలో ఈ క్షేత్రం అలరారుతోంది. ఇక్కడ స్వామి 'ముక్తేశ్వరుడు' పేరుతో పూజలు అందుకుంటూ ఉన్నాడు.ఈ ముక్తేశ్వర ఆలయం అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అయినవిల్లి మండలం, కోనసీమ డెల్టాలో ఉంది. ఇది గోదావరి నదికి దగ్గరలో ఉన్న వృద్ధ గౌతమి–గొదావరి నదికి సమీపంలో ఉంది. కోనసీమకు ప్రసిద్ది చెందిన ఈ గ్రామ పరిసర ప్రాంతాలు చాలా అందంగా ఉంటాయి. పచ్చటి ప్రకృతి, పంటకాల్వలు, అక్కడక్కడ లంక గ్రామాలు, కొబ్బరి తోటలు, మామిడి చెట్లు, గోదావరి నది ఒడ్డు, ఇలా ఎన్నో అందాలన్నింటిని సంతరించుకున్న గ్రామం ముక్తేశ్వరం. ముక్తేశ్వర ఆలయం కాకినాడకు దాదాపు 60కిలోమీటర్ల దూరంలో ఉంది. మరి ఈ ఆలయ విశిష్టత గురించి తెలుసుకుందాం..

**పురాణ కథ:** ముక్తేశ్వర ఆలయం ఒక పురాతన ఆలయం. పురాణాల ప్రకారం ఈ గ్రామాన్ని ముక్తేశ్వర స్వామి దేవాలయంగా పిలుస్తున్నారు. ఒక దానికెదురుగా ఒకటిగా రెండు శివాలయాలు ఉండటం ఇక్కడి ప్రత్యేకత.మొదట ఎదురుగా ఉండే దేవాలయంలో ఉన్న దేవున్ని క్షణ ముక్తేశ్వరుడు అని పిలుస్తారు. ఈ ముక్తేశ్వర స్వామి దేవాలయంలో శివలింగము చిన్నగా రుద్రాక్ష ఆకారమును పోలి ఉంటుంది. ప్రసిద్ధి చెందని శివుని ఆలయాల్లో శ్రీముక్తికంఠ ముక్తేశ్వర స్వామి దేవాలయం ఒకటి. రామాయణం ప్రకారం, స్థల పురానం ప్రకారం శ్రీరాముడు వనవాస సమయంలో శ్రీలంక నుండి పుష్పకవిమానంలో ఈ ప్రదేశం చేరుకోగానే అక్కడ ప్రకాశించే శివలింగం ఒకటి చూశాడు.వెంటనే ఆ శివలింగానికి పూజలు చేసి ఆ పరమేశ్వరుడిని అక్కడే కొలువై ఉండాలని కోరగా, శ్రీరాముడి భక్తికి ఆ పరమశివుడు ఇక్కడే కొలువైనాడనికి చెబుతారు. అయితే ఈ క్షేత్రంలోని 'ముక్తేశ్వరుడు' శ్రీరాముడి కాలానికంటే ముందు నుంచే కొలువై వున్నాడని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి. శ్రీరామచంద్రుడు కూడా ఈ స్వామిని సేవించాడని అంటారు. శ్రీరాముడు ప్రార్థించిన వెంటనే స్వామి క్షణకాలంలో ప్రత్యక్షమై వరాన్ని ప్రసాదించాడట. అందువలన ఇక్కడి స్వామివారిని 'క్షణముక్తేశ్వరుడు' అనే పేరుతోనూ భక్తులు పిలుచుకుంటారు.దర్శన మాత్రం చేతనే స్వామి ముక్తిని ప్రసాదిస్తాడు కనుక, సోమవారాల్లోను .. విశేషమైన పర్వదినాల్లోను ఈ క్షేత్ర దర్శనం చేసే భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. నేడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామివారిని దర్శించినందుకు అధిక సంఖ్యలో తరలివస్తున్న భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు దేవాదాయ శాఖ అధికారులు. ఆలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు.వృద్ధ గౌతమి తగరపాయ వద్ద భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అటు పంచాయతీ ఇటు దేవాదాయ శాఖ అధికారులు. భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. ఈ ముక్తేశ్వరంలో నూతనంగా శ్రీ షిర్డి సాయి బాబా ఆలయాన్ని శివాలయం వద్ద నిర్మింపబడినది. అలాగే ఈ గ్రామానికి సుమారు 2కిలో మీటర్ల దూరంలో అయినవిల్లి గ్రామంలో జగత్ప్రసిద్ధమైన మహాగణపతి ఆలయం కూడా ఉంది.



## శివరాత్రికి ముస్తాబవుతున్న శైవక్షేత్రాలు

**ముమ్మిడివరం, ఫిబ్రవరి 17, (ప్రభాత వార్త) :** శివునికి అత్యంత ప్రీతికరమైన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ముమ్మిడివరం మండలంలోని శైవక్షేత్రాలు ముస్తాబవుతున్నాయి. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ముమ్మిడివరంలోని ఉమా సూరేశ్వరస్వామి, అయినాపురంలోని ఉమా సోమేశ్వరస్వామి అన్నంపల్లిలోని శ్రీ పార్వతి గౌతమేశ్వర స్వామి, కొమానపల్లిలోని శ్రీ పార్వతీ సమేత చోడేశ్వర, లోకేశ్వర స్వామి కొత్తలంకలో శ్రీ ఉమాబోగేశ్వర స్వామి, క్రాపచింతలపూడిలో శ్రీ ఉమా వల్లభేశ్వర స్వామి, ఠాణేల్లంకలోని శ్రీ ఉమా సోమేశ్వర స్వామి ఆలయాలతో పాటు పలు ఆలయాలను శివరాత్రికి ముస్తాబు చేస్తున్నారు. తెల్లవారుజాము నుండే భక్తుల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గేదెల్లంక ఉత్తరవాహిని పుష్కర ఘాట్ వద్ద, పళ్ళవారిపాలెం పుష్కరఘాట్ వద్ద భక్తులు స్నానాలకు ఏర్పాట్లు చేపట్టారు.

## గ్రామ స్వచ్ఛ భారత్ కార్మికుల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

**ముమ్మిడివరం, ఫిబ్రవరి 17, (ప్రభాత వార్త) :** గ్రామ స్వచ్ఛ భారత్ కార్మికులకు 7 నెలల వేతన బకాయిలు కేంద్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. ముమ్మిడివరంలోని సిఐటియు కార్యాలయం వద్ద నిమ్మకాయల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్వచ్ఛ భారత్ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2021 సంవత్సరానికి సంబంధించి ఏడు నెలలు వేతన బకాయిలను ఇప్పటివరకు ఇవ్వకపోవడం వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారని, 2022 సంవత్సరానికి సంబంధించి ఆరు నెలల వేతన బకాయిలు కూడా చెల్లించాల్సి ఉందన్నారు. ప్రతి నెల ఇచ్చే రూ.6వేలు నెలనెలా ఇవ్వకపోతే వారు కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలను వెంటనే చెల్లించకపోతే జిల్లావ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్బతి నాగేశ్వరరావు, జగడం నాగేశ్వరరావు, మోర్త గణపతి, పచ్చిమాల శ్రీరాములు, పండు నాగభూషణం, జగడం సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



## నందన వనములో ఘనంగా మహా కుంభాభిషేకం

**రౌతులపూడి, ఫిబ్రవరి 17( ప్రభాతవార్త ):** మండలంలోని శృంగవరం, మెరకచామవరం గ్రామాల నడుమ నందనవనములో వెలసిన స్వయంభూ శ్రీ ఉమా వర్ధిని నాగ లింగేశ్వర స్వామి వారి పంచాయతన దేవస్థానంలో శుక్రవారం ఘనంగా మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వర పూజతో ప్రారంభించి, సప్త నది జలాలతో పూర్ణకుంభాలతో ఉత్సవ విగ్రహాల చే గ్రామోత్సవం చేశారు. అనంతరం వేదమంత్రోత్సర్లతో శివలింగానికి మహా కుంభాభిషేకం చేశారు. మంగళ వాయిద్యాలు, బాణ సంచాలతో ఆ రెండు గ్రామాలు శివనామస్మరంతో మార్మోగాయి. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు కుంభాభిషేక ఏర్పాట్లు చేశారు. స్వామివారికి వేద పండితులు నాగేశ్వర శర్మ, సత్యనారాయణమూర్తి అభిషేకాలు చేశారు.




## మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం.

**మామిడికుదురు.ఫిబ్రవరి17 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం మండల అధ్యక్షురాలు కుసుమ వనజకుమారి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పాల్గొన్నారు. తొలుత ఇటీవల అకాల మృతి చెందిన మండల విద్యాశాఖాధికారి కె.పి.సి.హెచ్.వి.ప్రసాద్ రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో సాగునీరు,త్రాగు నీరు, కొరత ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇటీవల గ్రామాల్లో చనిపోయిన పందులను పంట కాలువలు, డ్రైన్లలో పడవేస్తున్నారని దానిపై చర్యలు తీసుకోవాలని పెదపట్నం,లూటుకుర్రు,పాసర్లపూడి లంక సర్పంచులు గుబ్బల గీతా భవానీ,అడబాల తాతకాపు, తెలగారెడ్డి సూర్య ప్రకాశరావు లు సభ దృష్టికి తీసుకుని రాగా ఈవిషయం పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈకార్యక్రమంలో జడ్పిటీసీ కశిరెడ్డి అంజిబాబు, ఎంపిడిఓ కె.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ హెచ్.నాగలక్ష్మమ్మ,పి.ఏ.సి.ఎస్.అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్యకుమార్ అన్ని శాఖల అధికారులు, సర్పంచ్ లు,కార్యదర్శిలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ సీటు మాదిగ కులస్తులకు కేటాయించాలి

**మామిడికుదురు.ఫిబ్రవరి17 ప్రభాతవార్త**

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రస్తుతం జరుగుచున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీ కోటాలో రాష్ట్ర ప్రభుత్వం సీటు మాదిగ కులస్తులకు కేటాయించాలని మండల దళిత నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వినతిపత్రాన్ని శుక్రవారం డిప్యూటీ తహశీల్దార్ శరణ్య కు అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శెట్టిబలిజ నాయకుడు కుడుపూడి సూర్యనారాయణ కు ఎమ్మెల్సీ కేటాయించినట్టు తెలిసిందని ప్రభుత్వానికి ఎప్పుడూ అండగా ఉంటున్న దళిత సామాజిక వర్గానికి చెందిన మాదిగ కులస్తులకే ఎమ్మెల్సీ సీటు కేటాయించాలన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు భూపతి వెంకటపతి, కలిగితి పల్లంరాజు,బొంతు మణిరాజ్,బత్తుల మురళీకృష్ణ,ఎమ్.శ్రీనివాస్, ముసూడి లక్ష్మణరావు,బి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం ర్యాలీని అడ్డుకోవడంలో పోలీసులు విఫలం

**.పోలీసులు వైసీపీ కార్యకర్తల్లా పని చేశారన్న చంద్రబాబు**

**అశేష జనవాహినితో చంద్రబాబు ర్యాలీ**



**బిక్కవోలు ప్రభాత వార్త**

ఫిబ్రవరి 17తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం బిక్కవోలు మండలం ఇళ్లపల్లి జోడునాదాల తూము వద్ద అశేష జనవాహిక సమూహంతో ర్యాలీగా అనపర్తి నియోజకవర్గం లోకి ప్రవేశించగా బిక్కవోలు ఆర్ ఎస్ పేట రైల్వే పై వంతెన దగ్గర ఉన్న కాటన్ బొమ్మ వద్ద సుమారు 300 మంది పోలీసులతో డీఎస్పీ ఎం భక్తవత్సలం అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి శ్రీనివాస్ బిక్కవోలు ఎస్ఐ బుజ్జిబాబు చంద్రబాబు కాన్వాయ్ ని ఆపే ప్రయత్నం చేశారు. దీంతో భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు అడ్డు పెట్టిన బ్యారికేడ్ల పై నుండి ముందుకు చొచ్చుకు వెళ్లడంతో పోలీసులు నిస్సహాయులయ్యారు. మరల బలబద్రపురం వద్ద అదే పోలీసులు ఒక ప్రయివేటు సంస్థకు చెందిన లారీలను అడ్డుగా పెట్టే ప్రయత్నం చేయగా తెలుగుదేశం కార్యకర్తల సమూహానికి భయపడి డ్రైవర్లు ముందుకు రాకపోవడంతో పోలీసులే పోలీసులకు సంబంధించిన బస్సు ని రోడ్డుకి అడ్డంగా నిలపడంతో కార్యకర్తలకు పోలీసులకు మధ్య ఘర్షణ జరిగింది. ఆ ఘర్షణలో పోలీసులను కార్యకర్తలు నెట్టి ర్యాలీని కొంచెం ముందుకు తీసుకెళ్లగా చివరి ప్రయత్నం గా పోలీసులే ర్యాలీకి అడ్డుగా కూర్చుని ర్యాలీ ముందుకు వెళ్ళకుండా చేయడం విశేషం. అయితే ఈ సందర్భంగా టీడీపి అధినేత చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పోలీసులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తల్లా పనిచేస్తున్నారని పోలీసులు ఇదే పోకడ కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ర్యాలీ అయితే ఆపగలరు కానీ నేను నడిచి వెళ్ళితే మీరు ఆపలేరని అనడంతో ఒక్కసారిగా కార్యకర్తలు హర్షధ్వానాల తో ఆ ప్రాంతమంతా మారుమోగింది. అనంతరం ఆయన బలబద్రపురం నుండి నడిచి వెళ్ళడం ప్రారంభించి జనసమూహంతో అనపర్తి చేరుకున్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే చిన్న రాజప్ప తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జవహర్ జ్యోతుల నెహ్రూ, తదితర నాయకులు పాదయాత్ర లో పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

**అమలాపురం,పిబ్రవరి 17,ప్రభాతవార్త**

మహా శివరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకుని పలు ఆలయాల్లో ముఖ్యంగా శివాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఫిబ్రవరి 18వ తేదీ శనివారం నాడు శని త్రయోదశి, మహా శివరాత్రి ఒకే రోజు రావడం తో దీనికి భక్తులు మరింత ప్రాధాన్యం ఇస్తున్నారు.ఈ మహోత్సవాలకు ఆయా ఆలయ అధికారయంత్రాంగం ప్రత్యేక పూజలు, అభిషేకాల నిర్వహణకు, భక్తుల సౌకర్యాలు కల్పించే దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాలకీ విద్యుత్ దీపాలంకరణలు చేస్తున్నారు. మహోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 4గంటలు నుండి రాత్రి 12గంటలు వరకు శ్రీ స్వామి వారికి అభిషేకములు, సాయంత్రం నుండి అఖండ దీపారాధనలు చేయనున్నారు. భజనలు ,ప్రార్థనల కార్యక్రమాలు మహోత్సవములు శైవా గమప్రకారం లింగోద్భవ కాలమున మహా న్యాస పూర్వక రుద్రాభిషేకములు జరుపనున్నారు. అమలాపురం లో నిశివాలయాల్లోను ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# గోకవరంలో నేడే శివరాత్రికి మహోత్సవాలు



**గోకవరం ఫిబ్రవరి 17 ప్రభాత వార్త**

గోకవరం :శ్రీ రమా సత్యనారాయణ స్వామి ఆలయాన్ని మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని రంగురంగుల విద్యుత్ కాగితలతో ఎంతో అందంగా ముస్తాబు చేశారు. 200 సంవత్సరాల ప్రసిద్ధిగాంచిన ఈ ఆలయానికి ప్రతి సంవత్సరం మహాశివరాత్రి ఉత్సవాలకు పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తారు. 18వ తేదీ శనివారం నుండి 22వ తేదీ బుధవారం ఐదు రోజులు పాటు ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ సేవకులు తెలిపారు. ఉత్సవాలకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఆలయ పండితులు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన స్వామికి కళ్యాణం అత్యంత వైభవంగా కనులు విందుగా హైదరాబాద్ వాస్తవ్యులైన కంబాల శ్రీనివాసరావు పద్మావతి దంపతులచే కళ్యాణ వేడుకలు ఘనంగా జరుపబడతాయని చెప్పారు. ప్రతిరోజు అభిషేకాలు సర్వదర్శనాలు జరుగుతాయని ఆలయ పండితులు తెలిపారు.

# బుల్లి బుల్లి బుర్రల్లో పెద్దపెద్ద ఆలోచనలు..

## విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో సరికొత్త ఆవిష్కరణలు..



**అంబాజీపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త..**

ఆ బుల్లి బుల్లి బుర్రలకు పదునుపెట్టారు.. సరి క్రొత్త ఆవిష్కరణలు ప్రదర్శించారు. అందరి మెప్పు పొందారు. రాష్ట్ర స్థాయిలో జరిగే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శుక్రవారంతో ముగిసింది.110 ప్రాజెక్టులు చేపట్టిన ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పది ప్రదర్శనలను రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేసారు. ఏకో ఫ్రెండ్లీ మెటీరియల్ ప్రోగ్రాంలో వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్టు ప్రదర్శించిన సీహెచ్. అనూష ప్రథమస్థానం, ఏకో విలేజ్ లో ప్రాజెక్టులో ఎన్. తరుణ్ ద్వితీయస్థాయం, గ్రీన్ సొల్యూషన్ ఫర్ లైఫ్ ప్రాజెక్టులో పళ్ళ వెంకట సత్య సింధూజ తృతీయస్థానం, హెల్త్ అండ్ క్లీన్లీనెస్ ప్రోగ్రాంలో స్మార్ట్ డస్ట్ బిన్ ప్రాజెక్టు ప్రదర్శించిన కె. అక్షయ,వి.అన్సికలు ప్రథమస్థానం, స్మార్ట్ టర్బన్ లో డి.ఎస్.ఎస్.ఆర్. జగన్ ద్వితీయస్థానం, క్లీనింగ్ ప్లాస్టిక్ వేస్టేజ్ ఫ్రమ్ కెనాల్స్ ప్రాజెక్టులో డి. విష్ణునాగసాయి, ఎవేర్నెస్ ఆన్ హెల్త్ అండ్ క్లీన్నెస్ ప్రాజెక్టులో పి.జ్యోత్స శ్రీదేవి తృతీయస్థానం,



సాఫ్ట్వేర్ అండ్ యాప్స్ ప్రదర్శనలో ఈ ఎవాయిడ్ యాక్సిడెంట్ ఎట్ కర్వడ్ పాథ్స్ ప్రాజెక్టులో వై. జగదీష్ బాబు, ఆర్గానిక్ వరల్డ్ లో కె.అజయ్ పాల్, ఆటోమేటిక్ కార్ పార్కింగ్లో డి. కమల్ తేజ లు ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానాలు, ఎన్విరాన్మెంటల్ అండ్ క్లైమేట్ చేంజెస్ ప్రోగ్రాంలో కాసెస్ అండ్ ఎఫెక్ట్ ఆఫ్ గ్లోబల్ వార్మింగ్ ప్రాజెక్టులో కె.రేష్మ, ఎనర్జీ విత్ న్యాచురల్ రిసోర్సెస్ ప్రాజెక్టో కె.ఎస్.రమాదేవి, స్మార్ట్ ఇరిగేషన్ సిస్టం ప్రాజెక్టులో ఎం సందీప్ లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు, మ్యాథమెటికల్ మోడలింగ్ ప్రోగ్రాంలో మ్యాథమెటికల్ మోడల్ (పైథాగరస్) ప్రాజెక్టులో బి.వికాస్, కెన్ యు మేసుర్ ద హైట్స్ ప్రాజెక్టులో డి.భార్గవి, ట్రిగ్నోమెట్రి (హెచ్ డి) ప్రాజెక్టులో ఎన్. కాశీ విశ్వనాథ్ లు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించారు. వీరితోపాటు మరో ఐదుగురికి కన్సోలేషన్ బహుమతులను ఉమ్మడి తూర్పు జిల్లా పరిషత్ సీఈవో ఎస్ వి బి సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ.ఎం కమల కుమారి, డిప్యూటీ డీఈవో పి.షాలెం రాజు, జిల్లా సైన్స్ అధికారి జి వి ఎస్ సుబ్రహ్మణ్యం, డి సి ఈ బి సెక్రటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీర హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కనుల పండగగా బాబా వార్షికోత్సవం



**బిక్కవోలు ప్రభాత వార్త పిబ్రవరి 17**

బిక్కవోలు మండలం బలభద్రపురం లో ఆంధ్రా శిరిడి గా పేరు గాంచిన సాయి బాబా ఆలయం 18వ వార్షికోత్సవం ఈ రోజు ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ తో ప్రారంభం అయ్యిన అనేక పూజల తో ఆలయం సోబిల్లింది. వేలాది భక్తులు బాబా పాలాభిషేకం లో పాల్గొని పులకించి పోయారు. స్థానిక ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆది లక్ష్మి దంపతులు బాబా కు పూజాధికాలు నిర్వహించి బాబా కు పాలు అభిషేకం చేశారు. రాష్ట్ర పౌల్ట్రీ పెడరేషన్ అధ్యక్షులు కర్రి ముకుంద రెడ్డి, పారిశ్రామిక వేత్త లు కొవ్వూరి పాపా రెడ్డ చింతా పాండు రంగా రెడ్డి, బిక్కవోలు మండల పరిషత్ అధ్యక్షురాలు కొవ్వూరి జ్యోతిర్మయి సత్తిబాబు, బిక్కవోలు ఎస్ ఐ బుజ్జి బాబు గ్రామానికి చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమం లో పాల్గొని బాబా కు పాలాభిషేకం చేశారు. స్వామిని దర్శించుకొన్న ప్రముఖులకు ఆలయ కమిటీ ఆలయ మర్యాద లతో సత్కరించారు. వేలాది మంది భక్తులు అన్నదానం లో పాల్గొని బాబా వారి ప్రసాదం స్వీకరించారు. అనంతరం బాబా వారిని గ్రామ పుర వీధులలో ఊరేగింపు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు సబ్బెళ్ల పురుషోత్తమ రెడ్డి చైర్మన్ పడాల వెంకట రెడ్డి పాత్రికేయుల తో మాట్లాడుతూ 18 సంవత్సరాల క్రితం అప్పటి ఎమ్మెల్యే నల్లమిల్లి మూలా రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కాబడిన ఈ మందిరం అందరి సహకారం తో బాబా ఆశీస్సుల తో ఎంతో అభివృద్ధి చెంది మహిమ గల దేవాలయం గా రాష్ట్రం లోనే పేరుగాంచిందని, ఇక్కడ కోరుకొన్న మంచి కోరికలు వెంటనే సిద్ధిస్తాయని ఎందరో భక్తుల విశ్వాసం అని తెలిపారు. బాబా తో పాటు శ్రీ చక్ర అమ్మ వారికి కూడా ఆలయం లో నిత్యం పూజలు జరుగుతాయి అని, ప్రతీ గురువారం ఆది వారం, వచ్చిన భక్తుల కు అన్న ప్రసాదవితరణ జరుగుతుంది అని వివరించారు. ఆలయం లో వున్న మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా గ్రామస్తుల కు స్వచ్ఛమైన మంచినీరు అందిస్తున్నామని వారు తెలిపారు. రాత్రికి సంబరం, కొమరి పాలెం ఎలుగు బంట్ల వారిచే భారీ బాణాసంచా కార్యక్రమం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం లో బిక్కవోలు మీడియా వెల్ పేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేడపాటి సత్యనారాయణ రెడ్డి, మీడియా అసోసియేషన్ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి కార్యదర్శి సురేష్ పాల్గొని బాబా ను దర్శించు కొన్నారు.



## మైనర్‌పై అత్యాచారం ఘటనపై బీజేపీ డిమాండ్

**కాట్రేనికోన ఫిబ్రవరి17 ప్రభాతవార్త:**

కాట్రేనికోన మండలబి.జె.పి సమావేశం శుక్రవారం మట్టా సూరిబాబు అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షుడు గ్రంధి నానాజీ స్వగృహం నందు జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ యాళ్ల దొరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు పాల్గొని చిత్రయానంలో మంచి నీళ్ల కోసం వెళ్లిన బాలికపై గ్యాంగ్ రేప్ చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకుని వారికి కఠినశిక్ష పడేటట్టు చూడాలని యళ్ళా దొరబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లిమండలంలో జరిగిన దారుణానికి ప్రభుత్వం వైఫల్యం కారణమని , పది రోజుల నుండి కేసు పెట్టకుండా ఉండడానికి గల కారణం సర్పంచ్ కుమారుడు ఒక నిందితుడు గా ఉండటం వల్ల ఈ జాప్యం జరిగింది అని అన్నారు, ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించి జైలుకు పంపే విధంగా ప్రభుత్వాలు ఉండాలి కానీ ఎంతటి వారైనా సరే భారతీయ జనతా పార్టీ ఉపేక్షించేది లేదని, జరిగిన అన్యాయంపై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ మహిళలకు తగిన న్యాయం చేసి ప్రభుత్వపరంగా పది లక్షల రూపాయలు ఇవ్వాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మోకావెంకట సుబ్బారావు వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మండల సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు అరిగెల వెంకట రామారావు, ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జ్ దూరి రాజేష్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్ పాల్గొన్నారు.




## ఎలక్ట్రికల్,ప్లంబింగ్ పై ఆదివాసీ యువతకు వృత్తి విద్యా శిక్షణ

**అడ్డతీగల, ఫిబ్రవరి17, ప్రభాత వార్త:**

అడ్డతీగల మండలంలోని 16 మంది నిరుద్యోగ యువతకు 10 రోజుల పాటు ఎలక్ట్రికల్, ప్లంబింగ్ రంగాలలో శిక్షణా కార్యక్రమాన్ని లయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు లయ సంస్థ కోఆర్డినేటర్ జి.బుల్లయ్య తెలిపారు.ఈ వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న 16 మంది ఆదివాసి యువతకు ఎలక్ట్రికల్, ప్లంబింగ్ కు అవసరమయ్యే పనిముట్లను, సర్టిఫికెట్లను లయ కోఆర్డినేటర్ జి బుల్లయ్య చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా లయ కోఆర్డినేటర్ జి.బుల్లియ్య మాట్లాడుతూ ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం వలన యువత స్వయం ఉపాధి పొంది మైదాన ప్రాంతాలకు వలసలు వెళ్లడం తగ్గుతాయనే ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో చెక్కా బాలురెడ్డి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించినట్లు తెలియజేశారు.

## మున్సిపాలిటీని తనిఖీ చేసిన పరిపాలనాధికారి



**యానం ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం మున్సిపాలిటీని తనిఖీ చేసిన పరిపాలనాధికారి మునిస్వామి. మున్సిపాలిటీ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని పలు ఫిర్యాదులు రావడంతో పరిపాలనాధికారి మునిస్వామి అకస్మాత్తుగా మున్సిపాలిటీని తనిఖీ చేసి అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. అనంతరం ఫైర్ స్టేషన్ ఎదురుగా ఉన్న వెంకన్న కాంప్లెక్స్ లో ఉన్న షాపులను తనిఖీ చేసి సక్రమంగా అద్దె చెల్లించి ట్రేడ్ లైసెన్స్ పొందాలని సూచించారు.

## జనసేన ఆధ్వర్యంలో మహాసంకల్ప యాత్ర



**అమలాపురం రూరల్ , ఫిబ్రవరి 17, (ప్రభాత వార్త):** రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీకి ఒక్క అవకాశం కల్పించాలంటూ ఆ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు లింగోలు పండు ఆధ్వర్యంలో మహా సంకల్ప యాత్ర చెప్పట్టారు. ఈ యాత్ర అమలాపురం రూరల్ మండలం ఏ వేమవర్పాడులో రెండోవ రోజు శుక్రవారం కూడా సాగింది. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీకి ఒక్క అవకాశం కల్పించి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందంటూ స్థానికులకు రూరల్ అధ్యక్షులు లింగోలు పండు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచిపల్లి అబ్బులు, యాళ్ల నాగ సతీష్, నల్లా శ్రీధర్ , ఇసుకపట్ల రఘుబాబు, వాకపల్లి వెంకటేశ్వరరావు, ఆకుల సూర్యనారాయణమూర్తి, పడాల నానాజీ, బట్టు పండు, కొప్పుల నాగ మానస, తిక్కా సరస్వతి, కర్రి లక్ష్మీ దుర్గ, వానపల్లి దేవి, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఊరేగింపుకు సిద్ధమైన రథం



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి17, ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో ఊరేగింపు కార్యక్రమానికి రథం సిద్ధమైంది. ఈ రథాన్ని మర్రి ప్రభాకర్ రావు త్రివేణి దంపతులు జగ్గయ్యదొర మయ్యమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ప్రతి శివరాత్రి రోజులు శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి పల్లకిలో ఊరేగింపు సాగేది.జెడ్డంగి శివాలయం వద్ద ఉత్సవ ఏర్పాట్లలో భద్రత ఏఏ ప్రాంతాల్లో ఉండాలనే అంశంపై పరిశీలించారు. స్నాన ఘట్టాలు, దర్శన ప్రాంతాన్ని సి.ఐ చూశారు. 18 తేదీన దువ్వా దొరబాబు, లలిత దంపతులు, కొంగర బాబ్జీదొర కుటుంబీకులచే అన్నదానం, రెండోరోజు దాతలు పప్పాల శ్రీనివాస్, కోరుపాకల లోవప్రసాద్, కోటారి వీరబాబు ఆధ్వర్యంలో అన్నదానం, మూడోరోజు కాళ్లకూరి రాంబాబు, గుడివాడ రాజేష్, చిట్రా శ్రీను, చేపూరి త్రిమూర్తులు వారిచే అన్నదాన కార్యక్రమం జరుగుతుందని పెద్దలు సింగిరెడ్డి రామకృష్ణ సి.ఐ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, సింగిరెడ్డి రవి, గణజాల తాతారావు, బదిరెడ్డి శ్రీధర్ , వాసంశెట్టి గంగాధర్, తోట దుర్గాప్రసాద్, సింగిరెడ్డి సురేష్, పాల్గొన్నారు.

# అరుదైన శివ క్షేత్రం పట్టిసీమ



పోలవరం ప్రభాతవార్త పవిత్రతను గోచరించే పంచశైవక్షేత్రాలలో పట్టిసచల క్షేత్రం ఒకటి. మిగిలిన నాలుగు శ్రీశైలం,కాశి,కేదారం, కాళహస్తీలలో పేరుగాంచిన పుణ్య శైవక్షేత్రాలు. సైవక్షేత్రాలలో అరుదైన శివ క్షేత్రం పట్టిసీమ వీరేశ్వర స్వామి ఆలయం ఒకటి. ప్రకృతి అందాలతో, ఇసుక తిన్నెలపై ఆహ్లాదకరమైన వాతావరణంతో గోదావరి నది మధ్యలో కొండపై వెలిసిన పుణ్యక్షేత్రం. ఆధ్యాత్మికతలతో, నిత్యం భక్తులతో సందడి చేస్తున్న దివ్య క్షేత్రం. ప్రతి సంవత్సరం కార్తీకమాసం మరియు శివరాత్రి పర్వదినాలలో వేలాది మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. గతంలో గోదావరి మధ్యలో ఉన్న గుడికి వెళ్లడానికి పెద్రి రేవు నుండి లాంచీలో ప్రయాణించి ఒక కిలోమీటర్ గోదావరి నది గుండా ప్రయాణించి గుడికి చేరుకునేవారు. ప్రస్తుతం నదిలోతు తగ్గడంతో గోదావరి నది లోతు తక్కువ ఉన్న చోటు నుండి పంట్లు వేసి సుమారు రెండు మూడు కిలోమీటర్లు నడిచి గుడికి వెళ్లి భక్తులు దర్శనం చేసుకుంటున్నారు. లక్షలదిగా వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయపరిచి జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేసింది.

**భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయ చరిత్ర:**

పూర్వకాలంలో పట్టిసీమ క్షేత్ర పర్వతాన్ని దేవకోట పర్వతం అని పిలవబడేది. ఈ పర్వతం పరమేశ్వరుని సందర్శించుకొనుటకు కైలాసమునకు వెళ్ళినది. కైలాస పర్వతం దేవకొట పర్వతని హేళన చేసింది.ఆ అవమానాన్ని తట్టుకోలేక వెనుతిరిగి వచ్చి శివ కేశవులు ఇద్దరి గురించి తపస్సు చేసినది. ఆ తపస్సు ప్రభావంచేత శివకేశవులు ప్రత్యక్షమై ఏ వరం కావాలో కోరుకోమన్నారు. ఆ సందర్భంగా తనకు జరిగిన అవమానాన్ని తెలియపరిచింది. కైలాస పర్వతం విడిచిపెట్టి నా పర్వతంపై ఉండమని కోరింది. అప్పుడు శివ కేశవులు ఇద్దరూ నీ పర్వతంపై ఉంటానని వరం ఇచ్చి సమయం వరకు వేచి ఉండాలన్నారు. దక్ష ప్రజాప్రతిని సంహారించడానికి పరమేశ్వరుడు తన జటాజులం తెంచి వీరభద్రుని పుట్టించి పట్టిసీ0 అనే ఆయుధాన్ని చేతికిచ్చి దక్షిణ యజ్ఞం నాశనం చేసి దక్ష ప్రజాపతి శిరస్సును ఖండించమని ఆజ్ఞాపించారు. వీరభద్రుడు ఉగ్రావేశంగా వెళ్లి దక్షిణ యజ్ఞం నాశనం చేసి దక్షిణ ప్రజాప్రతిని శిరస్సును ఖండన చేసి పక్క సన్ అనే ఆయుధంతో ఉగ్ర ఆవేశంగా దేవకూట పర్వతం పైకి వచ్చి ప్రళయ ఉగ్రతాండవం చేశాడు. ఆయన ఉగ్ర ఆవేశాన్ని శాంతింప చేయడానికి అగస్త్య మహాముని వచ్చి తన రెండు చేతులతో ఆలింగణం చేసుకుని వీరభద్రుని శాంతింపజేసి పరమేశ్వరుని ఆజ్ఞ మేరకు దక్షిణ సంహారం కోసం ఉద్భవించావు స్వామి నీ ఉగ్ర ఆవేశాన్ని తగ్గించి దేవకోట పర్వతం యొక్క వరం,కోరిక మేరకు స్వయంభుగా వెలిసి భక్తుల కోరికను తీర్చమని కోరారు. వీరభద్రుని యొక్క జడలు శిరస్సు మీద ముడిగా చుట్టి అగస్త్య మహాముని శరణు వేడారు. అందుకని నేటికీ లింగాకారం మీద స్పష్టంగా అగస్త్య మహాముని బాహులు, లింగాకారం మీద శికముడి మనకు నిదర్శనంగా కనబడుతుంది. పూర్వం జాంబవంతుని యొక్క తపస్సు,కోరిక మేరకు నారాయణమూర్తిని కృతయుగం నాటి గజేంద్రునికి మోక్షం ఇచ్చిన రుపంతో ఉండమని కోరాడు. నారాయణమూర్తి జాంబవంతుని భావనమేరకు భవన్ నారాయణమూర్తిగా పట్టిసాచల క్షేత్రానికి క్షేత్ర పాలకుడుగా కేశవుడు అవతరించినాడు. నేటికీ శివకేశవల యొక్క దివ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న క్షేత్రం పట్టిసీమ క్షేత్రం. గౌతమ మహాముని గోహత్య మహాపాతక నిర్మూలన కోసం గోదావరి నదిని వెంట తీసుకుని వస్తూ దేవకూట పర్వతం చుట్టూ పలుమార్లు ప్రదక్షిణం చేయడం చేత వెంట వస్తున్న గోదావరి నది కూడా ప్రదక్షిణం చేయడం వలన ఈ క్షేత్రం గోదావరి నది గర్భంతో నిండియున్నది. పట్టిసీమ ఉత్సవాలు 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు మూడు రోజులపాటు ఘనంగా ఈ ఉత్సవాలు చేస్తారు. లక్ష మంది వరకు భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరి నదిని దాటడానికి పంట్లను ఏర్పాటు చేశారు. ఇసుకదిన్నెల పై ఎండ బారిన పడకుండా చలువా పందిల్లు వేశారు. టికెట్ కౌంటర్ల వద్ద క్యూలైన్ల వద్ద చలువ పందిళ్ళు, కర్రలతో బారికేటింగులు ఏర్పాటు చేశారు. పుణ్యక్షేత్రమైన పట్టిసంలో స్థానాలు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. రాత్రిపూట ఇసుకతిన్లపై విద్యుత్ కాంతులతో కనబడే విధంగా అధికారులు ఏర్పాటు చేశారు. భక్తులందరూ స్వామి వారిని దర్శించుకునేందుకు వీలుగా చర్యలు చేపట్టారు




# స్వామి రథోత్సవానికి సిద్ధం

## పరమేశ్వరా.. పాహి మాం

## నేడు మహాశివరాత్రి ఒక్కడే మంజు నాదుడొక్కడే



తాడువాయి మహాశివుడు



కలగంపూడి శివాలయంలో ప్రసాదరాజు దంపతు లచే పూజలు



పట్టిసీమ పరమేశ్వరుడు








నిడదవోలులోని శ్రీ గోలింగేశ్వర స్వామి వారి ఆలయం



అత్తిలి సిద్దేశ్వర స్వామి వారి మూల విరాట్



పాలకొల్లు లోనే క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయం పంచారామాలలో ఇది ఒకటి



వీరంపాలెం పుణ్యక్షేత్రం



నరసాపురం మండలం లక్ష్మనేశ్వరం ఆలయం మూలవిరాట్

ప్రభాతవార్త బృందం : కైలాసనాథు డి కళ్యాణం వేడుకగా జరిగింది .పరమేశ్వరుడి మహాశివరాత్రి పండుగ ఊరు వాడ శివాలయాల్లో అంగరంగ వైభవంగా సాగింది .తెల్లవార్లు జాగరణ చేసి స్వామికి విశేష అర్చనలు జరిపారు. భీమవరం లోని సోమేశ్వరుడికి పాలకొల్లులో క్షీర రామలింగేశ్వరునికి భక్తజన కోటి బారులు తీరారు . పట్టిసీమ శైవ క్షేత్రం లక్ష్మనేశ్వరంలోని దుర్గా మల్లికార్జున స్వామి వీరంపాలెంలో మహాశివుని ఆలయం పశ్చిమ ఏలూరు జిల్లాల్లో గల శివాలయాలు శివ శివ అంటూ ఆయన నామస్మరణంతో మారు మోగాయి. శనివారం ఉదయం స్వామి దర్శనానికి ఆలయాల్లో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# డ్రైవ్ డాక్ స్టార్టర్ తో ఎస్ ఆర్ క్ ఆర్ కాలేజీ ఎమ్ ఓ యు



భీమవరం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి సలాది దీపు ప్రారంభించిన డ్రైవ్ డాక్ స్టార్టర్ తో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎం ఓ యు కుదుర్చుకుంది. ఇందుకు సంబంధించిన పత్రాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం జగపతి రాజు కంపెనీ ప్రతినిధి ఎస్ సుధాకర్ రాజు ఎంఓయూ పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ కె బ్రహ్మ రాజు మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థి సలాది దీపు కళాశాలలోని ఆటోమోటివ్ క్లబ్బు లో బాగా చురుకుగా పని చేశాడని అదే స్ఫూర్తితో జర్మనీలో ప్రముఖ సంస్థలో పని చేస్తున్నప్పటికీ తన స్వగ్రామం మల్కిపురంలో రెండు సంవత్సరాల క్రితం స్టార్టర్ ప్రారంభించి నూతనంగా మరో ప్లాంట్ ను భీమవరం ప్రాంతంలో ఏర్పాటు చేయనున్నారు.ఇందు లో ప్రధానంగా ఆటోమొబైల్ వాహనాలు సంబంధించిన బ్యాటరీలు తయారు చేయడం, డ్రై బ్యాటరీలను తిరిగి బాగు చేయటం, దీంతోపాటు ఆటోమొబైల్ రంగంలో గోకార్ట్ వంటి వెహికల్స్ ని కూడా తయారు చేసే విధంగా ఈ స్టార్టప్ రూపుదిద్దుకుంటుందన్నారు. ఇందులో ప్రధానంగా తమ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటెన్షిప్ కూడా అందించనున్నారను తెలిపారు ఇది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ తమ కళాశాల పూర్వ విద్యార్థి కళాశాల టెక్నాలజీ సెంటర్ ఇంక్రిబేషన్ సెంటర్ సేవలను ఉపయోగించుకుని పట్టణంలోనే స్టార్టర్ ప్రారంభించడం, విద్యార్థులకు ఇంటెన్షిప్లు అందించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు .నూతన విద్యా విధానంలో స్టార్టప్ లు ఇంటెన్షిప్ లకే ప్రాధాన్యత ఉఒదన్నారు. కార్యక్రమంలో టెక్నాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ ఎన్ గోపాలకృష్ణమూర్తి, కంపెనీ మరో ప్రతినిధి మార్కెటింగ్ విభాగం రిప్రజెంటేటివ్ లాస్య, మెకానికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వేగేశ్న మురళీకృష్ణమరాజు తదితరులు పాల్గొన్నారు.

# శివుడికి హారం బహుకరణ...



భీమవరం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : పంచరామ క్షేత్రంలో ఒకటైన భీమవరం శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వారికి ఓ భక్తుడు 260 గ్రాముల బంగారంతో తయారుచేసిన హారాన్ని మహాశివరాత్రి ని పురస్కరించుకుని శుక్రవారం ఆలయ అధికారులకు అందించారు. ఈ నేపథ్యంలో ఆలయ ఈవో అరుణ్ కుమార్, ప్రధాన అర్చకులు సోంబాబు, రామకృష్ణ, కోడే యుగంధర్, చెల్లబోయిన సూర్య ప్రకాష్, కోయ తాతాజీ లు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కు చూపించారు. ముందుగా ఆయన హారాన్ని కళ్ళకు అద్దుకుని, హారం చేయించిన భక్తుడిని అభినందించారు. సోమేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

# హేలాపురి ఇంజనీరింగ్ కళాశాల నూతన ఉపాధ్యక్షులుగా అరవింద్ బాధ్యతలు స్వీకరణ

**ప్రభాతవార్త-ఏలూరు :**జిల్లాలోని దెందులూరు మండలం వేగవరం గ్రామంలోని హేలాపురి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ కళాశాల (హెచ్ఐటిఎస్)కు నూతన వైస్ ప్రెసిడెంట్ గా విద్యావేత్త, ఎక్సీల్లా ఎడ్యుకేషన్ గ్రూప్ విద్యా సంస్థల అధినేత అరసవిల్లి అరవింద్ పదవీ బాధ్యతలు స్వీకరించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎమ్.రాధాకృష్ణ శుక్రవారం తెలిపారు. ఈ హేలాపూరి టెక్నాలజీ అండ్ సైన్స్ ( హెచ్ఐటిఎస్ ) ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం సత్తుపల్లిలోని శ్రీ గాయత్రి ఎడ్యుకేషనల్ సొసైటీకి అనుబంధ సంస్థగా రాణిస్తోంది. ఈ సంస్థ అనుబంధ కళాశాలకు అరసవిల్లి అరవింద్ ఉపాధ్యక్షులుగా రావడంతో నూతన వన్నె వచ్చిందని హెచ్ఐటిఎస్ బృందం హర్షం వ్యక్తం చేసింది. భవిష్యత్ లో హిట్స్ విద్యా రంగంలో నూతన ఒరవడులకు శ్రీకారం అవుతుందని ఆకాంక్షించారు. 2008లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న శ్రీ గాయత్రీ విద్యా సంస్థకు అనుబంధంగా ఉన్న హిట్స్ గత 15 సంవత్సరాలుగా తనదైన సేవలతో రాణిస్తోంది. ఏలూరు నగరంతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఇంజినీరింగ్ లో బీటెక్, ఎంటెక్ కోర్సులను అందిస్తూ ఇతర కళాశాలలకు దీటుగా సాంకేతిక ప్రమాణాలు, విలువలతో కూడిన విద్యాభ్యాసం చేస్తూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించేందుకు కృషి చేస్తుంది. ఇప్పటికే దేశ, విదేశాల్లో ఎక్సల్ల సంస్థతో వేల మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన అరవింద్ అదే రీతిలో హెచ్ఐటిఎస్ ను కూడా పతాకస్థాయికి చేర్చుతారనే నమ్మకం ఏర్పడిందని శ్రీ గాయత్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఇరువురి విజయరమేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. అరవింద్ విద్యా వ్యవస్థలో సాధిస్తోన్న పురోగతిపై ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభినందించారని చెప్పారు. ఇందులో భాగంగా అరసవిల్లి అరవింద్ ఛారిటబుల్ ట్రస్ట్ ఇప్పటికే తుళ్లూరు మండలం మందడంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను దత్తత తీసుకున్నారు. శిథిలావస్థలో ఉన్న తరగతి భవనాల ఆధునికీకరణకు సంకల్పించిన తీరును ముఖ్యమంత్రి జగన్ ప్రశంసించారు. అరవింద్ స్ఫూర్తితో యువత సేవా రంగంలోకి ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారని రమేష్ తెలిపారు.



# వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

భీమవరం ఫిబ్రవరి17ప్రభాతవార్త : అల్లూరి సీతారామరాజు – భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య సేవలను భీమవరం పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు మరింతగా వినియోగించుకోవాలని అల్లూరి సీతారామరాజు – భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం చైర్మన్ బి. బలరాం అన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో వైద్య సహాయ కేంద్రం ఏర్పాటు చేసి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ మెంటేవారి తోటలోని సుందరయ్య భవనంలో ఈ వైద్య సహాయ కేంద్రం ద్వారా వందలాది మంది ప్రజలు వైద్య సహాయాన్ని పొందారన్నారు. వైద్య సహాయ కేంద్రలో ల్యాబ్,ఇసిజి, 2డి ఎకో, పరీక్షలతో పాటు జనరిక్ మందులు కూడా ప్రజలందరికీ అందుబాటులో ఉంటున్నాయన్నారు. ఈ సేవల్ని ప్రజలకు అందించడంలో వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు, మంతెన కృష్ణంరాజు, ఎస్ ఎల్ జి హాస్పిటల్స్ చైర్మన్ దండు శివరామరాజు, డెక్కన్ ఫైన్ కెమికల్స్ జి. ఎస్.రాజు శ్రీమతి పద్మరాజు ప్రత్యేక సహకారం అందించారన్నారు. ఈ వైద్య సహాయ కేంద్రం నిర్వహణకు పట్టణంలోని దాతలు కూడా ఎంతగానో సహకరించారన్నారు. వైద్య సహాయ కేంద్రం ఏర్పాటులో ప్రధాన పాత్ర పోషించిన మాజీ జిల్లా విద్యాధికారి, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాద రాజు గారికి ధన్యవాదాలు తెలియజేసి ఆయనకు శాలువాతో సత్కారం చేశారు. వైద్య సేవా కేంద్రంనకు పట్టణ ప్రముఖులు కొత్తపల్లి కోదండ రామ గాంధీ రాజు రూ. ఒక లక్ష రూపాయలు, రైస్ మిల్లర్ సామంతపూడి సూర్యనారాయణ రాజు వైద్య సహాయ కేంద్రంనకు 100 కుర్చీలు ఇటీవల అందించారన్నారు. మైలా నాగయ్య వర్మ ట్రస్ట్ పేరుతో నిర్వహిస్తున్న జనరిక్ మెడికల్ షాపు నిర్వహిస్తున్నామన్నారు. నాగయ్య వర్మ కుటుంబ సభ్యులైన మైలా రామ్మూర్తి వర్మ, మైలా నాగార్జున వర్మ, సోదరుని కుమారుడు ప్రముఖ సీనియర్ అడ్వకేట్ రామాని రవీంద్ర ఎంతగానో సహకరిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని వైద్య సేవల్ని అందిచేందుకు, విస్తృత పరచేందుకు కృషి చేస్తామన్నారు. దాతల సహకారం మరింతగా కొనసాగాలని ఆయన కోరారు. మాజీ జిల్లా విద్యాశాఖాధికారి, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాద రాజు మాట్లాడుతూ పేదలందరికీ ఉచిత వైద్యం అందించాలని ఉద్దేశ్యంతో ప్రారంభించిన వైద్య సహాయ కేంద్రం లో వందలాది మంది సహాయం పొందారన్నారు. చిన్నారులు 10 మందికి శస్త్ర చికిత్సలు కూడా చేయించడం జరిగిందన్నారు. ఈ నెల 26న బీపీ, షుగర్, పక్షవాతం, ఫిట్స్ కు సంబంధించిన వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 28న గుండెకు సంబంధించిన గుండె పరీక్షలు వైద్య సహాయం అందిస్తామన్నారు. అనంతరం మానవతా సంస్థ విస్తరణ అభివృద్ధి రాష్ట్ర కన్వీనర్ జానకి రామరాజు మాట్లాడుతూ సంవత్సర కాలంగా ఉచితముగా వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు – భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం కన్వీనర్ వి. రాధా కృష్ణ, ఎస్ ఎల్ జి హాస్పిటల్స్ మేనేజర్ వై . రణదేవ్, వైద్య సహాయ కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# సోమేశ్వరస్వామి దేవస్థానానికి డస్ట్ బిన్స్ అందజేత

భీమవరం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : దేవాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి భక్తునిపై ఉందని ఎస్ ఆర్ కే అర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ కృష్ణ చైతన్య, దేవస్థానం చైర్మన్ కోడే విజయలక్ష్మి యుగంధర్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా డస్ట్ బిన్స్ అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో ఎస్ అర్ కే అర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ తరుపున యాజమాన్యం నిషాంత్ వర్మ ఆర్థిక సహకారంతో రెండు దేవాలయాలకు డస్ట్ బిన్స్, పినయక్, బ్రేష్లు అందించామని, భక్తులు కూడా పరిశుభ్రత పాటించాలని అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నాచు శ్రీవల్లి, నల్లం రఘుబాబు, భీమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గ్రంధి వెంకటరావు పాల్గొన్నారు.




# భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాం



జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామంలో మహాశివరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం జంగారెడ్డిగూడెం యస్ ఐ సాగర్ బాబు మాట్లాడుతూ భక్తులకు వాటర్ సప్లై, పార్కింగ్ ప్లేస్ అన్ని సౌకర్యాలు సమకూర్చారని భక్తులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అక్రమ లే అవుట్లపై ఉక్కుపాదం



లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 16... చింతలపూడిలో నిర్మాణం తలపెట్టిన అక్రమ లేఔట్ ల పై చింతలపూడి నగర కమిషనర్ ఎన్ రాంబాబు ఉక్కు పాదం మోపారు. అక్రమ లేఔట్ లు వేసిన అన్ని చోట్ల వాళ్ళు వేసిన రాళ్ళను, రోడ్లను తొలగించారు.

## గృహ సారధులు వైకాపాను ప్రజలకు మరింత చేరువ చేయాలి




జీలుగుమిల్లి, ఫిబ్రవరి-17, ప్రభాతావార్త: గృహ సారధులు వైకాపాను ప్రజలకు మరింత చేరువ చేయాలని వైకాపా నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం జీలుగుమిల్లి గ్రామ వైకాపా అధ్యక్షులు కక్కిరాల చక్రధరరావు ఇంటి వద్ద సచివాలయ కన్వీనర్లకు, గృహ సారధులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైకాపా కు అధికారమే లక్ష్యంగా గృహసారధులు పని చేయాలాన్నారు. వైకాపా ప్రభుత్వం ఇప్పటికే 98% ఇచ్చిన హామీలు అమలు చేసిందని అన్నారు. ప్రతి గృహ సారధి ఏ కుటుంబ్బానికి ఎంత మేర లబ్ధి కలిగిందో వివరించి వారి మద్దతు ఉండేలా కృషి చేయాలాన్నారు. అదే క్రమంలో గత తెలుగుదేశం పార్టీ లోపాలను వివరించాలని అన్నారు. గృహ సారథులంతా వాలంటీర్లతో కలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల పరిషత్ అధ్యక్షురాలు పోచమ్మ, సీనియర్ వైకాపా నాయకులు బోదా శ్రీనివాసరెడ్డి, సందా ప్రసాద్, సచివాలయాల మండల కన్వీనర్ వనమా రామకృష్ణ, బుట్టాయిగూడెం మండల వైకాపా నాయకులు అల్లూరి రత్నాజీ, ఆరేటి సత్యనారాయణ, జీలుగుమిల్లి సర్పంచ్ జగదాంబ, తాటియాకుల గూడెం ఎంపీటీసీ సున్నం సురేష్, కక్కిరాల రాము, మాజీ సర్పంచ్ మొడియం రామచంద్రరావు, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, చిట్టి బొమ్మ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మొగల్తూరు గ్రామంలో జనంలోకి జనసేన బొమ్మిడి నాయకర్

మొగల్తూరు ఫిబ్రవరి 17 ప్రభాత వార్త : రాష్ట్ర జనసేన పార్టీ అధినేత ఉన్నదెల పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన జనంలోకి జనసేన అనే కార్యక్రమాన్ని నరసాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో మండలంలోని మొగల్తూరు గ్రామ పంచాయితీ పరిధి అబ్రహం పేటలో శుక్రవారం పాదయాత్రగా ఇంటింటికీ వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలు తెలియజేసి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకుని వారికి జనసేన పార్టీ ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటుంది అంటున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో త్రాగునీరు మరియు డ్రైనేజీ ,వ్యవస్థ సరిగా లేదని మరియు రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయని రానున్న రోజుల్లో రాష్ట్రంలో జనసేన పార్టీ గద్దె ఎక్కటం ఖాయమని జోష్యం చెప్పారు కార్యక్రమంలో కొల్లాటి గోపికృష్ణ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, నిప్పులేటి తారక రామారావు, గుబ్బల మర్రాజు, దూది బాబు, బొక్క చంటి, బందెల ఎలేషా, నల్లి నాగరాజు, గూడపాటి శ్రీకాంత్, మోటూరి శ్రీను, మోటూరు జైమోషు, ఉప్పులూరు రాంబాబు, అందే దొరబాబు, లక్కు బాబి, వనమాల శ్రీను, ఆయితం చిన్ని, ముక్కుగిరి, పులపర్తి రాంబాబు, అందే కొండ మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు

## క్షయ వ్యాధి నివారణ వారోత్సవాలు




ఉండి, ఫిబ్రవరి 17.ప్రభాతవార్త : భీమవరం రూరల్ పరిధిలో ఈనెల 17 వ తేదీ నుండి 23వ తేదీ వరకు జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ .మహేశ్వరరావు ,అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి .బాలు నాయక్ ఆదేశాల మేరకు వారం రోజులపాటు క్షయ వ్యాధి నివారణ ,నిర్మూలన ,పై అవగాహన సదస్సులు, ర్యాలీలు ,గ్రామ గ్రామాన్ని నిర్వహించబడును అని డాక్టర్ సత్యనారాయణ రాజు అన్నారు .దీనిలో భాగంగానే రూరల్ పరిధిలో గొల్లవానితిప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల దొంగ పిండి గ్రామంలో క్షయ వ్యాధి నివారణ, నిర్మూలన పై అవగాహన సమావేశం డాక్టర్ హర్ష అధ్యక్షతన శుక్రవారం జరిగింది .ఈ సమావేశంలో సత్యనారాయణ రాజు మాట్లాడుతూ టీ.బి .వారోత్సవ కార్యక్రమాలు గ్రామ గ్రామాన వారు రోజులపాటు నిర్వహించనున్న మన్నారు.రెండు వారాలు పైబడి దగ్గు, జ్వరం, చాతి నొప్పి ,దగ్గినప్పుడు కఫం పడటం వంటి లక్షణాలు ఉన్నవారు ఎవరైనా ఉంటే భీమవరం సి. హెచ్. సి. నందు ఉమ్మి పరీక్షలు చేయించుకొని వ్యాధి ఉన్నట్లయితే చిక్షిత చేయించుకోవాలన్నారు .వ్యాధి లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ చేయొద్దని హితవు పలికారు .ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు .ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు .ప్రభుత్వం గ్రామాలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు .అనంతరం గ్రామంలోక్షయ వ్యాధి నివారణ ,నిర్మూలన పై అవగాహన ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పి. సత్యనారాయణ రాజు .జిల్లా టి.బి ప్రోగ్రాం కోఆర్డినేటర్,ఆర్ . విద్యానందం ,టీ.బి .ట్రీట్మెంట్ సూపర్వైజర్ ఎస్. వరప్రసాద్ ,టీ.బి ల్యాబ్ సూపర్వైజర్ కె .చంద్రారెడ్డి ,గొల్ల వాని తిప్ప పిహెచ్సి సూపర్వైజర్ శ్రీనివాసరావు ,సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు .

## మానవత్వం చాటుకున్న మానవతా సంస్థ సభ్యులు



దేవరపల్లి ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త): దేవరపల్లి మండలం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమాల్లో ముందుంటుంది అనడానికి శుక్రవారం దేవరపల్లి చౌదరి గారి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఫౌండ్రీ దగ్గర చిత్తు కాగితాలు ఏరుకునే వ్యక్తి చనిపోయి రోడ్డు పక్కన పడి ఉన్నాడన్న సమాచారం తెలుసి దేవరపల్లి మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కు తెలిసి మండల అధ్యక్షులు బండి సూర్య ప్రకాశరావు, కార్యదర్శి ఈడుపుగ%శీ%టి నాగేశ్వరరావు పార్థివ దేహం వద్దకు వెళ్లి దేవరపల్లి గ్రామ పంచాయితీ సిబ్బందికి సమాచారం తెలిపి అంత్యక్రియలు నిర్వహించే నిమిత్తం పంచాయితీ రిక్షా లో తీసుకు వెళ్లి స్మశానం లో ఖననం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చెట్టే లక్ష్మణుడు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాల భద్రతకు మహిళా పోలీసులు




జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త): జంగారెడ్డిగూడెం మండలం లో ఉన్న తాడువాయి శివరాత్రి ఉత్సవాలతోపాటు మండలంలో పట్టణంలో ఉన్న పలు ఆలయాలకు జంగారెడ్డిగూడెం సర్కిల్ లో ఉన్న లక్కవరం,తడికలపూడి, పోలీస్ స్టేషన్ లకు సంబంధించిన మహిళా పోలీసులతో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఐదు రోజులపాటు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జంగారెడ్డిగూడెం యస్ ఐ సాగర్ బాబు తెలిపారు.

## ప్రజలను మోసగిస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు



గోపాలపురం ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త): దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అన్యాయం చేస్తున్నారని రైతుల పట్ల ఎంతో వివక్ష చూపిస్తున్నారని గోపాలపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జ్యేష్ఠ సతీష్ బాబు అన్నారు. గోపాలపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మట్టపర్తి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో గంగోలు గ్రామంలో 'చేయి చేయి కలుపుదాం రాహుల్ ను బలపరుద్దాం' కార్యక్రమం నిర్వహించారు. ఇంచార్జ్ సతీష్ బాబు మాట్లాడు.. రైతులను ఇబ్బందులను పెడుతూ, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల నెత్తిమీద మాత్రం కేంద్ర ప్రభుత్వం అధిక ధరల భారం మోపిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, వైసీపీ ప్రభుత్వాలకు ప్రజలు సరైన బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ తోనే సుస్థిర పాలన అందుతుందని సతీష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల ఆశయాలను సుసాధ్యం చేస్తామనే రాహుల్ గాంధీ సందేశాన్ని ఇంటింటా కరపత్రం రూపంలో పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గన్నిన రామారాయుడు, కౌలురి రత్నరాజు, సూరిబోయిన సోమరాజు, బాబాజీరావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని వాటర్ ప్లాంట్ సీజ్ చేసిన అధికారులు



నిడదవోలు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం నిడదవోలు పట్టణం రాయపేట ఏరియాలో ఉన్న శ్రీ సూర్య ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ నందు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించగా సరైన అనుమతి పత్రాలు లేకపోవడంతో వాటర్ ప్లాంట్ సీజ్ చేసినట్టు మండల తాసిల్దార్ ఎం గంగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిశీలనలో రాజమహేంద్రవరం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పి ముత్యాల నాయుడు ఎస్ వి లక్ష్మీనారాయణ తాసిల్దార్ ఎం గంగరాజు డిప్యూటీ తాసిల్దార్ ఏ సత్యనారాయణ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజమహేంద్రవరం ఎన్ శ్రీజ ఇన్స్పెక్టర్ సీఎం కొవ్వూరు శ్రీనివాస్ స్థానిక రెవెన్యూ అధికారులు చిట్టిబాబు అన్సారి మహిళా పోలీస్ పి మాధురి తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబికా మల్లేశ్వర స్వామి ఉత్సవాలు ప్రారంభం



ద్వారకాతిరుమల ప్రభాతవార్త: క్షేత్ర పాలుకుడైన శ్రీ భ్రమరాంబికా మలేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు కనుల పండువగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం వేదపారాయణ, స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన చేశారు. రాత్రి 7 గంటలకు ముందుగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంపై స్వామి అమ్మవార్లను ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు లక్కీ బహుమతులు

తణుకు - ప్రభాత వార్త :ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్వహించే డ్రా లో భాగంగా ఏలూరు, గణపవరం రూట్ల లో ఈ నెల 1 నుండి నుండి 15 వరకు ప్రయాణించిన ప్రయాణికుల టికెట్స్ ని తణుకు బస్ స్టేషన్ ప్రాంగణం లో ప్రయాణికుల సమక్షం లో డ్రా తీసి విజేతలను ప్రకటించారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ పిఎస్ విఎం సత్యనారాయణ మూర్తి, బహుమతులు అందిస్తున్న షాలీమ్ పెన్ కార్నర్ అధినేత అమరనాథ్, టి .ఐ .2 బి .వి .కె .రావు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ లాల్, తదితరులు పాల్గొన్నారు. విజేతలు:ఏలూరు రూట్ లో మొదటి బహుమతి ఎస్ ఎస్ వెన్నెల, కాపవరం , రెండవ బహుమతి పి చిట్టి, చేబ్రోలు , గణపవరం రూట్ లో మొదటి బహుమతి టి.సుకీర్తి, చేబ్రోలు , రెండవ బహుమతి వసుంధర, తణుకు , గెలుపొందారు.

## అన్నదాన కార్యక్రమం

అత్తిలి - ప్రభాత వార్త : అత్తిలి ఆంజనేయస్వామి వారి ఆలయప్రాంగణంలో ఏర్పాటుచేసిన లలితా పరమేశ్వరి అమ్మవారి మందిరం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించాను .అత్తిలి కీ చెందిన తలారి బాబు దంపతులు అమ్మవారికి పూజలు జరిపి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు .ప్రతి శుక్రవారం అన్నదానం నిర్వహిస్తామని బాబు తెలిపారు .ఆలయ నిర్వాహకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు .

# గోదారి స్నానానికి గోపాద క్షేత్రం సిద్ధం



కొవ్వూరు ప్రభాతవార్త : కొవ్వూరు గోష్పాద క్షేత్రం లో నేడు (శనివారం) జరుపుకోనున్న మహాశివరాత్రి పండుగ ఏర్పాట్లను అత్యంత పకడ్బందీ చేపట్టడం జరుగుతోందని ఆర్డీవో ఎస్. మల్లిబాబు తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక గోష్పాద కేంద్రం సమీపంలో ఘాట్స్ వద్ద ఆలయ నిర్వాహకులు, కొవ్వూరు మునిసిపాలిటి ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఏర్పాట్లు ను సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఎస్. మల్లిబాబు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చక్కటి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎక్కడికక్కడ బారికెట్లు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పోలీసు అధికారుల, వాలంటీర్ల సూచనలను అనుసరించి సహకరించాలని భక్తులకు ఆర్డీవో మల్లి బాబు విజ్ఞప్తి చేశారు. భక్తులకు సౌకర్యార్థం స్నాన ఘట్టముల యందు, మరియు ఆలయ దర్శనం కోసం బారికేడ్లను ఏర్పాటు చేయడం ద్వారా క్యూ లైన్స్ ఏర్పాటు చేశార న్నారు. గజ ఈతగాళ్ళు, అవసరమైన బోట్ సిబ్బంది అందుబాటులో ఉంచడం ద్వారా జరుగుతున్నట్లు తెలిపారు. ఎటువంటి ఘటనలు జరుగకుండా ఆలయ ప్రాంగణము నందు, స్నాన ఘట్టముల వద్ద పోలీస్, స్వచ్ఛంద సంస్థల వాలంటీర్ ల ద్వారా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. బందోబస్త్ ఏర్పాట్లు నిర్ణీత పాయింట్ల వద్ద పోలీస్ పాయింట్స్ వద్ద సిబ్బందిని నియమించాలని డి.ఎస్పి వి.ఎస్.వి. వర్మ కి తెలియచేశారు. గోష్పాద క్షేత్ర పరిసర ప్రాంతము నందు భక్తుల కొరకు ప్రథమ చికిత్సా కేంద్రము, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. భక్తులు స్నానములు ఆచరించుటకు అనువుగా స్నానాల రేవు యందు ఇసుక మేటలు, ఘాట్లను పరిశుభ్రముగా మునిసిపల్ సిబ్బంది నిర్వహణ బాధ్యతను కమిషనర్ బి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమిషనర్ బి. శ్రీకాంత్, డిఎస్పీ వి.ఎస్.వి. వర్మ, మండల తాహసీల్దార్ బి. నాగరాజు నాయక్, ఏ. డి. ఈ., పి. అచ్యు తాచారి, ఏ ఈ, ఎ. జి. ఆర్. బి., ఆర్. సునీల్ బాబు, దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు తదితరు లు పాల్గొన్నారు

## సుందరగిరి పై నేడు మహా సుదర్శన నృసింహాయజ్ఞం



ద్వారకాతిరుమల ప్రభాతవార్త: చిన్న వెంకన్న ఆలయ దత్తత దేవాలయమైన సుందరగిరిపై స్వయంభుక్తిగా కొలువైన లక్ష్మీ నరసింహ స్వామిని ఆలయంలో నేడు మహా సుదర్శన నృసింహ యజ్ఞనికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఏటా మహాశివరాత్రి సాయంత్రం మొదలుగా తెల్లవార్లూ యజ్ఞాన్ని ఎంతో భక్తి ప్రవక్తులతో నిర్వహిస్తారు. ఈ యజ్ఞం హైదరాబాదుకు చెందిన కోచ్చర్లకోట నరసింహ గురూజీ ఆధ్వర్యంలో కుటుంబరావు యజ్ఞార్పాట్లను పర్యవేక్షిస్తున్నారు అభిషేకం నిమిత్తం1008 సిద్ధం చేశారు. గురువారం స్వామి మూల విరాట్ కు అభిషేకాలు కంకణ ధారణ జరిపారు. అభిషేకాలకు సిద్ధంగా 1008 కలశాలు అనంతరం మహాగణపతి హెూమాన్ని నిర్వహించారు.

## సెంటినల్ సర్వే ల్యాబ్ ను తనిఖీ చేసిన జోనల్ అధికారి



తణుకు - ప్రభాత వార్త :తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలోని సెంటినెల్ సర్వేలెన్స్ లాబ్ ను జోనల్ మలేరియా అధికారి డాక్టర్ బి.సుబ్రహ్మణ్యేశ్వరి తనిఖీ చేసి రికార్డ్స్ ను పరిశీలించి,లాబ్ టెక్నీషియన్ కు పలుసూచనలు చేశారు. కృష్ణుడు గుడి ఏరియా లో ఉన్న సోషల్ వెల్ఫేర్ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ ను విజిట్ చేసి, ఒకే రూంలో ఎక్కువ గా విద్యార్థులు ఉండడం సరికాదని,హాస్టల్ పరిశుభ్రత బాగాలేనందున, ఈ హాస్టల్ పై రిమార్క్ తో కూడిన నివేదికను,సంబంధిత అధికారులకు పంపమని కొమ్మాయి చెరువుగట్టు అర్బన్ పి. హెచ్.సి.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగ భూషణంను ఆదేశించారు.ఇరగవరం రోడ్ , ఇంద్రయ్య నగర్ సచివాలయంల ఏరియాలలో నిర్వహించిన ఫ్రైడ్ డ్రైడే కార్యక్రమాన్ని సబ్ యూనిట్ పరిధిలో జి.వెంకటేశ్వరరావు క్షేత్రస్థాయిలో పరిశీలించి,ఆశా కార్యకర్తలకు, వార్డ్ ఆరోగ్య కార్యదర్శులకు తగు మార్గదర్శక సూచనలు చేసి,దోమ కాటు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో జోనల్ టీమ్ టెక్నికల్ మెంబెర్స్ యస్.రవిశేఖర్,ధురాని,జె.సతీష్, యస్.వి.ప్రసాద్, స్థానిక ఆరోగ్య కార్యదర్శులు మౌనిక,రాజకుమారి,హెల్త్ అసిస్టెంట్స్ ఎం.శ్రీనివాస్,ఎస్.తాతాజి, శానిటేషన్ సెక్రెటరీస్ సందీప్,రేవతి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బరువు తక్కువ పిల్లలు పుట్టకుండా గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



పెనుమంట్ర, ఫిబ్రవరి-17, ప్రభాతవార్త: బరువు తక్కువ పిల్లలు పుట్టకుండా గర్భస్థ సమయంలో గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి104 వైద్యులు కొడాలి ప్రదీప్ కుమార్ మండలంలో ఆలమూరు లో జరిగిన104 వైద్య శిబిరం వివరించారు. ఈ సందర్భంగా ఆయన 311 మందిని పరీక్షించి మందులు అందజేశారు. మధ్యాహ్నం వేళలో శిబిరం వద్దకు రాలేని వారి ఇళ్ళకు వెళ్ళి పరీక్షించి మందులు అందజేశారు. ఆలమూరులోని ప్రాథమికోన్నత పాఠశాలలో హెల్త్ ఎడ్యుకేషన్ క్యాంప్ నిర్వహించి టైఫాయిడ్ కలరా వంటి వ్యాదుల గురించి అవగాహన కల్పించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో కార్యక్రమంలో భాగంగా మెడికల్ ఆఫీసర్ కొడాలి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు తక్కువ బరువుతో పుట్టడానికి గల కారణాలను వివరించారు. పుట్టినపుడు శిశువు బరువు 2.5 కె.జి ల కంటే తక్కువ బరువు ఉంటే ఆ శిశువును తక్కువ బరువు ఉన్న శిశువు (లో బర్త్ వెయిట్ బేబి) అని అంటారు. ఒక కె.జి కంటే తక్కువ బరువు ఉంటే ఆ శిశువును అతి తక్కువ బరువు ఉన్న శిశువు(వెరీ లో బర్త్ వెయిట్ బేబి)అని పిలుస్తారు. గర్భస్త సమయంలో సరిగా బరువు పెరగకపోవడం, గర్భస్త సమయంలో ఇన్ఫెక్షన్లు రావడం, అంతకు ముందు బరువు తక్కువగా ఉన్న బిడ్డ పుట్టడం,గర్భస్థ సమయంలో సరిగా ఆహారం తీసుకోక పోవడం, ఆల్కహాల్ సేవించడం, పొగ త్రాగడం, మాదక ద్రవ్యాలు తీసుకోవాడం, డయాబెటిస్, బిపి, దీర్ఘకాలిక గుండె ఊపిరి తిత్తులు మరియు కిడ్నీ సమస్యలు,గర్భస్త సమయంలో ఉమ్మనీరు సరిగా లేకపోవడం, గర్భంలో కవల పిల్లలు,క్రోమోజోమల్ అబ్నార్మాలిటీస్ శిశువులు తక్కువ బరువుతో పుట్టడానికి గల కారణాలుగా తెలియజేశారు. బరువు తక్కువగా పుట్టిన శిశువులు ఊపిరితిత్తులు సరిగా అభివృద్ధి చెందకపోవడంతో శ్వాసకోశ ఇబ్బందులు(ఇన్ఫాంట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సింద్రోమ్) తలెత్తుతాయన్నారు. నాడీ వ్యవస్థలో సమస్యలు ఎదురవుతాయన్నారు. మెదడులో రక్తం కారుట(ఇంట్రావెంట్రికులార్ హిమరేజ్)వంటివి జరుగే అవకాశం ఉందన్నారు. జీర్ణ వ్యవస్థలో లోపాలు ఎదురవుతాయన్నారు. అకస్మాత్తుగా శిశువు మరణించడం(సడెన్ ఇన్ఫాంట్ డెత్ సింద్రోమ్) వంటివి కూడా జరిగే అవకాశం ఉందని తెలయజేశారు. ఒక కె.జి కంటే తక్కువ బరువుతో పుట్టిన శిశువులయితే సెరెబ్రల్ పాల్సీ, గుడ్డితనం చెవిటితనం,ఎదుగదల లోపించడం వంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడవలసి వస్తుందని తెలియజేశారు.గర్భస్త సమయంలో ఫండల్ హైట్ చూసుకోవడం, అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా లో బర్త్ వెయిట్ బేబీని ముందే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ పిబి రామారావు, ఆలమూరు-01 కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి శిరీష, డేటా ఎంట్రీ ఆపరేటర్ కాళదాసి ఆంజనేయులు, ఆలమూరు-01, ఏఎన్ఎం ఎన్ కళ్యాణి, బట్లమగుటూరు ఏఎన్ఎం శాంతకుమారి, వెలగలేరు హెల్త్ అసిస్టెంట్ నారాయణమూర్తి, ఆశా కార్యకర్తలు మణి, పున్నాలు, లక్ష్మి, మరియు సిబ్బంది సుదర్శన్ పాల్గొన్నారు.

## ప్రజారోగ్యమే లక్ష్యం.. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : ప్రజారోగ్యమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే గ్రంధిశ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను లబ్ధిదారులు పున్నాని శివశక్తి కి ,మంచాల దానయ్యలకు శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందించారని, నేడు తిరిగి ఆయన తనయుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల వైద్య విషయంలో మరో రెండు అడుగులు ముందుకు వేసి వైయస్సార్ ఆరోగ్యశ్రీ పేరిట మన రాష్ట్రంలో ఎంపిక చేసిన కార్పొరేట్ ఆసుపత్రులతో పాటుగా ఇతర రాష్ట్రాలలో కూడా ఎంపిక చేసిన కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని అన్నారు. ఈ పథకంలో దాదాపుగా 3 వేల 500కి పైగానే వ్యాధులకు ఉచిత వైద్యం అందుతుండగా, ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులకు సైతం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆదుకునే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా వైద్యాన్ని మరింతగా ప్రజలకు చేరువ చేసేందుకు వైయస్సార్ హెల్త్ క్లినిక్లను జనాభా ప్రాతిపదికన ఎక్కడికక్కడ ఏర్పాటు చేశారని అన్నారు. ప్రజలు ప్రభుత్వ అందిస్తున్న వైద్య సదుపాయాలను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## ప్రజల ఓటు వినియోగంలో తెదేపా కీలకం: పితాని



పోడూరు, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త : ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని రాజ్యాంగ సూచిస్తే.. తెదేపా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆచరించడం అభినందనీయమని పొలిట్బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. కొమ్ముచిక్కాల ఆయన నివాసంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని బూత్ కన్వీనర్లు, గ్రామ, క్లస్టర్ ఇన్చార్జు, గ్రామ, మండల పార్టీ అధ్యక్షులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఓటరు జాబితా అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితా పరిశీలన, 'వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ నెల 22న తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఏలూరు పర్యటనలో భాగంగా క్లస్టర్ ఇన్చార్జులు, పార్టీ నాయకులతో సమీక్ష సమావేశానికి సన్నద్ధం కావాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యాచరణపై ఈ సమావేశం జరగనుందన్నారు. తప్పనిసరిగా ప్రతిఒక్కరూ హాజరై పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జి. సూర్యనారాయణరాజు, గణపతినీడి రాంబాబు, కేతా మీరయ్య, ఎస్. గోపాలకృష్ణ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# భక్తులు ఇబ్బందిపడకుండా చూడాలి - కలెక్టర్



భీమవరం: ఫిబ్రవరి 17,2023 : శివరాత్రి సందర్భంగా జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రాలు వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి శివరాత్రి ఏర్పాట్లపై భీమవరం ఆర్డీవో, భీమవరం, పాలకొల్లు మున్సిపల్ కమిషనర్లు, పాలకొల్లు, ఆచంట, పెనుమంట్ర, నరసాపురం, భీమవరం తాసిల్దార్లు, ఎంపీడీవోలు, పోలీస్, ఫైర్, పంచాయతీ, మెడికల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రముఖంగా ఉన్న శైవక్షేత్రాలు వద్ద భక్తులకు ఇబ్బంది లేని విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఏర్పాట్లపై ముందుగా కార్యచరణ రూపొందించుకుని పక్కగా అమలు చేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలను ముందస్తుగా గుర్తించి ద్విచక్ర వాహనాలు, కార్లు, బస్సులు వేరువేరుగా పార్కింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు, పార్కింగ్ ప్రదేశాలను చూచిస్తూ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ ప్లాన్ ను పక్కాగా అమలు చేయాలని, కాలినడకన దేవాలయాలకు వెళ్లే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రోడ్డు మార్జిన్ లో వాహనాలను నిలుపుదలను ఎట్టి పరిస్థితులను అనుమతించరాదని ఆదేశించారు. టోవింగ్ వెహికల్స్ ను కూడా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వాతావరణంలో వేడి పెరిగినందున సాధ్యమైనంత ఎక్కువ త్రాగునీటి పాయింట్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే దేవాలయాల పరిసర ప్రాంతాల్లో, పార్కింగ్ ప్రదేశాల్లో తాత్కాలిక టాయిలెట్స్, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి 108 వాహనాలను లను సిద్ధంగా ఉంచాలన్నారు. దర్శనాలకు ఎక్కువ సమయం క్యూలైన్లలో ఉండే అవకాశం ఉన్నందున, దర్శనం ముగించుకొని బయటికి వచ్చే పసిపిల్లల తల్లులు, వృద్ధులు కొంత సమయం విశ్రాంతి తీసుకునేందుకు ప్రత్యేక కాబిన్స్ ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్యం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని మున్సిపల్ కమిషనర్లను, పంచాయతీ అధికారిని ఆదేశించారు. భక్తుల రద్దీ దృష్ట్యా తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో భీమవరం భీమేశ్వర స్వామి, సోమేశ్వర స్వామి, పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి, ఆచంట రామేశ్వర స్వామి, లక్ష్మణేశ్వరం శివాలయం, పెనుమంట్ర నత్తా రామేశ్వర స్వామి తదితర శైవ క్షేత్రాలు ప్రముఖంగా వున్నాయి. వీడియో కాన్ఫరెన్స్ లో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ సూర్య తేజ, డి ఎం అండ్ హెచ్ ఓ మహేశ్వరరావు, డిపిఓ శ్రీమతి ఎం నాగ లత, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధం కాదు మద్యం విషాదం



ప్రభాతవార్త : నర్సాపురం నరసాపురం మండలం రుస్తుంబాధ గాది వారి తోట లో ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు నరసాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోత్తూరు రామరాజు అడిగి తెలుసుకున్నారు .ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో దుర్మార్గ పరిపాలన సాగుతుందని ఈ పరిపాలన అంతమందించాలని ఈ రాష్ట్రంలో మద్యపానాన్ని విడతలవారీగా నిషేధం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత తానే అధిక ధరలకు మద్యంని అమ్ముకుంటున్నా ర న ఆయన ఎద్దేవా చేశారు .నిషేధం అమలు చేయకపోగా విషమద్యాన్ని సరఫరా చేయడం ద్వారా ఎన్నో కుటుంబాలు విషాదంలో చిక్కుకుపోతున్న అన్నారు .మద్యం వల్ల తద్వారా యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు .రాష్ట్రంలో మద్యం గంజాయి ఈ ప్రభుత్వంలో పెరిగాయని విమర్శించారు . ఈ కార్యక్రమంలో నర్సాపురం మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, నక్కా ఆనందబాబు ,పాలుమూరి నవరత్నం ,కాసాని కుమారస్వామి, గాది పల్లయ్య ,గాది చిట్టిబాబు ,గాది ఉమా ,గాది పెద్దిరాజు ,గాది రమేషు, గాది రెడ్డమ్మ ,మండపాక సాయి కృష్ణ, జక్కం శ్రీమన్నారాయణ , గోడి సత్యనారాయణ, సంధి నర్సారావు , ఉలంపర్తి సత్యనారాయణ, అందే రామకృష్ణ ,దొంగ పద్మారావు, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఆర్టీసీ డిపో లో న్యాయ విజ్ఞాన సదస్సు




తణుకు - ప్రభాత వార్త :తణుకు డిపో గ్యారేజ్ ఆవరణలో డిపో మేనేజర్ .పి ఎన్ వి ఎం సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో తణుకు బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి వి . సుధాకర్, న్యాయ సేవాసమితి మండల సభ్యులు కే . వెంకటేశ్వరాపేరా పా రా లీగల్ అడ్వకేట్ ఎన్ . సోమేశ్వరరావు, న్యాయవాది పి .శ్రీనివాస్ పాల్గొని న్యాయ పరమైన సలహాలు ఇచ్చారు.నోటు వ్రాసేటప్పుడు,కాళీ చెక్స్ ఇచ్చేటప్పుడు, ఆస్తులు కొనేటప్పుడు, అప్పు తీసుకునే సందర్భాలలో మధ్యవర్తిగా ఉండవలసిన వస్తే వచ్చే ఇబ్బందులు,తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయ పరమైన సలహాలు పొందవచ్చని అన్నారు. యాక్సిడెంట్స్ కేసు లలో న్యాయపరమైన సహాయం కోసం మండల న్యాయ సేవాధికార కమిటీ వారు ఉచితంగా సూచనలు, సలహాలు ఇస్తారని, అవసరం అయితే ఉచితంగా లాయర్ ని నియమించి న్యాయపరమైన సహాయానికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెచ్చి సాయిబాబా, టి 1 బి.కె.వి. రావు , గారేజ్ ఇంచార్జ్ శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ శేఖర్, సూపెర్వైజర్స్, యూనియన్ నాయకులు,ఆఫీస్ సిబ్బంది,డ్రైవర్ లు, కండక్టర్ లు, గ్యారేజ్ సిబ్బంది, పాల్గొన్నారు.

## విలువిద్యలో మాంటిస్సోరి విద్యార్థుల ప్రతిభ



తణుకు - ప్రభాతవార్త : తణుకు మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు విజయనగరం జిల్లా పార్వతిపురంలో జరిగిన రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలలో ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు తెలిపారు. అండర్-14 రౌండ్లో కె. గాయిత్రీవల్లి బంగారు పతకాన్ని అండర్ 17 రౌండ్లో ఎన్.హాసిని బంగారు పతకాన్ని కె.శీలాసహస్రరెడ్డి కాంస్య పతకాన్ని పొందినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులను ఆయన అభినందించారు. విజేతలకు ఉత్తమ శిక్షణ ఇచ్చిన కోచ్ హెలెన్ను డైరెక్టర్ ప్రకాశరావు అభినందించారు.

## రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలోని ముసునూరు మండల బలివే గ్రామంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామిని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందగా మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభంతో ఆలయం ఈవో ఎల్లా ప్రగడ విశ్వేశ్వర శర్మ, ఆలయ పురోహితులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం కలెక్టర్ దంపతులకు ఆలయ పురోహితులు వేద ఆశీర్వచనం గావించారు. ఆలయ ఈవో విశ్వేశ్వర శర్మ స్వామివారి ప్రసాదాన్ని కలెక్టర్ దంపతులకు అందజేశారు. తదుపరి మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు దర్శనానికి చేసిన ఏర్పాట్లను నూజివీడు సబ్ కలెక్టర్ ఇన్చార్జి అపూర్వ భరత్ తో కలిసి పరిశీలించారు. క్యూలైన్లు, పోలీసు బందోబస్తు, పార్కింగ్ స్థలాలు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, త్రాగునీరు, విద్యుత్తు ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి కి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ ప్రభుత్వం యంత్రాంగం కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, తాసిల్దారు దాసరి సుధా నాగరాజు, ఎంపీడీవో జి రాణి, సర్పంచ్ రావు ప్రవీణ సుధాకర్, దేవాదాయ తనిఖీ ఆఫీసర్ సురేష్, ఉత్సవాల అధికారి నాగ నరేష్, ఎస్ఐ కుటుంబరావు, ఈఓపిఆర్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ శైవ క్షేత్రాలు వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు : ఎస్పీ శర్మ వెల్లడి -పట్టిసం శైవ క్షేత్రానికి వెళ్లే భక్తులు జాగ్రత్తలు పాటించండి



**ప్రభాతవార్త-ఏలూరు :** మహా శివరాత్రి సందర్భంగా ఏలూరు జిల్లా వ్యాప్తంగా శైవ క్షేత్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ స్పష్టం చేశారు. మహా శివరాత్రి సందర్భంగా ఈ నెల 18వ తేదీ నుండి 20 తేది వరకు మూడు రోజులు పాటు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో దైవ దర్శనానికి వెళ్లే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా పట్టిసం గ్రామంలో గోదావరి నది మధ్య కొలువై ఉన్న శివాలయం, దక్షిణ కాశీగా పిలవబడే బలివే శివాలయం, కలిదిండిలో ప్రముఖ శివాలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వివరించారు. వీటితో పాటు జిల్లా వ్యాప్తంగా పలు శివాలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులకు దయచేసి కల్పించాలని ఆయా ఆలయ కమిటీలకు సూచించినట్లు చెప్పారు. మహాశివరాత్రి సందర్భంగా పోలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గల పట్టిసీమ శైవ క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి ప్రతిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పట్టిసీమ దర్శనానికి వెళ్లే భక్తులు గోదావరి నదిలో స్థానాలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే జలాశయాలు వద్ద పుణ్య స్నానాలు చేసే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసామన్నారు. ఆలయాల వద్ద తాత్కాలికంగా పోలీసు కంట్రోల్ రూములను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దర్శనానికి వెళ్లిన భక్తులు ఎవరికైనా ఏదైనా సమస్య ఏర్పడితే అటువంటివారు వెంటనే పోలీసు కంట్రోల్ రూములు సంప్రదించి పోలీసుల సహాయాన్ని పొందాలన్నారు. పుణ్య స్నానాలు చేసే సమయంలోను, కొండలు ఎక్కే సమయంలోను, దైవ దర్శనాలకు వెళ్ళే సమయంలో మహిళలు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారిని ఎట్టి పరిస్థితుల్లోను ఒంటరిగా విడిచిపెట్టవద్దని ఎస్పీ సూచించారు. ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాలని, పార్కింగు ప్రాంతాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు, సిబ్బందితో సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రజలకు సూచనలు చేసేందుకు అవసరమైన చోట్ల పబ్లిక్ అడ్రసింగ్ సిస్టంను వినియోగించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వీటితో పాటు జిల్లాలో పలు శివాలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, దొంగతనాలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎస్పీ శర్మ పట్టిసీమ పుణ్యక్షేత్రంలో ఏర్పాటు చేసిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి క్యూలైన్లను, ఇసుక తెన్నెల్లో ఏర్పాటు చేసిన రహదారులను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు సలహాలను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మహా పుణ్యక్షేత్రమైన పట్టిసీమ శైవ క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెవెన్యూ, పిడబ్ల్యుడి, పోలీసు, ఎలక్ట్రికల్, శాఖలు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడవలసిన బాధ్యత పోలీసులపై ఉందని అందువల్ల ప్రతి ఒక్క పోలీసు తమ బాధ్యత గుర్తెరిగి పనిచేయాలని ఎస్పీ శర్మ ఆదేశించారు. ఎస్పీ వెంట పోలవరం డిఎస్పి లతా కుమారి, జంగారెడ్డి గూడెం ఇంఛార్జి డిఎస్పీ కెవి.సత్యనారాయణ, డిటిసి డిఎస్పి కే.ప్రభాకర్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ వి రవికుమార్, పోలవరం ఇన్స్పెక్టర్ విజయబాబు, బందోబస్తు హాజరైన సిఐలు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ అరేస్ట్



పెనుగొండ , ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: జిల్లా యస్పి యు రవి ప్రకాష్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నరసాపురం ఎస్ డి పి ఓ కే రవి మనోహచారి పర్యవేక్షణలో పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వి వి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ ఎన్ వి వి రమేష్ స్టేషన్ పరిధిలో జరిగిన ఆస్తి నేరాల గురించి సమాచారం సేకరిస్తూ ఉండగా ఎస్సైకి రాబడిని సమాచారం మేరకు తన సిబ్బంది తో పెరవలి మండలం ముక్కామల గ్రామానికి చెందిన ముద్దాయి( అయ్యప్ప )తన ఇంటి వద్ద అరెస్టు చేసి విచారించగా గత 3 నెలల నుండి తన అవసరాలకు, వ్యసనాలకు డబ్బులు అవసరం వలన తనకు తెలిసిన సిద్ధాంతం గ్రామం ఘటలదిబ్బ నందు ఇంటిలో పగటి పూట ఎవరు లేని సమయం లో వెనుక వైపు తలుపు పగలకొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలో ఉన్న బంగారు వస్తువులును దొంగతనం చేసానని అంతేగాక సోమరాజు చెరువు గ్రామంలో మరొక ఇంటిలో కూడా వెనుక వైపు నుంచి వెళ్ళి లోనికి చోరబడి పగలకొట్టి బీరువా లో ఉన్న బంగారపు వస్తువులను దొంగతనానికి పాల్పడినట్టు తెలపగా అతని వద్ద నుండి బంగారపు వస్తువులు అయిన ఒక హారమ్ నాలుగు గొలుసులు చెపుల దుద్దీలు,ఒక ఉంగరం సుమారు 8.5 కాసులు(సుమారు 70 గ్రాములు) స్వాదీనచేసుకుని నిందితుణ్ణి రిమాండ్ తరలించినట్టు విలేకరుల సమావేశంలో ఎస్ డి పి ఓ రవి మనోహచారి తెలిపారు ఈ కేసుకు సంబంధించిన వివరాలు సేకరించడంలో సహకరించిన పెనుగొండ పోలీస్ సిబ్బందిని కె.వి రవి మనోహరాచారి అభినందించారు..

## యువగళం పాదయాత్రలో తణుకు మాజీ MLA ఆరిమిల్లి



తణుకు - ప్రభాత వార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 22వ రోజు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. . ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలందరినీ కలుసుకుంటూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తునటువంటి ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారని అన్నారు. నారా లోకేష్ పాదయాత్రకు వస్తునటువంటి ప్రజలను చూస్తుంటే జగన్మోహన్ రెడ్డికి తాడేపల్లి ప్యాలెస్ కు, వైసీపీ పేటియం బ్యాచ్ కు ప్యాంట్లు తడిసిపోతున్నాయి అని అన్నారు. అధికార అహంకారంతో పోలీసులను అడ్డుపెట్టుకొని అన్ని విధాలుగా కూడా లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టించాలని దురాలోచనతో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షంలో జగన్ రెడ్డి పాదయాత్రకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసి అన్ని విధాలుగా కూడా సహకరించారని అన్నారు.. ఈ ప్రభుత్వం పాదయాత్రకు సహకరిస్తే పాదయాత్ర సహకరరించకపోతే దండయాత్ర చేస్తారని అని అన్నారు. ప్రజలందరూ జగన్ రెడ్డిని, వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపే రోజు దగ్గరలో ఉందని అన్నారు. రాబోయే కాలంలో మరల చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అవ్వాలని చంద్రబాబు నాయుడు గా ముఖ్యమంత్రి ఐతేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో పెట్టుబడులు వస్తాయని యూవతకు ఉద్యోగాలు వస్తాయని అన్నారు.

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కు పారిశ్రామికవేత్తలు తరలిరావాలి



భీమవరం: ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : విశాఖపట్నంలో జరగబోయే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కు పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని జిల్లా పరిశ్రమ శాఖ అధికారి ఉయ్యాల ఆదిశేషు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 3, 4 తేదీల్లో విశాఖపట్నంలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023 నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని దేశాల నుండి పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. విశాఖపట్నంలో జరగబోయే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో పాల్గొనడం వలన దేశవ్యాప్తంగా అమలు అవుతున్న పారిశ్రామిక విధివిధానాలు తెలుసుకోవడానికి వీలవుతుందన్నారు. అలాగే వివిధ పారిశ్రామిక వేత్తలతో పరిచయాలు భవిష్య ప్రయోజనాలకు దోహదపడతాయన్నారు. కావున, పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న పారిశ్రామికవేత్తలు, ఔత్సాహికలు గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కు హాజరుకు ముందుగా http://register.advantageap.in/#/gis-registration వెబ్ సైట్ నందు వారి పేరును పేరును నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏదైనా సమాచారం కొరకు 9440754254, 8074166736, 7997952344 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని జిల్లా పరిశ్రమ శాఖ అధికారి ఉయ్యాల ఆదిశేషు ఆ ప్రకటనలో కోరారు.

## ఘనంగా ప్రారంభమైన ప్రపంచ మాతృ భాషా దినోత్సవం




భీమవరం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని ర్యాలీ, తెలుగు తల్లికి నీరాజనాలు అంటూ ప్రతిజ్ఞ, శ్రీ భారతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులతో శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో ప్రజ్ఞ పఠన పోటీలను జిటిపి మహిళ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. శ్రీభారతీ స్కూల్ ప్రిన్సిపల్ బి హరికృష్ణ వెంకట కృష్ణ తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జిటిపి కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ పి సతీష్ నాయుడు జ్యోతి వెలిగించారు. ర్యాలీని ప్రారంభించిన డిఈడి ప్రిన్సిపల్ ఏ జిహాన్నా మాట్లాడుతూ తెలుగు భాషా ఒన్నత్యంపై బాల బాలికల్లో తెలియజెప్పెలా చేస్తున్న ఈ కార్యక్రమాలు ఒక స్పూర్తిదాయకమని అన్నారు. బీఈడీ కళాశాల తెలుగు అధ్యాపకులు ఎస్ నాగేశ్వరరావు, వి పద్మ, రామరాజ భూషణ సాహిత్య పరిషత్ కార్యదర్శి చుక్కశ్రీ, తెలుగు పండితులు కలిగొట్ల గోపాల శర్మ మాట్లాడుతూ తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ తెలుగు భాషా స్ఫూర్తి అనే అంశంతో ప్రతిజ్ఞ నిర్వహించి ఈనెల 21న ముగింపు వేడుకలు కేజీఆర్ఎల్ కళాశాలలో నిర్వహిస్తున్నామని, అన్ని పాఠశాలలు, కళాశాలలో పోటీలను నిర్వహించి గెలుపొందిన వారిని బహుమతులను అందజేస్తామని తెలిపారు. అనంతరం ఎస్పీ స్ట్రీట్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

# టీచరుగా క్లాస్ తీసుకున్న చైర్ పర్సన్





ప్రభాతవార్త నరసాపురం : నర్సాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ శుక్రవారం స్థానిక 15వ వార్డులో వార్డు కౌన్సిలర్ బొమ్మిడి సూర్య కుమారి తో కలిసి తరగతి గదులను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడారు పాఠ్యాంశాలపై మౌలిక వసతులు పై ప్రశ్నలు సంధించారు .ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలన్నారు .మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూసి ఎటువంటి లోపాలకు తావు లేకుండా మంచి భోజనం అందించమన్నారు .హై స్కూల్ విద్యార్థులతో మాట్లాడారు అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా మంచి బోధన అందించాలని కోరారు విద్యా ప్రణాళికలపై ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

# రైళ్లలో రాయితీల కోసం ధర్నా




తణుకు- ప్రభాత వార్త: రైల్వే ప్రయాణానికి గతం లో వివిధ తరగతులు ఉన్న రాయితీలు కొనసాగించాలని సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిపారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పీవీ. ప్రతాప్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వారికీ ప్రయాణం అంటే రైల్వే అతితక్కువ ధరకు అందుబాటులో ఉంటుందన్నారు. గతం లో వృద్ధులు, మహిళలకు మరియు ఇతరులకు ఉన్న రాయితీలు కరోనా తరువాత తొలగించడం అన్యాయం అన్నారు. రాయితీలు ఉండటం వలన రైల్వే లో వెళ్ళడానికే ప్రాధాన్యత చూపేవారని తెలిపారు. ఇప్పటికే అన్ని ధరలు పెరిగిపోవడంతో ఏ ప్రయాణం అయినా పేదలకు భారం అయిపోయిందన్నారు. ఇటీవల పెట్టిన బడ్జెట్ లో కార్పొరేట్లకు, బడా పెట్టుబడి దారులకు రాయితీలు, బ్యాంక్ రుణాలు రద్దు చేస్తున్నప్పుడు ప్రజలుకు కనీసం రాయితీలు ఇవ్వలేరా అని ప్రశ్నించారు. ధర్నా అనంతరం స్టేషన్ మాస్టర్ షేక్ కరీముల్లా కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు గార రంగారావు, డి. సీతారామయ్య, ఏ. అజయ కుమారి, పి దక్షిణా మూర్తి, నాగరత్నం, గుబ్బల గోపి, ధనలక్ష్మి, మణి కంఠ, సోమ అంజన్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్ఎల్ మెడికల్ కాలేజీలో బూట్ కేంప్



**రాజానగరం ఫిబ్రవరి 17 (ప్రభాత వార్త)**

సర్జరీ, గైనకాలజీల్లో పోస్టుగ్రాడ్యుయేషన్ చేస్తున్న 50 మందికి పైగా జి.యస్.ఎల్ మెడికల్ కాలేజి మెడికోస్%ౌా%నేర్చుకోవలసిన మౌలిక అంశాలను, ఒక మాడ్యూల్ గా క్రోడీకరించారు. ఈ టాపిక్ ని అందరికీ ఏకకాలంలో పరిచయం చేయడానికి, వారిలో సమగ్రమైన అహగాహన కలిగించడానికి, యుద్ధానికి సైన్యాన్ని సిద్ధంచేసే పద్ధతిలో 5 రోజుల "సర్జికల్ బూట్ కేంప్" ను 14-2-2023 న మొదలు పెట్టారు. కృత్రిమమైన కేసులను సిములేషన్ యూనిట్ లో ట్రీట్ చేయడం, జీవకణాలపై ఫీల్ కోసం ఏనిమల్ టిషు్యలతో సర్జరీలు చేయించడం, రోబోటిక్ కెడావర్ లాబ్ లో మానవమృతదేహాల లోపలి భాగాలను అధ్యయనం చేయడం. ఆపరేషన్ థియేటర్లలో జరిగే 15 సర్జరీలను స్క్రీన్ మీద లైవ్ లో చూస్తూ కేసుని చర్చించడం బూట్ కేంప్ ప్రత్యేకతలు... అంతకు మించి టీమ్ గా కలిసి పనిచేయడంలో సింకర్నైజేషన్ పై మెడికోస్ కి ఒక అనుభవాన్ని ఇవ్వడం బూట్ కేంప్ లో అసలైన విశేషం! బూట్ కేంప్ ఫాకల్టీగా యుకె నుంచి వచ్చిన డాక్టర్ ఎన్ మూర్తి, కాకినాడ నుంచి వచ్చిన సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణమూర్తి, జిఎస్ఎల్ మెడికల్ కాలేజిలో సర్జరీ, గైనకాలజి,కమ్యూనిటీ మెడిసిన్,విభాగాల ప్రొఫెసర్లు ప్రోగ్రామ్ ని నిర్వహించారు. చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు బూట్ కేంప్ ని ప్రారంభించారు. మెడికల్ సిములేషన్ లాబ్, రోబోటిక్ కెడావర్ లాబ్ వున్నందువల్లే జిఎస్ఎల్ మెడికల్ కాలేజిలో బూట్ కేంప్ నిర్వహించగలిగామని, లెర్నింగ్ ప్రాసెస్ ను తరువాత లెవెల్ కి తీసుకువెళ్ళే బూట్ కేంపులను క్రమంగా దేశంలో అన్నిమెడికల్ కాలేజీలు నిర్వహించక తప్పదని సర్జరీ డిపార్ట్ మెంట్ హెడ్ డాక్టర్ సమీర్ రంజన్ నాయక్ వివరించారు.

# ఇదేం కర్మ రాష్ట్రానికి ప్రజాదరణ చూసి ఓర్వలేకే ఆంక్షలు

**-మూడు రోజుల రోడ్ షోలలోను బ్రహ్మరథం**

**-చంద్రబాబు ప్రసంగం కోసం గంటల తరబడి వేచి చూసిన ప్రజలు**

**-బాబు రావాలి జాబు రావాలి అంటున్న యువత**



**సామర్లకోట/ గండేపల్లి ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):**

ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన రోడ్ షోకు వేలాదిగా జనం తరలివచ్చి బ్రహ్మరథం పట్టారు. ఎక్కడ చూసినా గంటల తరబడి తమ నేత వచ్చే వరకు ప్రజలు ఓర్పు సహనంతో వేచి చూసి పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. దీంతో ఎక్కడకక్కడ మూడు రోజులపాటు నిర్వహించిన రోడ్ షోలలో ప్రజాదరణ మిన్నంటింది. అశేష జన వాహినిని చూసి రోడ్ షోలో వాహనంపై నిలుచుని గంటల తరబడి చంద్రబాబు ప్రసంగిస్తుండటం చూసి మరింత ప్రజలలో టిడిపి పార్టీ పై అభిమానం పెరుగుతుండటంతో తట్టుకోలేకే పోలీసులతో ఆంక్షలు విధించి అడ్డంకులు వేశారని జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. జగన్ ఎన్ని పన్నాగాలు పన్నినా తెలుగు దేశం పార్టీపై పెరిగిన ఆదరాభిమానాలను ఏమి చేయలేరని ఏడాది పాలన ఉన్న ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత తాను ఎన్నడూ చూడలేదని అన్నారు. రోడ్ షోకు అన్ని అనుమతులు ఇచ్చిన పోలీసులే అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రజలు అన్ని చూస్తూనే ఉన్నారని త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.ప్రధానంగా యువత బాబు రావాలి జాబు రావాలి అంటూ తమ భవిష్యత్ కోసం ఎదురు చూస్తూ రోడ్ షోలో తమ మద్దత్తు పలికారు.జగన్ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉందని, మహిళా సాధికారత లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

## మూడు తరాల ముచ్చటైన

# నర్సరీ 'శ్రీ సత్య దేవా'

- తాతకు తగ్గ మనువలు
- నర్సరీ రంగంలో దూసుకుపోతున్న పుల్లా కుటుంబం









**కడియం, ఫిబ్రవరి 17( ప్రభాతవార్త):**

నమ్మకానికి నాణ్యతకు పెట్టింది పేరు..... కడియపులంక శ్రీ సత్య దేవా నర్సరీ. 80 ఏళ్ల క్రితం పుల్లా వెంకట్రావు ఈ నర్సరీ మొక్కను నాటగా.... అది శాఖోపా శాఖలుగా విస్తరించి వటవృక్షంగా మారి సత్య దేవా నర్సరీయై జాతీయస్థాయిలో కీర్తి పతాకాన్ని ఎగరేస్తుంది. పుల్లా వెంకట్రావు మొదటి తరం కాగా ఆయన కుమారులు నాగేశ్వరరావు, చంటియ్య, ఆంజనేయులు రెండవ తరంగా నర్సరీని వందలాది ఎకరాలకు విస్తరింపజేశారు. మూడోతరంలో వెంకట్రావు మనువలు వీర వెంకట్రావు, రామకృష్ణ, వీర్రాజు పెద్ద సత్యనారాయణ, చిన సత్యనారాయణ, రాజశేఖర్ ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో స్వదేశీ విదేశీ మొక్కలను ఉత్పత్తి చేస్తూ పుల్లా బ్రాండ్ ను రారాజుగా చెలామణి చేస్తున్నారు. ఐదు రూపాయలు విలువచేసే కరివేపాకు మొక్క నుండి 20 లక్షల రూపాయలు విలువచేసి చైనీస్, బోన్సాయ్ మొక్కలు కూడా వీరి నర్సరీలో లభిస్తాయి. రంగురంగుల పూల మొక్కలు, రకరకాల పండ్ల మొక్కలు, ఇండ్లకు ఇంపైన పాదు మొక్కలు, అధునాతన గదుల్లో ఆహ్లాదాన్ని అందించే ఇండోర్ మొక్కలు, షెమీ షేడ్స్ ప్లాంట్స్, అబ్బురుపరిచే కుండి మొక్కలు విలువైన బోన్సాయ్, నీళ్లలో పెరిగే మొక్కలు, గాలిలో పెరిగే ఆర్చిడి మొక్కలు, ఔషధ మొక్కలు ఇలా వేల రకాల మొక్కలు లక్షలాదిగా కొలువుతీరి పర్యాటక సిరి అద్దుతున్నాయి. దేశం నలుమూలలకు సరఫరా అయ్యి పర్యావరణ పరిరక్షణకు ఆకుపచ్చని జెండాలవుతున్నాయి. ఉన్నత చదువులు చదువుకున్న ఉద్యోగాలంటూ ఉన్న ఊరిని వదిలి పోకుండా తరతరాలుగా వస్తున్న నర్సరీ సేద్యాన్ని వారసత్వంగా పుణికి పుచ్చుకొని ఎందరో యువ రైతులకు స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తూ.... నర్సరీ రంగంలో రారాజులై వర్ధిల్లుతున్న పుల్లా కృషివరులకు హరిత వందనం చేద్దాం....

# రబీ సాగునీటి పరిష్కారానికి నిత్య పర్యవేక్షణ

## కలెక్టరు హిమాన్షు శుక్లా



**ఉప్పలగుప్తం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

ప్రస్తుత రబీ సీజన్లో సాగునీటి ఎద్దడి సమస్యలు పరిష్కారానికై మండల పంట కాలువల స్థాయిలో బృందాలు నియమించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు . శుక్రవారం సాగునీటి ఎద్దడి సమస్యలు పరిష్కార సరళిని పరిశీలించేందుకై స్థానికంగా రావడం జరిగిందన్నారు . స్థానిక మండల పరిధిలోని కూనవరం డ్రైనేజ్ డివిజన్ పరిధిలోని కూనవరం మెయిన్ డ్రైయిన్, కొరగనమూడి మైనర్ డ్రైయిన్ పై వేసిన క్రాస్ బండను వాడపర్రు ఛానల్ ను ఆయన పరిశీలించారు. దీనిలో భాగంగానే డ్రైయిన్లో వేసిన క్రాస్ బండ్లను పరిశీలించి కాలువ చివరి భూములకు సాగునీరు సరఫరా అవుతున్నది, లేనిది మండల పరిధిలో నిత్యం బృందాలు పర్యవేక్షించి, సరఫరా కాబడేలా చర్యలు తీసుకోవడం జరుగు తో%శీ%దన్నారు. పంట చివరి దశ వరకు సాగునీరు ఈ బృందాలు పర్యవేక్షణలో సరఫరా చేస్తారని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రాస్ బంది మూలంగా ఎంత మేర విస్తీర్ణ ఆయకట్టుకు సాగునీరు సరఫరా అవుతుందని స్థానిక%శీ%గా వున్న అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా స్థానికులు ఉప్పునీరు ఈ డ్రైయిన్ ద్వారా పొలాలకు చేరకుండా కేవలం, బ్యాక్ వాటర్ మాత్రమే పొలాలకు ఈ డ్రైయిన్ మూలంగా ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా సముద్రపు ఆటుపో టులు సమయంలో ఈ డ్రైయిన్ ద్వారా ఉప్పునీరు పంట పొలాలకు చేరకుండా దోహదపడుతుందన్నా రు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ సర్కిల్ ఎస్. ఇ ఇ జి.శ్రీనివాస రావు డ్రైనేజీ డివిజన్ కార్యనిర్వ హక ఇంజనీర్ కె సుబ్బయ్య, జల వనరుల శాఖ సెంట్రల్ డివిజన్ ఇ. ఇ. డి వి రామగోపాల్, డ్రైనేజీ డివిజన్, డివిజనల్ ఇంజనీర్ ఎం వి వి కిషోర్, జల వనరుల శాఖ డి ఇ బి శ్రీనివాసరావు, తాసిల్దార్ జె వెంకటేశ్వరి , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కాకి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

# నాలోన శివుడు గలడు



**కాకినాడ సిటీ, ఫిబ్రవరి 17,(ప్రభాతవార్త)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కాకినాడ నగరం రామారావుపేటలో ఉన్న ఆదిగురు యోగపీఠనికి చెందిన యోగా గురువు సద్గురు సచ్చిదానంద యోగి, యోగాలో చెప్పబడిన నౌలి క్రియ అనే భంగిమ ద్వారా తన పొట్ట కండరాలను శివలింగం ఆకృతిలో ఏర్పర్చి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ ప్రక్రియ చూపరులను ఆకట్టున్నది.























# రైల్వే ప్రోజెక్టు నిధులకు సిఎంకి వ్యాపారుల విజ్ఞాపన

**అమలాపురం, పిబ్రవరి 17,ప్రభాతవార్త**

కోనసీమ రైల్వే ప్రోజెక్టు పనుల ని?ర్వాహణకు మేచింగ్ గ్రాంటును విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ని కోరుతూ కోనసీమ యువ రైల్వే సాధన సమితి చేపట్టిన పోస్ట్ కార్డు విజ్ఞాపన లను మరింత విస్తరిస్తోంది. ఇప్పటి వరకు విధ్యార్థుల చే మాఊర్లో రైలెక్కాలనుంది అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా నిదులివ్వండి మామయ్యా అంటూ సిఏం కి ఉత్తరాల వినతులు విధ్యర్థుల ద్వారా కోరుతున్నారు. దీనికి తోడు గా ఇప్పుడు యువ రైల్వే సాధన సమితి సభ్యులు మద్దింశెట్టి ప్రసాద్ ఆద్వర్యంలో అమలాపురం పట్టణంలో వ్యాపారస్తులు చేత ముఖ్య మంత్రి జగన్ కి రైల్వే నిధులు కేటాయించమని ఉత్తరాలు రాయించి పోస్ట్ బాక్స్ లో వేస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా కోనసిమ రైల్వే లైన్ కి కేంద్ర ప్రభుత్వ నిదుల కు తోడు రాష్ట్ర వాటా నిధులు విడుదల చెయ్యాలని ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కి విధ్యర్థులు పోస్ట్ కార్డు లు రాసి పోస్ట్ బాక్స్ లో వెయ్యడం కొనసాగుతోందని యువ రైల్వే సాధన సమితి అధ్యక్షుడు ఆజాద్ నాగ సుధా కొండ వివరించారు. స్వచ్ఛందంగా విధ్యార్థులే ఈ వినతులకు ఉత్సాహం చూపుతున్నారని ఆయన తెలిపారు.

# క్వారీ ప్రకంపనలు

## బీటలు వారుతున్న భవనాలు



**సీతానగరం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త.**

ఉదయం, సాయంత్రం అప్పుడప్పుడూ మధ్యాహ్నం పేలుళ్లతో దద్దరిల్లుతూన్న గ్రామం బీటలు వారుతూన్న భవనాలు కిలోమీటరు పైగా దూరంలో ఉన్న ప్రభుత్వ భవనాల పక్కనే ఉన్న మరో నిర్మాణానికి బీటలు, ఇవన్నీ నాగంపల్లి పంచాయతీ పరిధిలో క్వారీ వల్ల ఏర్పడుతూన్న సమస్యలు. సీతానగరం మండలంలో నాగంపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున కొండలు ఉన్నాయి. నాగంపల్లి గ్రామం అనుకుని చీపురుపల్లి, అచ్చియ్యపాలెం గ్రామాల్లో సుమారు మూడువేల జనాభా ఉండి మండల కేంద్రానికి సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. నాగంపల్లి గ్రామంలో ఉన్న వేలాది మెట్రిక్ టన్నుల గ్రావెల్ కొండలే ఈ గ్రామ ప్రజల గుండెల్లో గుబులు రేపుతూన్నాయి. గ్రామంలో ఉన్న వనరులు గ్రామానికి ఏ మాత్రం ఉపయోగపకపోయినా మొక్కుబడి అనుమతులు తెచ్చుకుని భారీ యంత్రాలు, భారీ పేలుళ్లతో, భారీ వాహనాల వల్ల గ్రామంలో ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. మూడు గ్రామాల ప్రజలు క్వారీల వల్ల ఇబ్బందులు పడుతున్నారు.
కొండలను తవ్వుకోవడానికి నిర్దిష్టమైన అనుమతులుతో పాటు పేలుళ్లు జరపడానికి కూడా కొన్ని నిబంధనలు ఉన్నాయి. అవేమీ పట్టించుకోని సదరు క్వారీ నిర్వాహకులు కనీస సమయపాలన కానీ పేలుళ్ల దాటికి జరుగుతూన్న నష్టాన్ని కానీ పట్టించుకోకుండా యధేచ్ఛగా పేలుళ్లు జారుపుతూన్నారు. గ్రామం సుమారు కిలోమీటర్ దూరం ఉన్నా గ్రామంలో పేలుళ్ల ధాటికి ఇళ్లల్లో ఉన్న వస్తువులు పడిపోతూన్న పరిస్థితి ఏర్పడింది. ఇటీవల నిర్మించిన గ్రామ సచివాలయం ప్రక్కనే ఉన్న ప్రభుత్వ నిర్మాణం కూడా బీటలు తీసింది. అనుమతులు ఉన్నా కూడా పేలుళ్లు జరిపే సందర్భంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం కానీ తక్కువ మోతాదులో పేలుడు పదార్థాలు వినియోగించడం లేదని అందువల్ల తాము ఇబ్బందులకు గురవుతూన్నామని గ్రామస్థులు అంటున్నారు. తాము పడుతూన్న ఇబ్బందులపై ఇటీవల గ్రామంలో జరిగిన గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకెళ్లామని ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుమతులు, నిబంధనలపై కఠినంగా ఉండాలని ఆదేశాలిచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. ఆ తరువాత కేవలం మూడు రోజులు అపి తరువాత మళ్ళీ రెండురోజులుగా తిరిగి ప్రారంభించినట్లు పేలుళ్లు ఎగుమతుల్లో ఏ మాత్రం మార్పులేదని గ్రామస్థులు అంటున్నారు. ఐతే మైన్స్ అధికారులు మాట్లాడుతూ రోడ్డు మెటల్ లీజులు ఉన్నా కూడా బ్లాస్టింగ్ తదితర అంశాలు తమ పరిధికాదని అన్నారు. మండల రెవెన్యూ అధికారి మాట్లాడుతూ బ్లాస్టింగ్ జరుగుతూన్న విషయం గతంలో తమ దృష్టికి వచ్చినప్పుడు నిలుపివేయాల్సిందిగా చెప్పామని, పరిశీలన జరిపి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సిబ్బందిని ఆదేశిస్తూన్నట్లు తెలిపారు. ఏది ఏమైనా ప్రజలకు పర్యావరణానికి పంటలకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని గ్రామస్థులు కోరుతూన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps